కర్నాటక ప్రభుత్వం

# తెలుగు మంజరి

## ప్రథమ భాష - తెలుగు

TELUGU FIRST LANGUAGE

**6**

**ఆరవ తరగతి**

పరిష్కృత ప్రతి

**(Revised)**

©KTBS Not to be republished

**KARNATAKA TEXT BOOK SOCIETY(R)**
100 Ft Ring road, Banashankari
IIIrd Stage Bengaluru - 560 085

## Preface

The Textbook Society, Karanataka has been engaged in producing new textbooks according to the new syllabi which in turn are designed on NCF - 2005 since June 2010. Textbooks are prepared in 12 languages; seven of them serve as the media of instruction. From standard 1 to 4 there is the Environment Studies, Languages and Mathematics and $5^{th}$ to $10^{th}$ there are three core subjects namely mathematics, science and social science.

**NCF - 2005 has a number of special features and they are:**

- Connecting knowledge to life activities
- Learning to shift from rote methods
- Enriching the curriculum beyond textbooks
- Learning experiences for the construction of knowledge
- Making examinations flexible and integrating them with classroom experiences
- Caring concerns within the democratic policy of the country
- Make education relevant to the present and future needs.
- Softening the subject boundaries, integrated knowledge and the joy of learning.
- The child is the constructor of knowledge

The new books are produced based on three fundamental approaches namely.Constructive approach, Spiral Approach and Intergrated approach.

The learner is encouraged to think, engage in activities, masters skills and competencies. The materials presented in these books are integrated with values. The new books are not examination oriented in their nature. On the other hand they help the learner in the total development of his/her personality, thus help him/her become a healthy member of a healthy society and a productive citizen of this great country, India.

Language textbooks are designed to help learners master communicative competencies, excellent comprehension, meaningful expression and efficient reference skills.

English is studied by most students as the second language. Teachers have to keep in mind the three fundamental approaches based on which the readers have been designed and adapt their teaching methods and help learners master language skills and competencies and help them become excellent users of English.

Schools in Karnataka offer seven languages as media of instruction and eight as first languages and ten languages are offered as third language. The objective is to help the learners to use these languages efficiently at the communicative level. It is hoped that at least a cross section of learners achieve competencies to use these languages at the creative level.

Teachers are expected to adapt their teaching methods not to make these textbooks just feed materials for examinations, but help learners master language competencies such as communication, comprehension, expression in writing and necessary reference skills.

The Textbook Society, expresses grateful thanks to the chairpersons, writers, scrutinisers, artists, staff of DIETs and CTEs and the members of the Editorial Board and printers in helping the Text Book Society in producing these textbooks.

**Prof. G.S Mudambadithaya**
Coordinator
Curriculum Revision and Textbook Preparation
Karnataka Textbook Society(R)
Bengaluru, Karnataka

**Sri. Nagendra Kumar**
Managing Director
Karnataka Textbook Society(R)
Bengaluru, Karnataka

©KTBS
Not to be republished

## ముందుమాట

జాతీయ పాఠ్య ప్రణాళిక చట్రం - 2005 రూపొందించిన సూచనలకు అనుగుణంగా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం కర్నాటక రాష్ట్ర ప్రణాళికను ఏర్పరచింది. ఈ ప్రణాళిక ఆధారంగా పాఠ్యాంశాలను ఎంపిక చేసి 6వ తరగతి ప్రథమ భాష తెలుగు పాఠ్య పుస్తకం తయారు చేయటం జరిగింది.

ప్రముఖ కవుల రచనలను పాఠ్యాంశంగా నిర్దేశించినపుడు కవుల పరిచయం నిర్ణయాత్మకంగా ఇవ్వబడింది. పాఠం విద్యార్థి అవగాహన చేసుకోవలసిన పరిణామ క్రమంలో, నిర్దిష్ట పాఠ్యాంశం విద్యార్థి సమగ్రంగా గ్రహించడానికి ప్రతి పాఠంలో కొత్త పదాల పరిచయం, కఠిన పదాలకు అర్థాలు, భాషాభ్యాసాలు, వ్యాకరణాంశాలు ఇవ్వడం ద్వారా సానుకూలత ఏర్పరచబడింది. అభ్యసనం ఆలోచనాత్మకమై, నిర్దేశించిన సామర్థ్యాలకు అనుగుణమై, విద్యార్థి వ్యక్తిత్వ వికసనానికి దోహదపడే మార్గంలో విలువల ఆధారిత పాఠ్యాంశాలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. విద్యార్థులలో భాషా సామర్థ్యం పెంపొందించే దిశగా పాఠ్యపుస్తక రచన రూపొందింపబడింది. ఆధునికతతో పాటు తెలుగు. వారి సంస్కృతి ప్రతిఫలించే అంశాలు పాఠ్యాంశాలలో ఉన్నాయి. సమాజంలో శాంతికి విఘాతం కలగకుండా పాఠ్యాంశ రచనలో అప్రమత్తత పాటింపబడింది. జాతీయ సమైక్య భావన పెంపొందించే పాఠాలు ఉన్నాయి. కర్నాటకలోని క్షేత్ర సందర్శన స్థలాల పరిచయం ఉంది. రచన సరళ శైలిలో సాగింది.

తెలుగు భాషా సాహిత్యాల అవగాహన చారిత్రక స్థలాల పట్ల ఆసక్తి కలిగించేలా పాఠ్య పుస్తక రచన సాగిందని నా నమ్మకం. ఈ రచనలో నాతో పాటు పాలుపంచుకున్న నా తోటి సహోపాధ్యాయుల కృషిని సహృదయతతో అధ్యాపకులు స్వీకరించవలసిదింగా, సలహాలను అందజేయవలసిందిగా కోరుతున్నాను.

పాఠ్యపుస్తక రచనలో సహకరించిన రచనా సమితి సభ్యులకు, పరిశీలకునికి, హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ రచనా సమితికి సహాయ సహకారాలు అందించిన కర్నాటక పాఠ్య పుస్తక సంఘం సంయోజకులకు, వ్యవస్థాపక నిర్దేశకులకు, ఉపనిర్దేశకులకు, సహాయ నిర్దేశకులకు కృతజ్ఞతా సుమాంజలులు.

**డా॥ కె. ఆశాజ్యోతి**

అధ్యక్షులు

పాఠ్యపుస్తక రచనా సమితి

©KTBS Not to be republished

# TEXT BOOK COMMITTEE

**Chair Person :**

**Smt. Dr. K. ASHA JYOTHI;** H. O. D. of Telugu, Bengaluru University, Gnana Bharathi, Bengaluru - 08

**Members :**

**Sri. G. RAVINDRA REDDY;** H.M, Govt. Telugu H. P. S; O. P. H. Road; Shivajinagar, Bengaluru - 01

**Sri V. CHIRANJEEVI;** A.M, Govt. Telugu H. P. S; O. P. H. Road; Shivajinagar Bengaluru - 01

**Sri R. CHENNAKESHAVULU;** A.M, Govt. H. P. S. Kambali Bazaar, Kanekal Bus Stand, Ballari

**Sri. B. PRABHAKAR REDDY;** A.M, Govt. Telugu H. P. S; Anjuri Camp Mustur (Post), Gangavathi (Taluk), Koppal (Dt)

**Smt. K. RAJALAKSHMI;** A.M, Govt. Jr. College, T. B. Dam, Hosapete (Taluk), Ballari (Dist)

**Scruitiniser :**

**Sri. Dr. M. RAMANATHAM NAIDU;** H. O. D. of Telugu; Karnataka State Open a university, Manasa Gangothri, Mysuru - 06

**Artist :**

**Sri THARAKESH;** Drawing Teacher, Govt. High School, Banneethalapura, Gundlupet (Taluk), Chamaraja Nagar (Dt)

**Chief Co-ordinator :**

**Sri Prof G. S. MUDAMBADITHAYA,** Curriculum, Revision and Text Book Preparation, Text Book Society Bengaluru

**Chief Advisors :**

**Sri. NAGENDRA KUMAR,** Managing Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

**Smt. C. NAGAMANI,** Deputy Director, Karnataka Text Book Society (R.) Bengaluru -85.

**Programme Co-ordinator:**

**Smt. Asharani. N,** A.D.P.I, Karnataka Text Book Society(R.), Bengaluru -85.

©KTBS Not to be republished

# ಪರಿಷ್ಕರಣೆ ಕುರಿತು

ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಬಗ್ಗೆ ಪ್ರಕಟಗೊಂಡ ಸಾರ್ವಜನಿಕ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಗಮನಿಸಿ ಮಾನ್ಯ ಮುಖ್ಯಮಂತ್ರಿಯವರೂ ಅರ್ಥಸಚಿವರೂ ಆಗಿರುವ ಶ್ರೀ ಸಿದ್ದರಾಮಯ್ಯನವರು ತಮ್ಮ 2014–15 ರ ಬಜೆಟ್‌ನಲ್ಲಿ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ರಚಿಸುವ ಘೋಷಣೆ ಮಾಡಿದರು. ತಜ್ಞರು ಅನುಸರಿಸಬೇಕಾದ ಮೂಲ ಆಶಯವನ್ನು ಹೀಗೆ ಹೇಳಿದರು: "ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯ, ನೈತಿಕಮೌಲ್ಯಗಳು, ವ್ಯಕ್ತಿತ್ವವಿಕಸನ, ವೈಜ್ಞಾನಿಕ ಮತ್ತು ವೈಚಾರಿಕ ಮನೋಭಾವ, ಜಾತ್ಯತೀತತೆ ಮತ್ತು ರಾಷ್ಟ್ರಿಯ ಬದ್ಧತೆಗಳಿಗೆ ಅನುವಾಗುವಂತೆ ತಜ್ಞರ ಸಮಿತಿಯನ್ನು ಪುನರ್ ರಚಿಸಲಾಗುವುದು" – ಇದು ಬಜೆಟ್ ಭಾಷಣದಲ್ಲಿ ಸಾದರಪಡಿಸಿದ ಆಶಯ.

ಆನಂತರ ಶಿಕ್ಷಣ ಇಲಾಖೆಯು ಒಂದರಿಂದ ಹತ್ತನೇ ತರಗತಿಯವರೆಗಿನ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಪರಿಷ್ಕರಣೆಗಾಗಿ 27 ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ದಿನಾಂಕ: 24.11.2014 ರಂದು ಆದೇಶಹೊರಡಿಸಿತು. ಈ ಸಮಿತಿಗಳು ವಿಷಯವಾರು ಮತ್ತು ತರಗತಿವಾರು ಮಾನದಂಡಕ್ಕನುಗುಣವಾಗಿ ರಚಿತವಾದವು. ವಿವಿಧ ಪಠ್ಯವಿಷಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರು, ಅಧ್ಯಾಪಕರು ಈ ಸಮಿತಿಗಳಲ್ಲಿದ್ದಾರೆ. ಈಗಾಗಲೇ ಲಿಖಿತವಾಗಿ ಬಂದಿರುವ ಅನೇಕ ಆಕ್ಷೇಪಗಳು ಮತ್ತು ವಿಶ್ಲೇಷಣೆಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಿ, ತಪ್ಪು ಒಪ್ಪುಗಳ ಬಗ್ಗೆ ನಿರ್ಣಯಿಸಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ ಹೊಣೆಹೊತ್ತ ಈ ಸಮಿತಿಗಳಿಗೆ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪಠ್ಯವಸ್ತುವನ್ನು ಪರಿಷ್ಕರಿಸಿ ನಂತರ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಷ್ಕರಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು 24.11.2014ರ ಆದೇಶದಲ್ಲೇ ನೀಡಲಾಗಿತ್ತು. ಆನಂತರ 19.09.2015 ರಂದು ಹೊಸ ಆದೇಶ ಹೊರಡಿಸಿ 'ಅಗತ್ಯವಿದ್ದಲ್ಲಿ ಪುನರ್ ರಚಿಸುವ' ಸ್ವಾತಂತ್ರ್ಯವನ್ನು ನೀಡಲಾಯಿತು. ಹೀಗೆ ಸಮಗ್ರ ಪರಿಷ್ಕರಣೆಗೊಂಡ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು 2016–17 ರ ಬದಲು 2017–18ನೇ ಶೈಕ್ಷಣಿಕ ವರ್ಷದಲ್ಲಿ ಜಾರಿಗೊಳಿಸಲಾಗುವುದೆಂದು ಇದೇ ಆದೇಶದಲ್ಲಿ ತಿಳಿಸಲಾಯಿತು.

ಅನೇಕ ವ್ಯಕ್ತಿಗಳೂ ಸಂಘಟನೆಗಳೂ ಸ್ವಯಂಪ್ರೇರಿತರಾಗಿ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಮಾಹಿತಿದೋಷ, ಆಶಯದೋಷಗಳನ್ನು ಪಟ್ಟಿಮಾಡಿ ಶಿಕ್ಷಣ ಸಚಿವರಿಗೆ, ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘಕ್ಕೆ ಕಳುಹಿಸಿದ್ದರು. ಅವುಗಳ ಪರಿಶೀಲನೆಮಾಡಿದ್ದಲ್ಲದೆ, ಸಮಿತಿಗಳಾಚೆಗೆ ಅನೇಕ ಸಂವಾದಗಳನ್ನು ಏರ್ಪಡಿಸಿ ವಿಚಾರ ವಿನಿಮಯ ಮಾಡಿಕೊಂಡಿದ್ದೇವೆ. ಪ್ರಾಥಮಿಕ ಮತ್ತು ಪ್ರೌಢಶಾಲಾ ಅಧ್ಯಾಪಕರ ಸಂಘಗಳ ಜೊತೆ ಚರ್ಚಿಸಿದ್ದಲ್ಲದೆ ಪ್ರಶ್ನಾವಳಿ ಸಿದ್ಧಪಡಿಸಿ ಅಧ್ಯಾಪಕರಿಗೆ ಕಳಿಸಿ ಅಭಿಪ್ರಾಯಗಳನ್ನು ಸಂಗ್ರಹಿಸಲಾಗಿದೆ. ಅಧ್ಯಾಪಕರು, ವಿಷಯಪರಿವೀಕ್ಷಕರು ಮತ್ತು ಡಯಟ್ ಪ್ರಾಂಶುಪಾಲರ ಪ್ರತ್ಯೇಕ ಸಭೆಗಳನ್ನು ನಡೆಸಿ ವಿಶ್ಲೇಷಣಾತ್ಮಕ ಅಭಿಮತಗಳನ್ನು ಪಡೆಯಲಾಗಿದೆ. ವಿಜ್ಞಾನ, ಸಮಾಜವಿಜ್ಞಾನ, ಗಣಿತ, ಭಾಷೆ ಸಾಹಿತ್ಯಗಳಿಗೆ ಸಂಬಂಧಿಸಿದ ತಜ್ಞರಿಗೆ ಮೊದಲೇ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಕಳುಹಿಸಿ ಆನಂತರ ಸಭೆ ನಡೆಸಿ ಚರ್ಚಿಸಲಾಗಿದೆ. ಮಹಿಳಾ ಸಂಘಟನೆ ಹಾಗೂ ವಿಜ್ಞಾನ ಸಂಬಂಧಿ ಸಂಸ್ಥೆಗಳನ್ನು ಆಹ್ವಾನಿಸಿ ಚಿಂತನೆ ನಡೆಸಲಾಗಿದೆ. ಹೀಗೆ ಎಲ್ಲಾ ಮೂಲಗಳಿಂದ ಪಡೆದ ಅರಿವಿನ ಆಧಾರದ ಮೇಲೆ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಅಗತ್ಯವಿದ್ದಕಡೆ ಪರಿಷ್ಕರಿಸಲಾಗಿದೆ.

©KTBS Not to be republished

ಬಹುಮುಖ್ಯವಾದ ಇನ್ನೊಂದು ಸಂಗತಿಯನ್ನು ಇಲ್ಲಿ ಹೇಳಬೇಕು. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ (N.C.E.R.T) ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ತೌಲನಿಕವಾಗಿ ಅಧ್ಯಯನ ಮಾಡಿ ಸಲಹೆಗಳನ್ನು ನೀಡಲು ವಿಜ್ಞಾನ, ಗಣಿತ ಮತ್ತು ಸಮಾಜವಿಜ್ಞಾನಕ್ಕೆ ಸಂಬಂಧಿಸಿದಂತೆ ತಜ್ಞರ ಮೂರು ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಲಾಯಿತು. ಈ ಸಮಿತಿಗಳು ನೀಡಿದ ತೌಲನಿಕ ವಿಶ್ಲೇಷಣೆ ಮತ್ತು ಸಲಹೆಗಳನ್ನು ಆಧರಿಸಿ ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟವನ್ನು ಹೆಚ್ಚಿಸಲಾಗಿದೆ. ಕೇಂದ್ರೀಯ ಶಾಲಾ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳಿಗಿಂತ ನಮ್ಮ ರಾಜ್ಯದ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಗುಣಮಟ್ಟ ಕಡಿಮೆಯಾಗದಂತೆ ಕಾಯ್ದುಕೊಳ್ಳಲಾಗಿದೆ. ಜೊತೆಗೆ ಆಂಧ್ರ, ತಮಿಳುನಾಡು, ಮಹಾರಾಷ್ಟ್ರಗಳ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಜೊತೆ ನಮ್ಮ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳನ್ನು ಪರಿಶೀಲಿಸಲಾಗಿದೆ.

ಇನ್ನೊಂದು ಸ್ಪಷ್ಟನೆಯನ್ನು ನೀಡಲು ಬಯಸುತ್ತೇನೆ. ನಮ್ಮ ಸಮಿತಿಗಳು ಮಾಡಿರುವುದು ಪರಿಷ್ಕರಣೆಯೇ ಹೊರತು ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸಮಗ್ರ ರಚನೆಯಲ್ಲ. ಆದ್ದರಿಂದ ಈಗಾಗಲೇ ರಚಿತವಾಗಿರುವ ಪಠ್ಯಪುಸ್ತಕಗಳ ಸ್ವರೂಪಕ್ಕೆ ಎಲ್ಲಿಯೂ ಧಕ್ಕೆಯುಂಟುಮಾಡಿಲ್ಲ. ಲಿಂಗತ್ವ ಸಮಾನತೆ, ಪ್ರಾದೇಶಿಕ ಪ್ರಾತಿನಿಧ್ಯ, ರಾಷ್ಟ್ರೀಯ ಸಮಗ್ರತೆ, ಸಮಾನತೆ, ಸಾಮಾಜಿಕ ಸಾಮರಸ್ಯಗಳ ಹಿನ್ನೆಲೆಯಲ್ಲಿ ಕೆಲವು ಪರಿಷ್ಕರಣೆಗಳು ನಡೆದಿವೆ. ಹೀಗೆ ಪರಿಷ್ಕರಿಸುವಾಗ ರಾಷ್ಟ್ರೀಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟು ಮತ್ತು ರಾಜ್ಯ ಪಠ್ಯಕ್ರಮ ಚೌಕಟ್ಟುಗಳನ್ನು ಮೀರಿಲ್ಲವೆಂದು ತಿಳಿಸಬಯಸುತ್ತೇನೆ: ಜೊತೆಗೆ ನಮ್ಮ ಸಂವಿಧಾನದ ಆಶಯಗಳನ್ನು ಅನುಸರಿಸಲಾಗಿದೆ. ಸಮಿತಿಗಳು ಮಾಡಿದ ಪರಿಷ್ಕರಣೆಯನ್ನು ಮತ್ತೊಮ್ಮೆ ಪರಿಶೀಲಿಸಲು ವಿಷಯವಾರು ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿಗಳನ್ನು ರಚಿಸಿ ಅಭಿಪ್ರಾಯಪಡೆದು ಅಳವಡಿಸಲಾಗಿದೆ.

ಹೀಗೆ ಕ್ರಮಬದ್ಧವಾಗಿ ನಡೆದ ಕೆಲಸಕ್ಕೆ ತಮ್ಮನ್ನು ತಾವು ಸಂಪೂರ್ಣ ತೊಡಗಿಸಿಕೊಂಡ 27 ಸಮಿತಿಗಳ ಅಧ್ಯಕ್ಷರು ಮತ್ತು ಸದಸ್ಯರನ್ನು ಹಾಗೂ ಉನ್ನತ ಪರಿಶೀಲನಾ ಸಮಿತಿಯ ಸಮಸ್ತರನ್ನು ಕೃತಜ್ಞತೆಯಿಂದ ನೆನೆಯುತ್ತೇವೆ. ಅಂತೆಯೇ ಸಮಿತಿಗಳ ಕೆಲಸ ಸುಗಮವಾಗಿ ನಡೆಯುವಂತೆ ವ್ಯವಸ್ಥೆಮಾಡಲು ಕಾರ್ಯಕ್ರಮ ಅಧಿಕಾರಿಗಳಾಗಿ ನಿಷ್ಠೆಯಿಂದ ದುಡಿದ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘದ ಎಲ್ಲಾ ಅಧಿಕಾರಿಗಳನ್ನೂ ನೆನೆಯುತ್ತೇವೆ. ಸಹಕರಿಸಿದ ಸಿಬ್ಬಂದಿಗೂ ನಮ್ಮ ವಂದನೆಗಳು. ಅಭಿಪ್ರಾಯ ನೀಡಿ ಸಹಕರಿಸಿದ ಸರ್ವ ಸಂಘಟನೆಗಳು ಮತ್ತು ತಜ್ಞರಿಗೆ ಧನ್ಯವಾದಗಳು.

**(ನರಸಿಂಹಯ್ಯ)**
ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು–85

**(ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ)**
ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು
ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ
ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ (ರಿ)
ಬೆಂಗಳೂರು–85

©KTBS Not to be republished

# ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿಗಳ ವಿವರ

**ಸರ್ವಾಧ್ಯಕ್ಷರು**

**ಪ್ರೊ. ಬರಗೂರು ರಾಮಚಂದ್ರಪ್ಪ** : ರಾಜ್ಯ ಪಠ್ಯಪುಸ್ತಕ ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬೆಂಗಳೂರು.

## ಪರಿಷ್ಕರಣ ಸಮಿತಿ

**ಅಧ್ಯಕ್ಷರು**

**ಎಸ್. ದೇವೇಂದ್ರ** : ನಿವೃತ್ತ ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಸ. ಕಲಾ ಕಾಲೇಜು, ಅಂಬೇಡ್ಕರ್ ವೀಧಿ, ಬೆಂಗಳೂರು.

**ಸದಸ್ಯರು**

**ಶ್ರೀ. ಜೈಪಾಲ್ ನಾಯ್ಡು** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, PES ಕಾಲೇಜು, ಬೆಂಗಳೂರು .

**ಶ್ರೀ. ಡಿ. ಭುವನಾನಂದ** : ಸ.ಶಿ, ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ವಿವೇಕನಗರ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ರಂಗಸ್ವಾಮಿ ನಾಯ್ಡು** : ನಿವೃತ್ತ ಶಿಕ್ಷಕರು, ಗಂಗಮ್ಮನಗುಡಿ ಬಡಾವಣೆ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀ. ವಿ. ಶ್ರೀನಿವಾಸಲು** : ಸಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ದೊಡ್ಡಬಳ್ಳಾಪುರ,

**ಶ್ರೀ. ಈಶ್ವರಪ್ಪ** : ಸ.ಶಿ, ಎ.ಇ.ಎಸ್. ತೆಲುಗು ಪ್ರಾ.ಶಾ, ಕಮ್ಮಗೊಂಡನಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

**ಶ್ರೀಮತಿ. ಕೆ.ವಿ.ನಾಗಲಕ್ಷ್ಮಿ** : ಸ.ಶಿ, ಸರ್ಕಾರಿ ತೆಲುಗು ಪ್ರೌಢಶಾಲೆ, ಶಿವಾಜಿನಗರ ಬೆಂಗಳೂರು

**ಶ್ರೀ. ಎ. ಶ್ರೀನಿವಾಸ** : ತೆಲಗು ಶಿಕ್ಷಕರು, BEL ಹಿರಿಯ ಪ್ರಾಥಮಿಕ ಶಾಲೆ, ಜಾಲಹಳ್ಳಿ, ಬೆಂಗಳೂರು.

## ಉನ್ನತ ಪರಿಶೀಲನ ಸಮಿತಿ

**ಡಾ. ಆರ್.ವಿ.ಎಸ್ ಸುಂದರಂ** : #498, ಚಿತ್ರಭಾನು ರಸ್ತೆ, ಕುವೆಂಪು ನಗರ, ಮೈಸೂರು.

**ಶ್ರೀ.ಜಿ.ಆರ್.ವೆಂಕಟೇಶ್ವರಲು** : ನಿವೃತ್ತ ಪ್ರಾಂಶುಪಾಲರು, ರಾಘವ ಕಲ್ಯಾಣ ಕಾಲೋನಿ, ಬಳ್ಳಾರಿ.

**ಶ್ರೀ. ಸುಜ್ಞಾನ ಮೂರ್ತಿ** : ಪ್ರಾಧ್ಯಾಪಕರು, ಹಂಪಿ ಕನ್ನಡ ವಿಶ್ವವಿದ್ಯಾಲಯ, ಹಂಪಿ, ಬಳ್ಳಾರಿ ಜಿಲ್ಲೆ.

**ಸಲಹೆ ಮತ್ತು ಮಾರ್ಗದರ್ಶನ:**

**ಶ್ರೀ ನರಸಿಂಹಯ್ಯ** : ವ್ಯವಸ್ಥಾಪಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇಹಂತ ಬೆಂಗಳೂರು–85.

**ಶ್ರೀಮತಿ ಸಿ.ನಾಗಮಣಿ** : ಉಪನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇ ಹಂತ ಬೆಂಗಳೂರು–85.

**ಕಾರ್ಯಕ್ರಮ ಸಂಯೋಜಕರು:**

**ಶ್ರೀಮತಿ ಆಶಾರಾಣಿ.ಎನ್** : ಸಹಾಯಕ ನಿರ್ದೇಶಕರು, ಕರ್ನಾಟಕ ಪಠ್ಯಪುಸ್ತಕ ಸಂಘ(ರಿ), ಬನಶಂಕರಿ 3ನೇ ಹಂತ ಬೆಂಗಳೂರು–85.

©KTBS
Not to be republished

## విషయ సూచిక


| క్రమ సంఖ్య | పాఠం పేరు | పుట సంఖ్య |
|---|---|---|
| 1 | అమ్మా నిన్ను తలుచుకుంటే | 1 |
| 2 | క్రొత్తవారిని నమ్మరాదు | 8 |
| 3 | ధర్మస్థలం | 14 |
| 4 | అల్లూరి సీతారామరాజు | 24 |
| 5 | మాతృ భాష తియ్యదనం | 32 |
| 6 | జాతీయ పతాక ఆవిష్కర్త | 42 |
| 7 | గబ్బిలము | 51 |
| 8 | సాహస బాలలు | 59 |
| 9 | ధ్రువుడు | 67 |
| 10 | తెలుగు దనం-మన వెలుగుదనం | 77 |
| 11 | ఉన్నవ లక్ష్మీబాయమ్మ | 82 |
| 12 | ఉత్తరం | 92 |
| 13 | తెలుగు పూలు | 104 |
| 14 | జానపద కళలు | 111 |
| 15 | వరకట్నం | 118 |
| 16 | కలసిపాడుదాం!- తెలుగు పాట | 126 |
| 17 | వ్యాకరణం | 132 |


©KTBS Not to be republished

## పాఠం - 1

# అమ్మా నిను తలుచుకుంటే

-కటుకోఝ్వల

పల్లవి : 1. అమ్మా నిను తలుచుకుంటే
కన్నీరు ఏరవుతుంది
నీ చాకిరి కష్టం చూస్తే
నా గుండె నీరవుతుంది ||అమ్మా||

చరణం : 2. పొద్దంతా ఇల్లంత పని
వొళ్ళువంచి చేస్తావు
కాళ్ళు, కీళ్ళు, గుంజుతువున్నా
నవ్వును చిందిస్తావు ||అమ్మా||

3. నీరక్తం పంచుకు పుట్టాం
నీ శక్తిని నింపుకు పెరిగాం
మా బలమును పెంచిన నిన్ను
అబలంటూ వంచించారా ? ||అమ్మా||

4. నీ వొంటిని యంత్రం చేసి
మా కడుపులు నింపుతావు
చివరికి మిగిలున్నదే తింటూ
చిక్కి శల్యమవుతున్నావు! ||అమ్మా||

©KTBS Not to be republished

5. అంట్లు కడిగి ఆయాసపడిన
బట్టలుతికి నీరసపడిన
వెలకట్టని చాకిరిలోన
బలహీనత ఒడిచేరేనా ||అమ్మా||

6. అందరికీ వెలుగులు పంచి
అమావాస్యగ మిగిలేవు
నలతలతో కలత చెంది
కర్పూరం లా కరిగేవు! ||అమ్మా||

7. ఇంటి వెలుగు నలిగిపోతే
ఇల్లంతా చీకటౌతది
ఆరోగ్యం నీ వెంటుంటే
భాగ్యము మాదవుతుంది ||అమ్మా||

**సూక్తి :** మనిషికి పోతే రానివి మూడు 1. కాలం 2. యవ్వనం 3. పరువు
మనిషికి వెంట వచ్చేవి మూడు 1. పాపం 2. పుణ్యం 3. నీడ

## అభ్యాసాలు

### I. సారాంశాలు

1. అమ్మా! నీవు చేస్తున్న చాకిరి, పడుతున్న కష్టం చూస్తే, నా గుండె నీరై, కన్నీటి ఏరువుతుంది.

2. పగలంతా పనిపాటలతో, నీ కాళ్ళు పీకుతున్నా, కీళ్ళు గుంజుతున్నా, చిరునవ్వులు చిందిస్తూ ఉంటావు.

©KTBS Not to be republished

3. నీ రక్తం పంచావు, నీ పాలతో శక్తిని నింపి, మమ్మల్ని బలవంతుల్ని చేశావు. అలాంటి నిన్ను అబల అనడం న్యాయమా! అది నిన్ను వంచించడం కాదా!

4. నీ కష్టంతో మా కడుపులు నింపుతున్నావు. మేం తిన్న తరువాత చాలీచాలనిది తిని బక్కచిక్కి పోతున్నావు.

5. అంట్లు కడిగి ఆయాస పడుతున్నావు. బట్టలుతికి నీరసించి పోతున్నావు, వెలకట్టలేని నీ చాకిరితో నీ ఆరోగ్యాన్ని పోగొట్టుకొని, బలహీనురాలవుతున్నావు.

6. అందరి బ్రతుకులకు వెలుగులిచ్చి, నీ బ్రతుకును అమావాస్యగా మార్చుకొంటున్నావు. బాధలతో వెలవెలబోతూ కర్పూరంలా కరిగి పోతున్నావు.

7. ఇంటికి దీపం లాంటి నీవు నలిగిపోతే ఇల్లంతా చీకటవుతుంది. నీ ఆరోగ్యమే మాకు మహా భాగ్యమవుతుంది.

## II కొత్త పదాలు

| | | |
|---|---|---|
| అబల | నలత | వంచన |
| భాగ్యం | శల్యం | కలత |

## III అర్థాలు

ఏరవుతుంది = ప్రవాహము అవుతుంది, అబల = నిశ్శక్తిగల నీరవుతుంది = కరుగుతుంది, వంచించుట = మోసంచేయుట, చాకిరి = సేవ, శల్యము = బలహీనము పొద్దంతా = రోజంతా, నలత = అలసిన, రక్తం = నెత్తురు, కలత = వేదన, దుఃఖం; అంట్లు = వండిన పాత్రలు, భాగ్యం = సంపద.

© KTBS Not to be republished

**IV మౌఖికం**

1. అమ్మను తలుచుకుంటే కన్నీరు ఏమవుతుంది ?
2. అమ్మ చాకిరి చూస్తే గుండె ఏమవుతుంది ?
3. అమ్మను ఏమని అంటున్నారు ?
4. అమ్మ ఆరోగ్యంగా ఉంటే, మనకు ఏమి కులుగుతుంది ?

**లిఖితం**

**V కింది ప్రశ్నలకు ఒకటి (లేక) రెండు పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. అమ్మ ఎలా పని చేస్తుంది ?
2. మనం అమ్మ శక్తిని ఎట్లా నింపుకొని పుట్టాం ?
3. అమ్మ చాకిరి ఎలాంటిది ?
4. మనందరికి వెలుగులు పంచిన అమ్మ ఎలా కరిగిపోయింది ?

**VI కింది ప్రశ్నలకు మూడు (లేక) నాలుగు పంక్తులలో సమాధానాలు రాయండి.**

1. అమ్మ మన కడుపులు నింపుతూ చివరికి ఏమవుతుంది ?
2. అమ్మ మనకు ఎలాంటి సేవలు చేస్తుంది. వివరించండి ?
3. అమ్మ ఎలాంటి సందర్భాలలో కూడా నవ్వులు చిందిస్తుంటుంది?

**VII కింది పద్య పాదాలను పూరించండి.**

1. నీ రక్తం పంచుకు పుట్టాం

   ..............................................

   ..............................................

   .............................. వంచించారా!

©KTBS Not to be republished

2. అందరికి వెలుగులు పంచి

..............................................

..............................................

.............................. కరిగేవు!

3. ఇంటి వెలుగు నలిగిపోతే

..............................................

..............................................

.............................. మాదవుతుంది.

**VIII కింది పదాలను సొంత వాక్యాలలో రాయండి.**

చాకిరి :

పెంచు :

వెలుగులు :

చిందించు :

శక్తి :

నింపు :

పంచు :

వెలకట్టని :

కష్టం :

©KTBS Not to be republished

**IX కింది పదాలను కలిపి, రాయండి.**

**ఉదా :** ఏరు + అవుతుంది = ఏరవుతుంది.

1. అబల + అంటూ =
2. మిగులు + ఉన్నదే =
3. శల్యము + అవుతున్నావు =
4. వెంట + ఉంటే =
5. మాది + అవుతుంది =

**X కింది పదాలను విడదీసి, రాయండి.**

**ఉదా :** నీరవుతుంది = నీరు + అవుతుంది.

1. ఇల్లంత =
2. చిందిస్తావు =
3. బట్టలుతికి =
4. బుట్టలందు =
5. ఒళ్ళొంచి =
6. గుంజుతున్న =

©KTBS Not to be republished

**XI కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

1. చీకటి ×
2. అరోగ్యం ×
3. అమావాస్య ×
4. భాగ్యం ×
5. బలం ×
6. కష్టం ×

**XII కింది ప్రకృతి - వికృతులను తెలుసుకోండి.**

1. అంబ - అమ్మ
2. భాగ్యము - బొగ్గెము
3. భోజనము - బోనము
4. ఆర్య - అయ్య
5. భుక్తి - బుత్తి
6. గర్వము - గరువము
7. గౌరవము - గారవము

**XIII కింది నుడికారాలు తెలుసుకోండి.**

1. పిండి కొద్ది ☐ ☐
2. చెడపకురా ☐ ☐ ☐
3. తోక లేని ☐ ☐ తొంబై ☐ ☐ ☐ పోవు
4. దేవుడి సత్యం ☐ ☐ ☐ ☐ ఎరుక
5. ఎంత చెట్టుకు ☐ ☐ ☐ ☐

✻ ✻ ✻

©KTBS Not to be republished

## పాఠం - 2

# క్రొత్త వారిని నమ్మరాదు

గంగానదీ తీరంలో పెద్ద జువ్విచెట్టు ఉంది. ఆ చెట్టు తొర్రలో ఒక ముసలి గద్ద నివసిస్తూ ఉండేది. ముసలితనం వల్ల దాని గోళ్లు కూడా పాడైపోయాయి. ఆ గద్ద దీనావస్థను చూసి ఆ వృక్షంపై వున్న పక్షులు తమ పిల్లల కోసం తెచ్చుకున్న ఆహారంలో కొంచెం ఆ గద్దకు కూడా పెడుతుండేవి. ఈ విధంగా గద్ద జీవిస్తూ వుండేది. ఒకరోజు పక్షులన్నీ ఆహారానికి వెళ్ళిపోయిన తరువాత ఒక పిల్లి ఆ చెట్టుపై ఉన్న పక్షి పిల్లలను తినటానికి రావడంతో, పక్షి పిల్లలు భయంతో అరిచాయి.


ఆ శబ్దానికి గద్ద మేల్కొని "ఎవరక్కడ" అని ప్రశ్నించగానే వెంటనే పిల్లి "అయ్యో! ఈ గద్ద కంటిలో పడ్డాను. అయినదేదో అయింది ఇపుడు అసలు భయపడకూడదు" అనుకుంటూ "అయ్యా! నమస్కారం" అని అనగానే గద్ద "ఎవరు నువ్వు?" అంది. నేనొక పిల్లిని. నా పేరు "దీర్ఘకర్ణము" అని చెప్పగా "వెళ్లిపో! నువ్వు ఒక్క క్షణం కూడా ఇక్కడ వుండటానికి వీల్లేదు. వెంటనే వెళ్లిపో లేదా నిన్ను చంపేస్తాను. ఇదిగో చూడు నా దెబ్బ" అని గద్ద అనగానే వెంటనే ఆ పిల్లి "ముందు నేను చెప్పే మాటలు వినండి. తరువాత మీకు తోచినట్లు చేయండి" అని అంది.

"నేనిక్కడ వున్న గంగలో నిత్యం స్నానం చేస్తూ మాంసాహారాన్ని తినటం మానేసి చాంద్రాయణ వ్రతం చేస్తున్నాను. ఇక్కడ నీరు త్రాగటం కోసం వచ్చే పక్షులు నీ గొప్పతనాన్ని గూర్చి చెప్పుకొంటూ ఉంటే, ఎన్నోసార్లు విన్నాను. మీ దర్శనం చేసుకోడానికి ధైర్యంతో ఇక్కడకు వచ్చాను. అన్నీ తెలిసిన మీరే ఇలా మాట్లాడటం న్యాయమా! నేను మీ అతిథిని ఇంటికి వచ్చినది శత్రువే అయినా పొమ్మన్నారే. ఇది మీకు న్యాయమా! పాపం మూట గట్టుకుంటున్నారు" అంది పిల్లి.



©KTBS Not to be republished

పిల్లి చెప్పిన మాటలను గద్ద నమ్మి ‘‘నీవు చెప్పిన మాటలలో నిజముంది. కాని పిల్లులకు మాంసమంటే ఎంతో ఇష్టం. ఈ చెట్టుపైన పక్షి పిల్లలు వున్నాయి. అందుచేత నిన్ను పొమ్మన్నాను.’’ అనగానే పిల్లి రెండు చెవులు మూసుకొని ‘‘రామ రామ’’ అంటూ మీరు నన్ను అనుమానించడంలో తప్పు లేదు. గత జన్మలో ఏం పాపం చేసానో, ఈ పిల్లి జన్మ ఎత్తాను. మరలా ఈ జన్మలో కూడా పాపం చేయాలా? అడవిలో దొరికే ఆకులు, పూలు, కాయలతో ఈ క్షుద్బాధను తీర్చుకుంటున్నాను. నన్ను నమ్మండి’’ అని పిల్లి సాష్టాంగ నమస్కారం చేసింది. ఆ మాటలు విన్న గద్ద ‘‘బాధపడకు కొత్తగా వచ్చిన వారి స్వభావం తెలియదు కదా! అందుకే అలా మాట్లాడాను. అయిందేదో అయ్యింది. నీకు ఇష్టం వచ్చినపుడు రావచ్చు, పోవచ్చు’’ అంది. అప్పటి నుండి ఆ పిల్లి ఆ చెట్టు తొర్రలో ఉన్న గద్దతో స్నేహం చేయటం మొదలు పెట్టింది. కొన్ని రోజులు గడిచిన తరువాత పిల్లి ప్రతిరోజు పక్షులు లేని సమయంలో గద్దకు తెలియకుండా చప్పుడు చేయకుండా చెట్టెక్కి పక్షిపిల్లల గొంతుకొరికి తిని వాటి ఎముకలను చెట్టు తొర్రలో వేసేది.



©KTBS Not to be republished

పక్షులు తమ పిల్లలు కనబడక ఎంతో దుఃఖంతో వెతకటం ప్రారంభించాయి. ఈ విషయం తెలుసుకొన్న పిల్లి అక్కడ నుండి పారిపోయింది. పక్షులు వెతుక్కుంటూ వచ్చి, ఆ చెట్టు తొర్రలో ఉన్న తమ పిల్లల ఎముకలను చూసి, ఈ గద్దే తమ పిల్లలను చంపి తిన్నదని నిర్ణయించుకొని, గద్దను గోళ్లతో గీరి, ముక్కులతో పొడిచి చంపాయి.

**తెలియని వారితో స్నేహం చేయడం మంచిదికాదు.**

**అభ్యాసాలు**

**I కఠిన పదాలకు అర్థాలు**

| | | |
|---|---|---|
| తీరం | = | నది అంచు లేదా ఒడ్డు |
| తొర్ర | = | చెట్టు రంధ్రము |
| వృక్షం | = | మాను, చెట్టు |
| దీనావస్థ | = | ఏమి చేయలేని స్థితి |
| నిత్యం | = | ప్రతిరోజు |
| క్షుద్బాధ | = | ఆకలి బాధ |

**II కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. పక్షులు ఎక్కడ నివసిస్తూ వుండేవి ?
2. గద్ద దీనావస్థను చూసి ఎవరు బాధపడేవారు ?
3. పిల్లి పేరేమి ?
4. పిల్లి ఏ వ్రతం చేస్తున్నదని గ్రద్దతో చెప్పింది ?

©KTBS Not to be republished

**III కింది ప్రశ్నలకు రెండు లేక మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. గద్దకు పక్షులు ఆహారాన్ని ఎందుకు ఇచ్చేవి ?
2. గద్ద వచ్చిన శబ్దం విని పిల్లి తనలో తాను ఏమని అనుకుంది ?
3. పిల్లి తాను చెట్టు వద్దకు ఎందుకు వచ్చిందని చెప్పింది ?
4. గద్ద పిల్లిని అనుమానించడానికి కారణం ఏమి ?

**IV ఈ కింది ప్రశ్నలకు నాలుగు లేదా అయిదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. పిల్లి ఎందుకు క్షుద్బాధను తీర్చుకుంటున్నాను అని చెప్పింది ?
2. పిల్లి గద్దకు నమ్మక ద్రోహం చేసిన విధానాన్ని రాయండి ?
3. పక్షులు గద్దను ఎందుకు చంపాయి ?

**V కింది ఖాళీలను పూరించండి.**

1. గంగానది తీరంలో పెద్ద ______________ఉంది.
2. చెట్టు తొర్రలో ఒక ________________నివసిస్తూ ఉండేది.
3. గద్ద ________________ ను చూసి వృక్షంపై వున్న పక్షులు తమ పిల్లలకై తెచ్చిన ఆహారాన్ని ఇచ్చేవి.
4. చెట్టుపై వున్న పక్షి పిల్లలను తినడానికి ఒక ___________వచ్చింది.
5. పిల్లి మాంసాహారాన్ని తినటం మానేసి _____________ వ్రతం చేస్తున్నానని గ్రద్దతో చెప్పింది.
6. పక్షులు తమ పిల్లలు కనబడక ________________తో వెతకటం ప్రారంభించాయి.

©KTBS Not to be republished

**VI కింది పదాలను సొంతవాక్యాలలో రాయండి.**

1. గంగానది : ______________________
2. దీనావస్థ : ______________________
3. ముసలితనం : ______________________
4. వ్రతం : ______________________
5. అనుమానం : ______________________
6. స్నేహం : ______________________

**VII కింది ప్రకృతి - వికృతి పదాలను తెలుసుకోండి.**

1. ఆహారం → ఓగిరం
2. నిత్యము → నిచ్చలు
3. న్యాయము → నాయము
4. స్నేహం → నెయ్యము
5. పక్షి → పక్కి

**VIII కింది బహువచన పదాలకు ఏకవచన పదాలను రాయండి.**

**మాదిరి:** వృక్షాలు → వృక్షం

1. గోళ్లు → ______________
2. పక్షులు → ______________
3. శత్రువులు → ______________
4. నమస్కారాలు → ______________

©KTBS Not to be republished

5. చెట్లు → ________________

6. ఆకులు → ________________

7. పూవులు → ________________

8. కాయలు → ________________

**IX కింది పదాలను విడదీసి రాయండి.**

**మాదిరి:** పక్షులన్నీ : పక్షులు + అన్నీ

1. దీనావస్థ : ____________

2. నేనిక్కడ : ____________

3. మాంసాహారం : ____________

4. ఎవరక్కడ : ____________

✽ ✽ ✽

©KTBS Not to be republished

## పాఠం - 3

# ధర్మస్థలం

ఆకాశాన్ని తాకే కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు, పచ్చని వృక్షాలు, జలపాతాల గలగలలు ఆ ప్రకృతి సౌందర్యానికి ముచ్చటపడే మంజునాథుడు ఇక్కడ కొలువయ్యాడేమో అనిపిస్తుంది. అదే ధర్మస్థలం కర్ణాటకలోని దక్షిణ కన్నడ జిల్లాలోని బెళ్తంగడి తాలుకాలో ఉంది. జైన, వైష్ణవ, శైవ సంప్రదాయాల అపురూప సంగమం ధర్మస్థల క్షేత్రం. ధర్మాధికారులు జైనమతస్తులు కొలువైన దేవుడు శివుడు. అర్చకులు వైష్ణవులు ఎనిమిది శతాబ్దాల క్రితం ధర్మస్థలాన్ని మల్లరమాడి అని పిలిచేవారు. కుడుమ అనే పేరు ఉండేది. బిరమణ్ణ పేర్గడె అనే జైనమతావలంబి తన భార్య అమ్ముబల్లార్తితో కలిసి ఈ ఊళ్లో కాపురం ఉండేవారు. ఆ జంట అతిథి సత్కారాలకు పెట్టింది పేరు. ఒకరాత్రి కాళరాహు, కాళరకాయి, కుమారస్వామి, కన్యాకుమారి, అనే ధర్మదేవతలు భూలోకంలో దానధర్మాలకు నెలవైన ప్రాంతాన్ని వెతుకుతూ ఇక్కడికొచ్చారు. పేర్గడె దంపతులు ఆ అపురూప అతిథులకు ఘన సత్కారాలు చేశారు. ఆ రాత్రి దేవత కలలో కనిపించారు. నీ ఆతిథ్యానికి మెచ్చాం! ఇక్కడే ఉండాలను కొంటున్నాం. నీవు ఉంటున్న ఇంటిని మాకు ఇచ్చెయ్ అని ఆదేశించారు. అంతకంటే మహద్భాగ్యమేముంది అనుకున్నాడు బిరమణ్ణ. తమ ఇంటిని ధర్మదేవతలకు అప్పగించి, దగ్గర్లోనే మరో ఇల్లు కట్టుకున్నాడు. రోజూ దేవతల్ని భక్తిశ్రద్ధలతో పూజించేవారు దంపతులు. అనంతరం ధర్మదేవతల కోసం ఓగుడి కూడా కట్టించారు. వారి భక్తికి మెచ్చిన దేవతలు, ఆ దంపతులను ఆలయానికి ధర్మాధికారులుగా ఉండమని చెప్పారు. భవిష్యత్తులో ఆప్రాంతం దానధర్మాలకూ, సిరిసంపదలకూ నెలవుగా మారుతుందని వరమిచ్చారు. పురోహితుల కోరిక మేరకు బిరమణ్ణ అక్కడే ఓ శివలింగాన్ని కూడా ప్రతిష్టించారు.

©KTBS Not to be republished

కాలక్రమేణా పేర్గడె అన్న ఇంటిపేరు హెగ్గడేగా మారింది. 16 వ శతాబ్దంలో అప్పటి ధర్మాధికారి దేవరాజ్ హెగ్గడే ఉడుపి మఠాధిపతి వాదిరాజులవారిని ఆలయానికి ఆహ్వానించారు. ఆయనే ఇక్కడున్న మంజునాథ స్వామి విగ్రహాన్ని వైదిక సంప్రదాయం ప్రకారం పునః ప్రతిష్టించారు. ఆ ధార్మికసేవా కార్యక్రమములకు సంతోషించి ఇది ధర్మస్థలం అని కీర్తించారు. అలా ఆ పేరే స్థిరపడి పోయింది.

అదే దేవుడైన శంకరుడు సర్వసృష్టిలోని అందానికి అధిదేవత కనుక స్వామికి మంజునాథుడు అని పేరు పెట్టడం జరిగింది. "మంజు" అంటే అందమైనది. అలాగే కన్నడంలో "మంజు" అంటే మంచు అని అర్థం. మంచుతో నిండిన కైలాస పర్వతం మీద నివసించేవాడు కనుక ఈ స్వామికి మంజునాథుడు అనే పేరు సార్థకమైంది. ఆలయంలో వున్న స్వామివారి మూర్తి లింగ రూపంలో ఉండటం వలన హిందువులకూ, స్వామి పేరు మంజునాథుడు అనేది జైన తీర్థంకరులలో ఒక పేరు గనుకనూ రెండు సంప్రదాయాల వారికి ఇది పవిత్ర క్షేత్రమయింది. ధర్మస్థలకు దగ్గరలోనేవున్న లేణూరు అనే ఊరికి ఈ ధర్మస్థల ఆలయంవారు ఏకశిలతో చెక్కిన 53 అడుగుల ఎత్తు ఉండే బాహుబలి విగ్రహాన్ని 1973లో స్థాపించారు. బాహుబలి జైన తీర్థంకరులలో ఒకరు.

ఈ ఆలయంలో ఉన్న మరొక విశిష్టత ఏమిటంటే చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఉండే ప్రజలలో ఎవరికైనా ఏ విషయంలోనైనా తగాదాలు గాని, వివాదాలుగాని వస్తే, ఈ మంజునాథస్వామి వద్దకు వచ్చి నివేదించుకొంటారు. ఆలయ నిర్వాహకులైన హెగ్గడేగారు వచ్చి స్వామి ఎదురుగా కూర్చొని, ఆ వివాదాన్ని పరిష్కరిస్తారు. అది దేవుని తీర్పుగానే పరిగణింపబడుతుంది. మరొక విషయం ఏమిటంటే ఈ ధర్మస్థలలోని మంజునాథస్వామికి అన్నమాట నిలబెట్టుకొనే స్వామి అని పేరు ఉంది. అంటే మనం ఏదైనా కోరిక ఆయనకు మనవి చేసుకొంటే ఆయన ఆ కోరికని తప్పక నెరవేర్చుతాడు. ఇది ఈ ప్రాంతంలో వున్న ప్రజల ప్రగాఢ

©KTBS Not to be republished

విశ్వాసం. అందువల్ల ఈ ధర్మస్థళ మంజునాథస్వామికి ఈ ప్రాంతం వారేకాక చుట్టుప్రక్కల వున్న తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్ వారు కూడ దర్శిస్తూ ఉంటారు.

ఈ ధర్మస్థలానికి వచ్చే భక్తులకు వసతి ఓ సమస్య కాకూడదు. మంచి భోజనం దొరకలేదన్న అసంతృప్తి ఉండకూడదు. అప్పుడే మనస్ఫూర్తిగా స్వామి వారిని దర్శించుకుంటారన్నది హెగ్గడే ఆలోచన. అన్నదానం విషయంలో ప్రత్యేకశ్రద్ధ తీసుకొని రోజు 30 వేలకు పైగా యాత్రికులకు అన్న ప్రసాదాలు ఇస్తారు. వారాంతాల్లో ఉత్సవ సమయాల్లో ఆ సంఖ్య రెట్టింపు అవుతుంది. ఒకేసారి 5వేల మంది కూర్చొని తినగల సువిశాలమైన భోజనశాలను నిర్మించారు. పదినిమిషాల్లో వండివార్చగల అత్యాధునిక వంటశాల ఉంది. రెండుపూటలా భోజన సంతర్పణ జరుగుతుంది. స్వయంగా హెగ్గడే కుటుంబీకులే వచ్చి, భక్తుల్ని పలకరిస్తారు. నేటికీ నిత్య అన్నదానం కార్యక్రమం జరుగుతూ వుంది. దీనితోపాటు విద్యాదానం గొప్ప సమాజాన్ని నిర్మించాలంటే, ముందుగా మంచి పాఠశాలలు నిర్మించాలి. చదువు మనిషికి ఆలోచననిస్తుంది. వివేచననిస్తుంది. ప్రశ్నించడం నేర్పుతుంది. పరిపూర్ణుడుగా చేస్తుంది. అందుకే అక్షరాస్యత ఉన్నచోటే అభివృద్ధి కనిపిస్తుంది. విద్యాభివృద్ధి కోసం ధర్మస్థల సంస్థానం జ్ఞాన ప్రసరణ పేరుతో ఒకట్రస్టును స్థాపించింది. తొలిరోజుల్లో హెగ్గడే స్వయంగా పల్లెపల్లెకు వెళ్ళి పెద్దలను ఒప్పించి, చిటికెన వేలు పట్టుకొని పిల్లల్ని బడి తలుపులదాకా తీసుకెళ్లారు. ఆకృషి ఫలితమే చుట్టు ప్రక్కల ప్రాంతాల్లోని 95 శాతం అక్షరాస్యత ఉంది. ఆ 5 శాతం తేడాను అధిగమించే ప్రయత్నం జరుగుతోంది. వీటితో పాటు యోగా, ధ్యానం, సంస్కృతం కూడా బోధిస్తారు. మంగళ జ్యోతిలో సాధారణ విద్యార్థులతో పాటు వికలాంగులూ పాఠాలు నేర్చుకొంటారు. "మేమూ అందరి లాంటి వాళ్లమే" అన్న భావన పెంచడం ఈ బడి ఉద్దేశ్యం. ఇక్కడ ప్రాథమిక పాఠశాలలు మొదలు డిగ్రీ వరకు విద్యా సంస్థలు ఉన్నాయి. దీనికి తోడు

©KTBS Not to be republished

మేనేజ్‌మెంట్, లా, డెంటల్, ఇంజనీరింగ్, వైద్య, ఆయుర్వేద కళాశాలలూ ధర్మస్థళ ట్రస్టు నేతృత్వంలోని పాఠశాలలు పూర్తిగా ఉచితంగా గురుకుల సంప్రదాయంలో నడుపుతారు. ఇవేకాక, పేదవాడికి ఆరోగ్య భాగ్యాన్ని అందించే లక్ష్యంతో శ్రీ మంజునాథేశ్వర మెడికల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనేక వైద్యశాలల్ని ప్రారంభించింది. మంగళూరులో నేత్ర వైద్యశాల, దంత వైద్యశాలలు కూడా వున్నాయి. పల్లెపల్లెకు అంబులెన్సు పంపి రోగులకు వైద్యాన్ని ఈ నాటికి అందిస్తూవున్నారు. నేత్రావతి నది ఒడ్డున ఉన్న అటవీ ప్రాంతంలో ప్రకృతి చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నామమాత్రపు ఖర్చుతో ఆరోగ్యభీమా అందించే "సంపూర్ణ సురక్ష" పథకం నిరుపేదలకు బాసటగా నిలుస్తోంది. ఇవేకాక శతాబ్దాల నాటి శిల్పాలు, కళాకృతులు, పంచవర్ణ చిత్రాలు, ఆభరణాలు, పూజాసామాగ్రి, వాద్యపరికరాలు, ఆయుధాలు మొదలైనవి స్వయంగా వీరేంద్రగారు సేకరించి దానికి "మంజూష" అనే ఎక్వేరియంలో భద్రపరిచారు.

ఆనాటి నుండి నేటికీ ఈ ధర్మస్థల దేవస్థానానికి అధిపతిగా హెగ్గడె కుటుంబీకులు ధర్మకర్తలుగా వుంటూ కార్యక్రమాలు నడుపుతూ వున్నారు. ఇక్కడ ఇసుమంతైనా అవినీతి కనిపించదు. రాజకీయ జోక్యం లేదు. సౌకర్యాల విషయంలో భక్తుల్లో అసంతృప్తిలేదు. నూటికి నూరు పాళ్లు అది ధర్మస్థలమే! ధర్మాధికారి సర్వస్వతంత్రుడు. ఆలయానికి సంబంధించి ఆయన నిర్ణయాల్ని ఎవరూ ప్రశ్నించలేరు. అయినా హెగ్గడే విషయంలో ఇప్పటిదాకా ఏ చిన్న విమర్శలేదు. ఇరవై తరాలుగా ఆ కుటుంబీకులు అదే విలువల బాటలో నడుస్తున్నారు. ఆలయాలు పూజలకు, రథోత్సవాలకూ పరిమితం కాకూడదు. ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకోవాలి అన్నది నిశ్చితాభిప్రాయం.

**[సూక్తి:-** తేనెకన్నా, పనసతొనలకన్నా, చక్కెరకన్నా తీపి మన తెలుగుభాష]

©KTBS Not to be republished

## అభ్యాసాలు

### I కొత్తపదాలు:

బెళ్తంగడి, మల్లరమాడి, కుడుమ, బిరమణ్ణ, అమ్మబళ్లార్తి, కాళరాయి, కాళరకాయి, పునః ప్రతిష్ఠించు, సర్వసృష్టి, వణూరు, బాహుబలి, పరిపూర్ణుడు, అక్షరాస్యత, జ్ఞాన ప్రసరణ, సంపూర్ణసురక్ష, ఆరోగ్యభీమా, పంచవర్ణం, మంజూష, అక్వేరియం, ఇసుమంత.

### II అర్థాలు:

పాతాళం=అధోలోకం, వృక్షం=చెట్టు, సౌందర్యం=అందం, సంప్రదాయం=సంస్కృతి, అర్చకులు=పూజారులు, శతాబ్దం= నూరు సంవత్సరాలు, అతిథిసత్కారం=మర్యాద పూర్వకంగా, సిరిసంపదలు=ఐశ్వర్యాలు, విగ్రహం=శిల్పం, బొమ్మ, పునః ప్రతిష్ఠించు=మరల ప్రతిష్ఠించు, మంజు=అందమైనది, మంచు, ఏకశిల=ఒకే రాయి, తగాదా=కొట్లాట, నివేదించు=చెప్పుకొను, మొరపెట్టుకొను, నిత్యం=రోజు, పరిపూర్ణుడు=అంతాతెలిసినవాడు, నెలవు= నిలయం, అక్షరాస్యత=చదువుకొన్నవారు, జ్ఞానం=తెలివి, ట్రస్టు=సంస్థ, ఇసుమంతైనా = కొంచమైనా, సర్వస్వతంత్రుడు= అన్ని విధాల స్వాతంత్ర్యము కలగినవాడు.

### III కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

**మాదిరి:** కింద × పైన

1. శ్రద్ధ ×
2. ధర్మం ×
3. ప్రతిష్ట ×
4. సంతోషం ×
5. కీర్తి ×

©KTBS Not to be republished

6. విశ్వాసం ×

7. తృప్తి ×

8. కూర్చొను ×

9. అక్షరాస్యత ×

10. పెద్ద ×

**IV కింది పర్యాయపదాలు తెలుసుకోండి.**

1. సిరి - సంపద, లక్ష్మి
2. పాతాళం - పల్లం, అధిలోకం
3. విద్య - చదువు, జ్ఞానం
4. అర్చకులు - పూజారులు, పురోహితులు
5. ఆచారం - ప్రవర్తన, పద్ధతి
6. ఈశ్వరుడు - పరమాత్మ, శివుడు, మూడుకన్నులు కలవాడు.
7. గురువు - ఉపాధ్యాయుడు, తండ్రి
8. మిత్రుడు - స్నేహితుడు, సూర్యుడు
9. అడవి - వనం, అరణ్యం, అటవి
10. ఆభరణం - నగ, అలంకారం
11. ఔషధం - ఓషధి, మందు
12. కుటీరం - పర్ణశాల, పూరిల్లు, గృహం
13. చెట్టు - తరువు, వృక్షం, కుజం, భూరుహం
14. తగాదా - కొట్లాట, కలహం, పోట్లాట
15. ధర్మం - పుణ్యం, సుకృతం
16. ప్రమాణం - బాస, వాగ్దానం

©KTBS Not to be republished

**V కింది ప్రకృతి పదాలకు వికృతులు రాయండి.**

**మాదిరి:** ఈశ్వరుడు - ఈశుడు

1. కర్పూరం -
2. దుఃఖం -
3. పుణ్యం -
4. శక్తి -
5. స్థలం -
6. రాక్షసులు -

**VI గుంపుకు చెందని పదం గుర్తించండి.**

1. తగాదా, స్నేహం, కొట్లాట, పోట్లాట.
2. ఆభరణం, నగ, శబ్దం, అలంకారం.
3. శివుడు, ఈశ్వరుడు, పూజారి, పరమేశ్వరుడు.
4. సిరి, సంపద, లక్ష్మి, సుమ.
5. పురోహితులు, అర్చకులు, దేవుడు, పూజారి.
6. ప్రమాణం, బాస, వాగ్దానం, మర్యాద.

**VII కింది ఖాళీలను పూరించండి.**

1. ధర్మస్థలం __________________ తాలూకాలో ఉంది?
2. ధర్మస్థలాన్ని __________________ అని పిలిచేవారు.
3. రాత్రిపూట బిరమణ్ణకు_____________ కలలో కనిపించారు.
4. మంజు అంటే __________________
5. బాహుబలి విగ్రహాన్ని _______________ సంవత్సరంలో స్థాపించారు.

© KTBS Not to be republished

6. ధర్మస్థలకు దగ్గరలోనే వున్న ఊరు ________________

**VIII కింది పదాలను సొంత వాక్యాల్లో రాయండి.**

1. సత్కారం 2. అతిథి 3. మంజు 4. విద్యావిధానం
5. అక్షరాస్యత 6. పల్లెపల్లెకు 7. జ్ఞానం 8. ఏకశిల
9. వృక్షం 10. సర్వస్వతంత్రుడు

**IX కింది ప్రశ్నలకు ఒకటి, రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. ధర్మస్థలం ఎక్కడ వుంది?
2. ధర్మస్థలానికి మరొక పేరేమి?
3. బిరమణ్ణకు ధర్మదేవతలు ఏమని వరమిచ్చారు?
4. ధర్మస్థలం అని పేరు ఎలా వచ్చింది?
5. బాహుబలి విగ్రహం ఎత్తు ఎంత?
6. ధర్మస్థలం ఆలయం విశిష్టత ఏమి?
7. ప్రజలకు మంజునాథుని మీద ఎందుకు విశ్వాసం ఉండేది?
8. జ్ఞాన ప్రసరణ ట్రస్టులో ఏ ఏ విద్యలు నేర్పేవారు?
9. మంగళజ్యోతి బడి ఉద్దేశ్యం ఏమి?
10. గురుకుల సంప్రదాయంలో నడిపే విద్యలు ఏవి?
11. నిరుపేదలకు బాసటగా నిలిచే పథకం ఏది?
12. అక్వేరియంలో ఏమి భద్రపరిచేవారు? దానికి ఏ పేరు పెట్టారు?

©KTBS Not to be republished

**X కింది ప్రశ్నలకు మూడు లేక నాలుగు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. హెగ్గడె వారి కుటుంబం ట్రస్టును ఏ విధంగా నడిపేవారు?
2. అన్నమాట నిలబెట్టుకొనే స్వామి ఎవరు? ఆ పేరు ఎలా వచ్చింది?
3. హెగ్గడె ఆలోచన ఏ విధంగా ఉండేది?
4. విద్యకోసం హెగ్గడెగారు చేసిన ప్రయత్నం ఏది?
5. ధర్మస్థల ట్రస్టు ఆధ్వర్యంలో నడిచే కోర్సులేవి?
6. ఆరోగ్యంకోసం పేదలకు ఎటువంటి సహాయం చేసేవారు?

**XI కింద ఉన్న పదాలలోని అక్షరాలను ఉపయోగించి, కొన్ని కొత్తపదాలు రాయండి.**

| | | | | |
|---|---|---|---|---|
| **మాదిరి:** లోపలిగది | గది | పది | లోపల | |
| 1. మామిడి చిగురు | | | | |
| 2. సిరిసంపదలు | | | | |
| 3. నిత్య అన్నదానం | | | | |
| 4. నాటి శిల్పాలు | | | | |

> **సూచన :** ఇలాంటి పదాలు యిచ్చి విద్యార్థులతో చెప్పించడం/రాయించడం చేయాలి.

**XII కింది వాక్యాల్ని చదివి దానికి తగిన పదాలతో గదుల్లో రాయండి:**

1. తెలుగు అక్షరాలలో మొదటిది. [ ]

©KTBS
Not to be republished

2. నాలుగు ముఖాలు కలవాడు.
3. భారతాన్ని రచించింది.
4. రాగి (లోహం)పేరుగలనది.
5. విద్యాబోధన నేర్పేవాడు.
6. కర్మాగారాలలో పని చేసేవారు.
7. తెలుగు సంవత్సరాది ఏది ?
8. మొదటి తెలుగు నెల ?
9. మహిళలకు మరొక పేరు.

[ఉపాధ్యాయుడు, బ్రహ్మ, తిక్కన, అ, ఉగాది, చైత్రం, స్త్రీ, తామ్రపర్ణి, కార్మికులు]

**XIII ఉపాధ్యాయులకు సూచనలు:**

1. భారత దేశంలో ముఖ్యమైన విహారయాత్రల గురించి విద్యార్థులకు మరికొన్ని చెప్పండి.
2. సందర్శించిన విహారయాత్రల ఫోటోలు సేకరింప జేయండి.
3. విహారయాత్రల గురించి విద్యార్థుల చేత వ్యాసాలు రాయించండి.

**సూక్తి** : శ్రద్ధగలవాడే జ్ఞానాన్ని పొందుతాడు.

✻ ✻ ✻

©KTBS Not to be republished

# పాఠం - 4

## అల్లూరి సీతారామరాజు

జి.సుమలత. ఆర్. రెడ్డి

[జానపద సాహిత్యంలోని బుఱ్ఱకథ ప్రక్రియను పరిచయం చేస్తూ - అల్లూరి సీతా రామరాజు జీవిత చరిత్రను తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం]



శరణు శరణమ్మ శరణమ్మ భారతి

శరణు పదివేలు జగదమ్మ భారతి



**కథకుడు** : వినరా సోదర ఈ వీరగాథ రామరాజు గాథ తందాన తాన తందనాన।

తనివి తీరని తీయని గాథ రామరాజు గాథ తందాన తాన తందనాన।

ఒడలు మరపించు మనసైన గాథ ఆంధ్రశ్రీ గాథ తందాన తాన తందనాన।

©KTBS Not to be republished

కమనీయమైన కమ్మని గాధ తెలుగు వాని గాధ తందాన తాన తందనాన।

మనసులోని బాధ మరపించు గాధ వీరయోధుని గాధ తందాన తాన తందనాన।

వినరా సోదర సావధానమున రామరాజు గాధ తందాన తాన తందనాన। తందానో తందాన తందన తానే తందనానా। ॥తందాన॥

**వంతవాడు** : ఏంటయ్యా! రామరాజు తెలుగువాడు ఆంధ్రశ్రీ అని ఏమేమో అంటున్నావు. ఎవరాయన ? ఆయన గాథేమిటి ? అందులోని బాధేమి? సరిగ్గా అర్థం అయ్యేటట్లు చెప్పు.

**2వ వంతవాడు** : చెపుతాడు విను మరి.

**కథకుడు** : ''అల్లూరి''అనే ఇంటిపేరు గల ఈ రామరాజు తెలుగువాడు. ప్రభుత్వం అతనికి గౌరవ సూచకంగా ఇచ్చిన బిరుదు ఆంధ్ర శ్రీ

మొగల్లులో పుట్టాడు - సై

గుర్రపు స్వారీ నేర్చాడు - సై

కత్తికటారులు పట్టాడు - సై

గుండు పేల్చుటను నేర్చాడు - సై

యోగాసనములు వేశాడు - సై

యోగిగా మారదలిచాడు - సై

©KTBS Not to be republished

**ఆ తరువాత**

**వంతకుడు** : ఆ! ఆ తర్వాత ఏం జరిగిందయ్యా?

**కథకుడు** : అల్లో నేరడల్లో - అల్లో నేరేడల్లో!

అల్లల్ల నేరాడి అల్లా నేరాడి అల్లో నేరేడిల్లో!

హిమాలయములకేగి అయ్యెను అతడు యోగి !

దేశ దేశములు తిరిగి విజ్ఞానమెంతో ఎరిగే!

కోయవారిని చూసీ మైత్రి వారితో చేసీ!

వారి బాధలు తీర్చుటకే ముందున కురికాడు ॥

అల్లో నేరడల్లో ॥.

**వంతకుడు** : అల్లో నేరేడల్లో .............

**కథకుడు** : ఇట్లు కోయవారి నందరిని ఐక్యపరచి వారిలో దేశభక్తి విశ్వాసాలు పెంపొందింపదలచి............

**వంతకుడు** : ఆ......... పెంపొందింప దలచి ఏం చేశాడు?

**కథకుడు** : కోయపల్లెలో రామాలయాన్ని నిర్మించేనయ్యా ॥తందానా॥

తన ఆశయాలు నెరవేర్చడానికై నడుము కట్టినాడు ॥తందానా॥

ఆంగ్లేయులను ఎదిరించడానికై ముందుకురికినాడు ॥తందానా॥

వారు చేసిన అన్యాయాలను గ్రహించినారండి ॥తందానా॥

కోయవారితో తన ఆశయాలను ప్రస్తావించాడు ॥తందానా॥

వారి గుండెల్లో ఆవేశాలు ఎగిసి ఎగిసి పడగా ॥తందానా॥

తన విజయం తథ్యం చేయమని ఎంచి మురిసినాడు ॥తందానా॥

**కథకుడి వచనం** : ఈ విధంగా కోయవారిని, ఇంకా మరి

©KTBS Not to be republished

కొందరిని ప్రోగుచేసి, ఆంగ్లేయులను ఎదిరించడానికై సిద్ధపడ్డాడు. ఇలా భక్తి విశ్వాసాలతో రామరాజు సాహచర్యంతో మసలు కొంటుంటే అతనిని పట్టి ఇవ్వలేదన్న కోపంతో ఆంగ్లేయులు ప్రజలను మిక్కిలి క్రూరంగా హింసిస్తుండేవారు. ఇది తెలిసిన రామరాజు తన వారిని బాధపెట్టడం ఇష్టంలేక ఇంగ్లీషు వారికి లొంగిపోయాడు. ఆ కిరాతకులాతనిని మహా క్రూరంగా కాల్చి చంపారు. ఈ వార్త విన్న మన దేశమంతా దుఃఖ సముద్రంలో మునిగిపోయింది.

**కథకుడు; వంతకుడు**: రామ రామ ఓ రామా రామా రామ రఘు రామా అయ్యో ||రామరామ||

**కథకుడు** : శరణం పరమేశ - పరమేశ శరణం

విప్లవ వీరుడా శరణం పరమేశ

తెలుగు దేశ యోధుడా శరణం పరమేశ

స్వరాజ్య భానుడా శరణం పరమేశ

సీతా రామ రాజా శరణం పరమేశ

మా పూజలందుకో శరణం పరమేశ

మా మనస్సులందు శరణం పరమేశ

సదా నిల్చినావు శరణం పరమేశ

శరణం పరమేశ - పరమేశ శరణం

శరణం పరమేశ - పరమేశ శరణం

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I అర్థాలు**

ఒడలు = శరీరం, విశ్వాసం = నమ్మకం, తథ్యం = నిజం,
ఐక్యం = ఒకటికావడం, ఏకం, కమనీయం = సౌందర్యం
ఎగిసి = ఎగిరి, సావధానం = ఏకాగ్రత

**II కింది ఖాళీలను సరైన పదాలతో పూరించండి.**

1. వినరా ____________ ఈ వీరగాథ.
2. గుర్రపు ____________ నేర్చాడు.
3. ఆంగ్లేయులను ఎదిరించడానికై ____________.
4. తన ____________ తథ్యం చేయమని ఎంచి మురిసినాడు.
5. తెలుగు దేశ ____________ శరణం పరమేశ.

**III కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. సీతారామరాజు బిరుదు ఏది?
2. సీతారామరాజు ఇంటి పేరేమి?
3. సీతారామరాజు ఎవరిని ఐక్య పరచాడు?
4. సీతారామరాజు రామాలయం ఎక్కడ నిర్మించాడు?
5. సీతారామరాజు ఎవరి అన్యాయాలు గ్రహించాడు?

**IV కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. సీతారామరాజు ఏమేమి నేర్చాడు?
2. సీతారామరాజు ఎలా అమరుడయ్యాడు?
3. సీతారామరాజు ఆంగ్లేయులకు ఎందుకు లొంగిపోయాడు?
4. సీతారామరాజు ఎలా మురిసిపోయాడు?
5. కోయవారి కోసం సీతారామరాజు చేసిన కృషిని వివరించండి.

©KTBS Not to be republished

**V కింది పదాలను విడదీసి రాయండి.**

**ఉదా :** కమనీయమైన = కమనీయము + అయిన

1. హింసిస్తుండేవారు =
2. ఎవరాయన =
3. ఇవ్వలేదన్న =
4. కిరాతకులాతనిని =
5. విజయాంబిక =

**VI కింది పదాలను కలిపి రాయండి.**

**ఉదా :** దేశము + అంతా = దేశమంతా

1. యోగ + ఆసనాలు =
2. పూజలు + అందుకో =
3. హిమ + ఆలయాలు =
4. మనస్సులు + అందు =
5. విజ్ఞానము + ఎంతో =

**VII కింది పదాలకు జంటపదాలు రాయండి.**

**ఉదా :** కత్తి కటారులు

1. కీర్తి ____________
2. సిరి ____________
3. కోప ____________
4. తల్లి ____________
5. అక్కా ____________

**VIII కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

**ఉదా :** గౌరవం × అగౌరవం

1. విజయం ×

©KTBS Not to be republished

2. దుఃఖం ×

3. పుట్టాడు ×

4. సోదరుడు ×

5. తీపు ×

**IX కింది పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే పదాలు రాయండి.**

**ఉదా:** మైత్రి = స్నేహం, మిత్రత్వం

1. ఒడలు = ____________, ____________
2. భానుడు = ____________, ____________
3. పెంపు = ____________, ____________
4. విశ్వాసం = ____________, ____________
5. యోధుడు = ____________, ____________

**X కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. కమ్మని :
2. గుర్రపు స్వారి :
3. సావధానంగా :
4. ప్రోగుచేయు :
5. క్రూరంగా :

**XI కింది గళ్ళలో అక్షరాలు నింపితే కొన్ని జాతీయాలు వస్తాయి. అవి ఏమిటో రాయండి. చదవండి.**

1. అగ్గిమీద
2. పట్టిందల్లా
3. గోటిమీద
4. అందెవేసి

©KTBS Not to be republished

## XII కనుక్కోండి చూద్దాం.

**కింద ఇచ్చిన అక్షరాలను అమర్చితే ఒక స్వాతంత్ర్య యోధుడి పేరు వస్తుంది. ఆయన ఎవరో రాయండి.**

| | | |
|---|---|---|
| మ | తా | సీ |
| రా | రా | రి |
| జు | ల్లూ | అ |

## XIII విద్యార్థులకు సూచనలు

1. ఈ పాఠంలోని బుర్రకథను లయబద్ధంగా పాడండి.
2. ఇలాంటి మరికొన్ని బుర్రకథలు, హరికథలు, జానపద కథలు సేకరించండి.

## XIV ఉపాధ్యాయులకు సూచనలు

1. జానపద కళలను పరిచయం చేయండి.
2. పిల్లలచే బుర్రకథను ప్రదర్శింప జేయండి.
3. స్వాతంత్ర్య సమరంలో పాల్గొన్న కొందరు తెలుగు ప్రముఖులను పరిచయం చేయండి.
4. యోగి - యోగాసనాల గురించి వివరించండి.

❋ ❋ ❋

©KTBS Not to be republished

## పాఠం - 5

# మాతృభాష తియ్యదనం

**జి. తన్మయి రెడ్డి**

(విద్యార్థులకు మాతృభాష తియ్యదనాన్ని తెలియజేయడమే ఈ పాఠం ఉద్దేశం)

పాఠశాల మొదటి అవధి ప్రారంభమైంది. తరగతి ఉపాధ్యాయుడు (తెలుగు పండితుడు తరగతి గదిలోనికి ప్రవేశిస్తుండగా.

విద్యార్థులు : గుడ్ మార్నింగ్ సార్.

తెలుగు మాష్టారు : ఆ... ఆ... మీ కందరికీ శుభోదయం

తన్మయి : ఈ రోజు నా పుట్టిన రోజు దీవించండి. మాష్టారూ!

తెలుగు మాష్టారు : ధీర్ఘాయుష్మాన్ భవ. సకల విద్యాభివృద్ధి రస్తు.

తన్మయి : మా సహపాఠకులు ఇలా దీవించలేదు, మాష్టారూ!

మాష్టారు : మరెలా దీవించారు?

తన్మయి : హేపీ బర్త్‌డే టూయూ, మెనీ హేపీ రిటర్న్స్ ఆఫ్ ది డే అని చప్పట్లుకొట్టారు.

మాష్టారు : ఆంగ్ల భాషలో అలాగే దీవిస్తారమ్మా!

తన్మయి : మీరన్న మాటలకు అర్థమేంటి మాష్టారూ?

మాష్టారు : నిండు నూరేళ్ళు చల్లగా జీవించమని, అన్ని విద్యలలో గొప్ప దానివి కావాలని అర్థమమ్మా!

©KTBS Not to be republished



©KTBS Not to be republished

తన్మయి : ధన్యవాదాలు మాష్టారూ!

మాష్టారు : ఈ రోజు అనగా అక్టోబర్ 8వ తేది. ప్రముఖ భాషావేత్త, చిత్రకారుడు, నాటక కర్త, వ్యాసకర్త, జాతీయవాది, నటుడు, సినీ కళాదర్శకుడైనటువంటి శ్రీ అడవి బాపిరాజు గారి జయంతి. వీరు మాతృభాష మమకారాన్ని, తియ్యదనం గురించి అనేక వ్యాసాలు, నాటకాలు రాశారు.

తన్మయి : మాతృభాష అంటే ఏమిటి మాష్టారూ?

మాష్టారు : ఎటువంటి కష్టం లేకుండా, నేర్చు కుంటున్నామనే భావన లేకుండా తల్లి దండ్రులు, పరిసరాల నుండి లభించే భాష.

| | | |
|---|---|---|
| తన్మయి | : | మా స్కూలులో ఇంగ్లీషులోనే బోధిస్తారు. తెలుగులో మాట్లాడితే ఒప్పుకోరు మరి ఈ మాతృభాష ఎందుకు మాష్టారూ? |
| పావని | : | ఏడుస్తూ, మాష్టారూ నన్ను... నన్ను... వీడు కొట్టాడు. |
| మాష్టారు | : | ఎందుకురా అక్షయ్ పావనీని కొట్టావు? |
| అక్షయ్ | : | పావని నా పుస్తకం లాక్కొంది. అందుకే కొట్టాను మాష్టారూ! |
| మాష్టారు | : | తిట్టుకోవడం, కొట్టుకోవడం, పుస్తకాలు లాక్కోవడం చేయకూడదు. |
| అక్షయ్, పావని | : | అలాగే మాష్టారూ, ఇంకెప్పుడూ అలాచేయం. |
| మాష్టారు | : | తన్మయి చూశావా? మీరందరూ చదువుతున్నది ఇంగ్లీషు మీడియం పాఠశాలలో. కాని ఈ తిట్టు కోవడాలు, మన కష్టాలు,సుఖాలు, బాధలు, స్వప్నంలాంటి భావాలన్నీ చెప్పుకోవడానికి మాతృభాష ఉపయోగిస్తుంటాం. |
| తన్మయి | : | మరి ఇంగ్లీషు సారు ఆంగ్లమే గొప్పభాష అన్నారే? |
| తెలుగు మాష్టారు | : | ఎవరెవరి భాషలు వారికి గొప్పవమ్మా! ఆంగ్లేయులు మన భాషలోని మాధుర్యాన్ని తెలుసుకొని తెలుగును ''ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్'' అని పొగిడారు. సి. పి. బ్రౌన్ అను ఆంగ్ల దొర మన వేమన పద్యాలను ఆంగ్ల భాషలోనికి అనువాదం చేసి, తమ స్వదేశానికి తీసుకెళ్ళాడు. అతడు కడప (నేటి వై. యస్. ఆర్ జిల్లా) జిల్లా కలెక్టరుగా ఉన్నప్పుడు తెలుగును |

©KTBS Not to be republished

నేర్చుకొని, తెలుగు ఆంగ్లం నిఘంటువును కూడా రాశారు. అది ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది. అంతేకాకుండా కడప పట్టణంలో పాఠశాలలు, గ్రంథాలయం కూడా స్థాపించారు.

అక్షయ్ : మాష్టారూ!... తెలుగు భాష విశిష్టతను గురించి ఇంకా విపులంగా చెప్పండి.

మాష్టారు : విజయనగర సామ్రాజ్యాధినేత శ్రీకృష్ణదేవరాయలు "దేశ భాషలందు తెలుగు లెస్స" అని పొగిడారు. అంతేకాకుండా స్వయంగా తెలుగులో పద్యాలు కూడా రాశాడు.

తెలుగదేలయన్న దేశంబు తెలుగేను
తెలుగు వల్లభుండ తెలుగొకండ ఎల్ల నృపులు
గొలువ నెరుగవే బాసాడి

దేశ భాషలందు తెలుగులెస్స.

తన్మయి : ఈ మధ్య తెలుగు భాషను ప్రాచీన భాషగా కేంద్ర ప్రభుత్వం గుర్తించిందని పత్రికలలో చదివాను? నిజమేనా మాష్టారు!

మాష్టారు : ఔనమ్మా!

పావని : మా పేర్లను మా ఇళ్ళ చుట్టుప్రక్కల మా మిత్రులు ఓల్డ్ నేమ్స్ అంటూ ఎగతాళి చేస్తున్నారు మాష్టారూ!

మాష్టారు : మీ చుట్టుప్రక్కల మీ మిత్రుల పేర్లు చెప్పు.

పావని : ప్రతిజ్ఞ, తబసుమ్, మనోజ్ఞ, స్టెల్లా, ధనుష్, పింకీ...



©KTBS Not to be republished

| | | |
|---|---|---|
| మాష్టారు | : | నిజానికి మీ మిత్రులపేర్లకంటే మీపేర్లే బాగున్నాయి. |
| పావని | : | అదెలా మాష్టారూ? |
| మాష్టారు | : | మీ పేర్లు గమనించండి. మీ పేర్ల చివరలో అచ్చు ఉంటుంది. ఇలా అచ్చుతో పదం ముగియటం తెలుగు భాషలో తప్ప మరి ఏ భాషలో కూడా కనిపించదు. అందుకే తెలుగుకు "అజంత భాష" అని పేరు వచ్చింది. |
| అక్షయ్ | : | అందుకే మన భాషను 'ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్' అన్నారా? మాష్టారూ. |
| మాష్టారు | : | ఔను! మీ స్నేహితుల పేర్లతో పోల్చుకున్నప్పుడు మీ పేర్లకు ప్రత్యేకత ఉంది. |
| పావని | : | అదెలా మాష్టారూ? |
| మాష్టారు | : | మీ స్నేహితురాలి పేరు తన్మయి కదా! తన్మయి అంటే తన్మయత్వంతో పరవశించేది అని అర్థం. అలాగే అక్షయ్ అనగా క్షయం (తరగని) లేనివాడు అని అర్థం. |
| ఇంతలో | : | బడి గంట (లాంగ్ బెల్) మ్రోగింది. |
| మాష్టారు | : | సరే వెళ్ళండి. రేపు కలిసినప్పుడు తెలుగు భాష ప్రాముఖ్యాన్ని గురించి మరిన్ని వివరాలు చర్చిద్దాం. |

©KTBS Not to be republished

## అభ్యాసాలు

### I అర్థాలు

అవధి =వేళ, సకలం =అన్నీ, నిండు =పూర్తి, దీవించడం = ఆశీర్వదించడం, ఇంగ్లీషు = ఆంగ్లం, స్వప్నం = కల, మాధుర్యం = తియ్యదనం, విశిష్టత = గొప్పతనం, విపులంగా = వివరంగా, ఎగతాళి = గేలి, పరిహాసం

### II కింది ఖాళీలు సరైన పదాలతో పూరించండి.

1. సకల ____________ రస్తు
2. నిండు నూరేళ్ళు ____________ జీవించమని.
3. భావాలన్నీ చెప్పుకోవడానికి ____________ ఉపయోగిస్తుంటాం.
4. ఎవరెవరి ____________ వారికి గొప్పదమ్మా?
5. శ్రీ కృష్ణ దేవరాయలు దేశ భాషలందు ____________ అని పొగిడాడు.

### III కింది వాటిని జతపరచి రాయండి.

| | 'అ' | 'ఆ' |
|---|---|---|
| 1. | మీకందరికీ | అ ) జయంతి |
| 2. | నిండు నూరేళ్ళు | ఆ ) విజయనగర సామ్రాజ్యాధినేత |
| 3. | అడవి బాపిరాజుగారి | ఇ ) ఒప్పుకోరు |
| 4. | తెలుగులో మాట్లాడితే | ఈ ) శుభోదయం |
| 5. | శ్రీకృష్ణ దేవరాయలు | ఉ ) చల్లగా జీవించమని |
| | | ఊ ) జాతీయవాది |

©KTBS Not to be republished

**IV కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. సహపాఠకులు తన్మయిని ఎలా దీవించారు?
2. మాతృభాష అనగానేమి?
3. పావనీని అక్షయ్ ఎందుకు కొట్టాడు?
4. పేర్ల చివరలో ఏమి ఉంటుంది?
5. అజంత భాష అని తెలుగు భాషకు ఆ పేరెలావచ్చింది?

**V కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. అక్టోబరు 8వ తేది విశిష్టత ఏమిటి?
2. సి. పి. బ్రౌన్ గురించి వివరించండి.
3. తెలుగు భాష విశిష్టత గురించి రాయండి.
4. మాష్టారు మాతృభాష దేనికి ఉపయోగిస్తుంటామని చెప్పారు?
5. మాష్టారు పేర్లలోని ఔన్నత్యాన్ని ఎలా వివరించాడు?

**VI కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

**ఉదా:** ప్రశ్న × జవాబు

1. తీపు ×
2. మిత్రులు ×
3. ముగియటం ×
4. ఉదయం ×
5. స్వదేశం ×

©KTBS Not to be republished

**VII కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. పుట్టినరోజు :
2. ఎగతాళి :
3. దీవించు :
4. పద్యం :
5. చప్పట్లు :

**VIII కింది పదాలు విడదీసి రాయండి.**

**ఉదా:** గ్రంథాలయం = గ్రంథ + ఆలయం

1. విద్యాభివృద్ధి =
2. దీవిస్తారమ్మా =
3. అర్థమేంటి =
4. ఇంకెప్పుడు =
5. భావాలన్నీ =

**IX కింది పదాలను కలిపి రాయండి.**

**ఉదా:** సామ్రాజ్య + అధినేత = సామ్రాజ్యాధినేత

1. తెలుగు + ఏను =
2. వల్లభుడు + ఉండ =
3. తెలుగు + ఒకండ =
4. ఔను + అమ్మా =
5. కలిసిన + అప్పుడు =

©KTBS Not to be republished

**X కింది పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే పదాలు రాయండి.**

**ఉదా:** తండ్రి = జనకుడు, అబ్బ

1. ప్రారంభం = ________ , ________
2. మమకారం = ________ , ________
3. స్వప్నం = ________ , ________
4. అనువాదం = ________ , ________
5. అధినేత = ________ , ________

**XI కింది పదాలకు జంట పదాలు రాయండి.**

**ఉదా:** తల్లిదండ్రులు

1. కష్ట________ 2. అన్న ________
3. స్త్రీ ________ 4. భార్యా ________

**XII విజయనగరము, శ్రీకృష్ణదేవరాయలు అను పదాలనుండి చిన్న పదాలు తయారు చేయండి.**

| రెండు అక్షరాల పదాలు | మూడు అక్షరాల పదాలు | నాలుగు అక్షరాల పదాలు |
|---|---|---|
| 1. ________ | ________ | ________ |
| 2. ________ | ________ | ________ |
| 3. ________ | ________ | ________ |
| 4. ________ | ________ | ________ |
| 5. ________ | ________ | ________ |

©KTBS Not to be republished

**XIII పాఠంలోని ఇంగ్లీషు పదాలను కింది పట్టికలో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| 1. | ______________ | 2. | ______________ |
| 3. | ______________ | 4. | ______________ |
| 5. | ______________ | 6. | ______________ |

**XIV విద్యార్థులకు సూచనలు.**

1. మాతృభాషను ప్రేమించండి. ఇతర భాషలను అభిమానించండి.
2. మాతృభాష గురించి మరికొన్ని వివరాలు సేకరించండి.

**XV. ఉపాధ్యాయులకు సూచనలు.**

1. ఈ పాఠంలోని పాత్రలను విద్యార్థులచేత ప్రదర్శింప జేయండి.
2. తెలుగు భాషకు పరిపుష్టిని కలిగించిన కవుల చిత్రపటాలను విద్యార్థులచేత సేకరింపజేసి, ఆల్బమ్ తయారు చేయించండి.

✾ ✾ ✾

©KTBS
Not to be republished

## పాఠం - 6

# జాతీయ పతాక ఆవిష్కర్త

**మల్లాడి కృష్ణానంద్**

(ఈ పాఠ్యాంశాన్ని మల్లాడి కృష్ణానంద్ రచించిన తెలుగు పెద్దలు గ్రంథంనుండి తీసుకోబడినది).

స్వాతంత్ర్యోద్యమంలో చాలాకాలం మన నాయకులు బ్రిటీష్ దేశ యూనియన్ జాక్ (జెండా) ఎగురవేసేవారు. అది ఏమాత్రం సహేతుకం కాదని వాదిస్తూ, మన దేశానికి ప్రత్యేకంగా జాతీయ జెండా ఉండాలని వాదించి, గాంధీజీ కోరిక మేరకు త్రివర్ణ పతాకాన్ని తెలుగు మహనీయుడైన శ్రీ పింగళి వెంకయ్యగారు రూపొందించారు.

1906లో కలకత్తాలో జరిగిన కాంగ్రెసు మహా సభలలో ఆంగ్లేయుల జెండా ఎగురవేసినప్పుడు, ఆందోళన చెందిన పింగళి వెంకయ్యగారు భారతీయులకు ప్రత్యేక జెండా రూపొందించడం కోసం రవీంద్రనాథ్ ఠాగూర్, బాలగంగాధర తిలక్, దాదాభాయ్ నౌరోజి వంటి నాయకులతో సంప్రదించి ఎన్నో నమూనాలను తయారు చేశారు. తన అనుభవాలన్నింటినీ క్రోఢీకరించి 1916లో A National Flag for India (భారత జాతీయ జెండా) అనే పుస్తకాన్ని రాశాడు.

1921 మార్చి 31న విజయవాడలో జరిగిన అఖిల భారత కాంగ్రెసు కమిటీ సమావేశాలలో గాంధీజీ వెంకయ్యగారిని ప్రత్యేకంగా ఆహ్వానించి, జాతీయ జెండా రూపొందించాల్సిందిగా కోరారు. వెంకయ్యగారు అదే సమావేశంలో కేవలం మూడు గంటల వ్యవధిలో ఎరుపు, తెలుపు, ఆకుపచ్చ రంగులతో జెండాను రూపొందించి, గాంధీజీకి అందించాడు. ఆ జెండాకు ఎంతో ప్రచారం లభించింది. ప్రజలందరూ ఎంతో భక్తి భావంతో జెండాలను ఎగురవేసి, ఆంగ్లేయుల ఆగ్రహావేశాలకు గురియై

©KTBS Not to be republished

ఎన్నో కష్టాలు, నిర్బంధ కారాగార శిక్షలు, లాఠీచార్జీలకు గురయ్యారు. ''ఝండా ఊంఛా రహే హమారా'' అని నినాదాలు చేస్తూ ఆంగ్లేయుల నిషేధాజ్ఞలను లెక్కచేయకుండా, జెండా సత్యాగ్రహ ఉద్యమాలు నిర్వహించారు.



కొద్దిరోజుల తరువాత జెండా రంగులకు సంబంధించిన కొన్ని వాగ్వివాదాలు చెలరేగాయి. ఎరుపు, తెలుపు, ఆకుపచ్చ రంగులు హిందూ, క్రైస్తవ, ముస్లిం మతాలకు ప్రతీకలుగా భావించడంతో, నలుపు రంగు సిక్కు మతస్థులకు కావాలని ఆందోళన చేశారు. అయితే కేసరి, తెలుపు, ఆకుపచ్చ రంగులతో జెండాను ప్రతిపాదించడంతో ఈ సమస్య తొలగిపోయింది. కేసరి రంగు ధైర్య సాహసాలకు, తెలుపు శాంతి సత్యాలకు, ఆకుపచ్చ విశ్వాసం, శౌర్యాలకు ప్రతీకలుగా పేర్కొన్నారు. జెండా మధ్య తెలుపు రంగులో 'రాట్నం' వెలసింది. ఆ విధంగా శ్రీ పింగళి

© KTBS Not to be republished

వెంకయ్యగారు రూపొందించిన జెండా స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుంది. అలాగే అందరి ప్రశంసలు అందుకుంది.

అయితే, స్వాతంత్ర్యానంతరం రాజ్యాంగ సభలో జాతీయ జెండా ప్రవేశ పెట్టినప్పుడు త్రివర్ణ పతాకంలోని రాట్నం గుర్తుకు బదులుగా, సారనాథ్ స్థూపంలోని అశోకుని ధర్మచక్రం ఉండాలని సూచించారు. ఈ విధంగా భారతీయులకంటూ ప్రత్యేక జెండా ఉండాలన్న శ్రీ వెంకయ్యగారి కోరిక మేరకు మువ్వన్నెల త్రివర్ణపతాకం మనందరికీ లభించింది. వెంకయ్యగారు జాతీయ జెండా రూపొందించడంలోనే కాక, స్వాతంత్ర్య పోరాటం తొలి దినాలైన 1906 నుండి స్వాతంత్ర్యం లభించే దాకా ఎన్నో ఉద్యమాలు, ఆందోళనలలో పాల్గొని నిస్వార్థంగా తన సేవలు అందిస్తూ, ఎన్నో కష్టాలు అనుభవించారు.

పింగళి వెంకయ్యగారు 1876 ఆగష్టు 2వ తేదీన, కృష్ణాజిల్లా దివి తాలూకాలోని భట్ల పెనుమర్రు గ్రామంలో జన్మించారు. వీరి తండ్రి శ్రీ హనుమంతరాయుడు యార్లగడ్డ గ్రామ కరణంగా ఉండేవారు. ప్రాథమిక, ఉన్నత విద్యలు కృష్ణా జిల్లాలో పూర్తిచేసి, సైన్యంలో చేరాలన్న కోరికతో తన 19వ ఏట దక్షిణాఫ్రికా వెళ్ళారు. అక్కడే గాంధీజీతో పరిచయం అయింది. ఆ తరువాత కొద్ది కాలానికే స్వదేశం తిరిగివచ్చి, మద్రాసులో ప్లేగు వ్యాధి నిరోధక ఇన్‌స్పెక్టర్ శిక్షణ పొంది, బళ్ళారిలో ప్లేగు వ్యాధి నిరోధక అధికారిగా ఉద్యోగంలో చేరారు. తరువాత ఉన్నత చదువు చదవాలన్న తృష్ణతో రాజకీయ అర్థశాస్త్ర అధ్యయనం కోసం కొలంబో విశ్వవిద్యాలయానికి వెళ్ళారు. ఆ పిదప జపనీస్, సంస్కృతం, ఉర్దూ భాషలు అనర్గళంగా మాట్లాడటం నేర్చుకున్నారు.

వెంకయ్యగారు వ్యవసాయ రంగంలో విశేష పరిశోధనలు చేసి, సన్నని నూలును అందించే కొత్త ప్రత్తి వంగడాలను రూపొందించారు.

©KTBS Not to be republished

వ్యవసాయ రంగంపై తన అనుభవాలతో పుస్తక రచన కూడా చేసి, మరెన్నో కొత్త వంగడాలను రూపొందించారు. అందుకు గుర్తింపుగా ఆయనను లండన్‌లోని అగ్రికల్చరల్ సొసైటీ (వ్యవసాయ సంఘం) సభ్యత్వాన్నిచ్చి గౌరవించింది. 1911-1919 మధ్యకాలంలో మచిలీపట్నం ఆంధ్ర జాతీయ కళాశాలలో వ్యవసాయ శాఖ అధ్యాపకుడిగా పనిచేస్తూ, కళాశాల ఆవరణాన్నే ఒక వ్యవసాయ క్షేత్రంగా తీర్చిదిద్దారు. వీరు ఖనిజ శాస్త్రంలో కూడా అపారమైన జ్ఞానాన్ని సంపాదించి, దేశంలో ఏ రాష్ట్రంలో ఏయే ప్రాంతాలలో ఎటువంటి ఖనిజం లభిస్తుందోనన్న విషయంలో విశేష పరిశోధనలు చేశారు.

పింగళి వెంకయ్యగారు వృద్ధ్యాప్య వయస్సులో తన చివరి కోర్కెగా, ఆయన మృతదేహంపై జాతీయ జెండాను కప్పి, స్మశాన వాటికలో దగ్గర్లోని చెట్టుకు కట్టాల్సిందిగా కోరారు. భారతమాత కోసం తన సర్వస్వం త్యాగం చేసిన మహా మనిషి శ్రీ పింగళి వెంకయ్యగారు 1963 జులై 6వ తేదీన పరమపదించారు.

## జాతీయ పతాకం నియమాలు

జాతీయ పతాకం విషయంలో ఎవరికి తోచినట్లు వారు ఉపయోగించకుండా బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్సు వారు కొన్ని నియమాలను సూచించారు. అవి జాతీయ జెండా కొలతలు $21^{1}\times14^{1}$, $12^{1}\times8^{1}$, $6^{1}\times4^{1}$, $3^{1}\times2^{1}$, $9^{1}\times6^{1}$ సైజులలో మాత్రమే ఉండాలని, జెండా మధ్య భాగంలో ధర్మచక్రం నేవీబ్లూ రంగులో మాత్రమే ఉండాలని, ధర్మచక్రంలో 24 గీతలు ఉండాలని సూచించారు.

జాతీయ జెండా అలంకరణ కోసం వాడరాదనీ, ఎగురవేసేటప్పుడు ఎట్టి పరిస్థితులలో కూడా నేలను తాకరాదని పేర్కొన్నారు.

©KTBS Not to be republished

జెండా ఎగురవేసేటప్పుడు వేగంగా, కిందకుదించేటప్పుడు మెల్లగాదించాలి. కాషాయం రంగు అగ్రభాగాన ఉండాలి. సూర్యోదయా నంతరం మాత్రమే పతాకం ఎగుర వేయాలి. అలాగే సూర్యాస్తమయం కాగానే జెండాను దించాలి. ప్రముఖ నాయకులు, పెద్దలు మరణించిన సందర్భాలలో సంతాప సూచకంగా జాతీయ పతాకాన్ని అవతనం చేయాలి.

## అభ్యాసాలు

**I అర్థాలు**

ఉద్యమం=సమరం, ఆందోళన=నిరసన, నిస్వార్థంగా = స్వార్థంలేకుండా, తృష్ణ=కోరిక, ఆశ, త్రివర్ణం=మూడు రంగులు, వంగడం=వంశము, ప్రశంస=పొగడటం.

**II కింది ఖాళీలను సరియైన పదాలతో పూరించండి.**

1. ఎంతో భక్తి భావంతో ______________ ఎగురవేశారు.
2. అక్కడే ______________ తో పరిచయం అయింది.
3. కళాశాల ఆవరణాన్నే ఒక ______________ తీర్చిదిద్దాడు.
4. వెంకయ్యగారు ______________ తేదీన పరమపదించారు.
5. ధర్మచక్రంలో ______________ గీతలు ఉండాలని సూచించారు.

©KTBS Not to be republished

**III కింది వాటిని జతపరచి రాయండి.**

| అ | ఆ |
|---|---|
| 1. 1906 | అ. అఖిల భారత కాంగ్రెసు కమిటి |
| 2. 1916 | ఆ. వెంకయ్యగారి మరణం |
| 3. 1921 | ఇ. వెంకయ్యగారి జననం |
| 4. 1876 | ఈ. కాంగ్రెసు మహా సభలు |
| 5. 1963 | ఉ. స్వాతంత్ర్య దినోత్సవం |
| | ఊ. భారత జాతీయ జెండా |

**IV కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. వెంకయ్యగారు ఎవరిని సంప్రదించి జెండా నమూనాను రూపొందించారు?
2. వెంకయ్యగారిని ఏ సమావేశాలలో ప్రత్యేకంగా ఆహ్వానించారు?
3. వెంకయ్యగారు ఏఏ భాషలు అనర్గళంగా మాట్లాడగలరు?
4. జెండాలోని మూడు రంగులు దేనికి ప్రతీకలు?
5. వెంకయ్యగారు ఎక్కడ జన్మించారు?

**V కింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. జెండా సమస్య ఎలా తొలగిపోయింది?
2. వెంకయ్యగారి విద్యాభ్యాసం గురించి రాయండి.
3. ఉద్యమాలు ఎలా నిర్వహించారు?
4. వెంకయ్యగారి పరిశోధనల గురించి రాయండి.
5. జెండా కొలతల గురించి రాయండి.

©KTBS Not to be republished

**VI కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

**ఉదా:** కష్టాలు × సుఖాలు

1. కొద్ది ×
2. ప్రశంసించడం ×
3. స్వదేశం ×
4. నిరోధకం ×
5. నిస్వార్థం ×

**VII కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. అనర్గళంగా :
2. చాలాకాలం :
3. సమావేశం :
4. ప్రచారం :
5. శిక్ష :

**VIII కింది పదాలను విడదీసి రాయండి**

**ఉదా**: స్వాతంత్ర్యోద్యమం = స్వాతంత్ర్య + ఉద్యమం

1. స్వాతంత్ర్యా నంతరం =
2. ఆగ్రహావేశాలు =
3. నిషేధాజ్ఞలు =
4. వాగ్వివాదం =
5. దక్షిణాఫ్రికా =

©KTBS Not to be republished

**IX కింది పదాలకు సమానమైన అర్థాన్నిచ్చే పదాలు రాయండి.**

**ఉదా:** నినాదం = ధ్వని, మ్రోత

1. శౌర్యం =
2. ఆందోళన =
3. జ్ఞానం =
4. ధైర్యం =
5. గుర్తు =

**X కింది పదాలకు జంట పదాలు రాయండి.**

**ఉదా:** భక్తిభావం

1. శాంతి __________
2. ధైర్య __________
3. ధర్మా __________
4. సూర్య __________

**XI కింది పదాలను అకారాది క్రమంలో రాయండి.**

| | | | |
|---|---|---|---|
| సంస్కర్త | పౌరుషం | తత్వవేత్త | ఉద్వేగం |
| నాయకత్వం | ప్రతిభ | ఉద్యమం | ప్రమాణం |
| ఘట్టం | ఆదరణ | వితంతువు | బహిష్కరణ |

__________ __________ __________ __________

__________ __________ __________ __________

__________ __________ __________ __________

©KTBS Not to be republished

**XII** **కింది పట్టికలో కొందరి స్వాతంత్ర్య సమర యోధుల పేర్లు దాగి ఉన్నాయి. వాటిని కనుగొని, కింద రాయండి.**

| | | | | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| లా | గు | బె | దా | రా | మం | రా | ఝా | న్సీ | ల | క్ష్మి | భా | యి |
| లా | రు | జ | దా | జా | గ | ణి | ర | వీం | ధ్ర | నా | థ్ | ప |
| ల | గో | వా | భా | వ్ | లో | చె | ర్ | గూ | టా | ధ్ | టే | లు |
| జ | విం | డ | య్ | త | పాం | న్న | క | జు | కం | ద్ | ప | ప్రూ |
| ప | ద | గో | నౌ | న్న | డే | మ్మ | రా | గొ | ల | సా | య్ | నె |
| తి | సిం | పా | రో | యి | జు | మ | ము | తి | ద్ | ప్ర | భా | ల్ |
| రా | గ్ | ల్ | జి | భ | రా | మ్ | ర | ర | వి | ద్ర | ల్ల | లా |
| య్ | రం | రె | రె | తా | త | ధ | బా | బూ | రా | జేం | వ | ర్ |
| గా | ర | డి | సీ | మ | గా | ప్ర | కౌ | శం | ప | ధీ | ర్ | హ |
| ద | యా | రి | త | గం | ధ | కం | ఇం | ది | రా | గాం | ర్ధా | వ |
| వ్ | ల్లూ | ర్ల | ల | సిం | త్ | గ | భ | మ | హా | త్మా | స | జ |
| అ | ల | బా | లు | గ్ | రా | మ్ | య్యు | క | వెం | లి | గ | పిం |

## XIII విద్యార్థులకు సూచనలు

1. మీ పాఠశాల గ్రంథాలయంలో స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు క్రమం తప్పకుండా చదవండి.
2. స్వాతంత్ర్య సమర వీరుల చిత్రాలు సేకరించి, ఆల్బమ్ తయారు చేయండి.

## XIV ఉపాధ్యాయులకు సూచనలు

1. విద్యార్థులకు జెండా నియమాలు తెలియ జేయండి.
2. స్వాతంత్ర్య సమర యోధుల గురించి కార్యయోజనం తయారు చేయించండి.

✽ ✽ ✽

©KTBS Not to be republished

# పాఠం - 7

## గబ్బిలము

**- గుఱ్రం జాషువా**

**కవి పరిచయం:**

శ్రీ గుర్రం జాషువా బహు విస్తృతంగా ఖండ కావ్యాలను రచించి, 'నవయుగ చక్రవర్తి' అని పేరు పొందారు. వీరి కావ్యాలలో పిరదౌసి, గబ్బిలం, స్వప్నకథ, నేతాజి, కాందిశీకుడు, ముంతాజ్ మహల్, ప్రసిద్ధ-మైనవి. ఇవికాక శిశువు, మాతృప్రేమ, భూకంపం, అఖండగౌతమి లోకబాంధవుడు వంటి ఖండికలు వందకు పైబడి ఉన్నాయి. వీరు స్వయంకృషితో అననుకూల వాతావరణం ఎదుర్కొంటూ ముందుకుసాగి, సాహితీ సుక్షేత్రమున బంగారాన్ని పండించినారు. కేంద్రసాహిత్య అకాడమి వీరి 'క్రీస్తుచరిత్ర' కావ్యానికి అవార్డు బహూకరించింది. కొంతకాలం వీరు ఆంధ్రప్రదేశ్ శాసనమండలి సభ్యులుగా ఉన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం వీరికి ''కళాప్రపూర్ణ'' బిరుదును ఇచ్చింది. ''పద్మభూషణ'' బిరుదుయిచ్చి కేంద్ర ప్రభుత్వం సత్కరించింది. జాషువా సుకవి కులమతాల పంజరాలలో కట్టు పడని విశ్వమానవుడు.

1. చిక్కిన కానుచేదనివి జెందు నమాయకుడెల్ల కష్టముల్
   బొక్కడు బువ్వతో మరచిపోవు క్షుధానల దగ్ధమూర్తి
   నల్దక్కులు గల్గు లోకమున దిక్కరియున్న యరుంధతీ సుతుం
   డొక్కడు జన్మమెత్తి భరతోర్వరకుం గడగొట్టు బిడ్డడై.

2. పూపవయస్సులో వలసపోయిన చక్కని తెలుగుకైతకున్
   బ్రాపక మిచ్చినట్టి రఘునాథ నృపాలకుడేలి యున్నతం
   జాపురి మండలంబునకు జక్కగ దక్షిణ భాగ భూములన్
   గాపురముండె నప్పరమ గర్భదరిద్రుడు నీతిమంతుడై.

© KTBS Not to be republished

3. ముప్పు ఘటించి వీనికులమున్ గలిమిన్ గబళించి దేహమున్
బిప్పి యొనర్చు నీభరత వీరుని పాదము కందకుండగా
జెప్పులు గుట్టి జీవనం సేయునుగాని నిరాకరింపలే
దెప్పుడు నప్పువడ్డది సుమా భరతావని వీనిసేవకున్.

4. ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించు గాని
దుఃఖిడమతులైన పేదల ఫకీరుల శూన్యములైన పాత్రలన్
మెతుకు విదల్ప దీ భరతమేదిని ముప్పది మూడు కోట్లదే
వత లెగవడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులాఱునే.

5. ఒగ సంసారముదిద్దు కొంచుగర మత్యుచ్ఛస్థితిం దూగుచుం
బగలెల్లన్ ముని వృత్తినుండి మను కంపన్ శర్వరీ వేళలన్
వగలందూలు దరిద్రమూర్తుల సమాశ్వాసింప నేతించితే
ఖగసన్యాసిని! వర్షారాల వకళంకంబైన మర్యాదకున్.

సూక్తి: ఆత్మ విశ్వాసం అద్భుతమైన ప్రేరణను ఇస్తుంది.

## అభ్యాసాలు

### I సారాంశాలు

1. చేతికి చిక్కిన కాసుచేత (అతి తక్కువ సంపాదనతో) తృప్తి పొందెడి అమాయకుడు పిడికెడు మెతుకులతో కష్టములన్నింటిని మరచిపోయెను. ఆకలిబాధా పీడితుడు నాలుగుదిక్కులకు దిక్కని భావించే అరుంధతీ కులంలో పుట్టినవాడు భారతదేశంలో కట్టకడపటిగా భావించే కులంలో ఒక్కడు పుట్టాడు.

2. అతి చిన్న వయస్సులోనే వలసపోయిన చక్కటి తెలుగు కవిత్వానికి ఆశ్రయమిచ్చిన రఘునాథనాయకుడు పరిపాలించిన తంజావూరికి దక్షిణదిక్కులో పుట్టుకతో దరిద్రుడైన వాడు నీతిమంతుడై నివసించు చుండెను.

©KTBS Not to be republished

3. సమాజం తనకు ఆపదను ఘటించి తన కులాన్ని సంపదని కబళించి తన దేహాన్ని బలహీనపరచినట్టి వారి పాదాలు కందిపోకుండా చెప్పులుకుట్టి జీవించెను. గానీ ఆ వృత్తిని అతడు ఎన్నడూ నిరాకరించలేదు. అటువంటి వాని సేవకు ఈ భారతదేశం రుణపడింది.

4. భారత దేశ వాసులు బొమ్మల పెండ్లి చేయుటకు వేలకొలది రూపాయలు ఖర్చు చేయుదురు గాని పేదల, ఫకీరుల ఖాళీపాత్రలలో మెతుకు విదల్పరు (రాల్చరు). 33 కోట్ల దేవతలు వున్న ఈ దేశంలో దరిద్రుల ఆకలి బాధలు తీరుతాయా?

5. ఒద్దికగా సంసారం దిద్దుకొంటూ ఉత్తమ స్థితిలో పగలెల్లా మునివృత్తిలో ఉండి రాత్రివేళల దయతో దుఃఖితులైన దరిద్రులను ఓదార్చడానికి వచ్చిన ఓ గబ్బిలమా నువ్వు మచ్చలేని మర్యాదకు అర్హురాలివి.

**II కొత్తపదాలు**

| | |
|---|---|
| బొక్కడు | శర్వరీ |
| క్షుధానం | భరతోర్వరకుండ |
| దిక్కరి | పూవవయస్సు |
| అరుంధతీ | గర్భదరిద్రుడు |
| ప్రతిమల | ముప్పది మూడు కోట్లు |
| ఫకీరులు | మత్యుచ్ఛస్థితి |
| ఒగి సంసారం | సమాశ్వాసింప |

©KTBS Not to be republished

## III అర్థాలు

బొక్కెడు=ఎక్కువ, బువ్వ=అన్నం, పూపవయస్సు =అతి చిన్న వయసన్న, వలస=ఒక చోటు నుంచి మరొక చోటుకి పోవుట, ముప్పు =ఆపద, కబళించి=ఆక్రమించి, విదల్పరు=రాల్చరు, అత్యుచ్చస్థితి=ఉత్తమస్థితి, వివాహం=పెండ్లి, ప్రతిమ=బొమ్మ.

## IV కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.

**మాదిరి:** కింద × పైన

1. ఎక్కువ ×
2. చిన్న ×
3. పోవుట ×
4. శుభం ×
5. ముప్పు ×
6. దుఃఖం ×
7. పుట్టుట ×
8. పేద ×

## V కింది పర్యాయపదాలు తెలుసుకోండి.

1. బొక్కెడు = ఎక్కువ - చాలా - అధికం
2. ప్రతిమ = బొమ్మ - విగ్రహం - శిల్పం
3. పెండ్లి = వివాహం - కళ్యాణం.

©KTBS Not to be republished

4. బువ్వ = అన్నం, భోజనం, ఆహారం

5. కబళించి = మింగుట, ఆక్రమించుట

6. పూపవయస్సు = చిన్నవయస్సు, లేతవయస్సు

7. వలస = ప్రాంతమార్పిడి, ఒకచోటు నుంచి మరొక చోటుకి వెళ్లడం.

**VI కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. బువ్వ :
2. కబళించి :
3. వలస :
4. బొక్కెడు :
5. ముప్పు :
6. పూపవయస్సు :

**VII గుంపుకు చెందని పదం గుర్తించండి.**

1. పూపవయస్సు, యుక్తవయస్సు, యవ్వనం, తపస్సు
2. ముప్పు, భయం, క్రోధం, విరోధం
3. గబ్బిలం, పావురం, చిలుక, ఏనుగు
4. అమ్మ, తల్లి, మాత, బొమ్మ
5. వివాహం, వరుడు, కళ్యాణం, పెండ్లి
6. శిల్పం, విగ్రహం, నాణ్యం, బొమ్మ

©KTBS Not to be republished

7. వలస, ప్రాంతమార్పడి, ఒకచోటునుంచి మరొకచోటుకి, నిలకడగా

8. భయం, కోపం, శాంతి, ఆగ్రహం

**VIII కింది ఖాళీలను పూరించండి.**

1. బొక్కెడు ______________ తో మరచిపోవు క్షుధానలదగ్ధ మూర్తి.
2. పూప వయస్సు లో __________ న చక్కని తెలుగుకైతకున్.
3. రఘునాథనాయకుడు పరిపాలించిన ఊరు ______________ లో ఉంది.
4. ప్రతిమల పెండ్లి సేయుటకు __________ ఖర్చు చేయును.
5. ఒగి సంసారం దిద్దు కొంచుగర __________ దూగుచుండెను.
6. గబ్బిలం అను పాఠాన్ని రచించిన కవి ______________
7. జాషువ రాసిన కావ్యానికి ______________ అవార్డు బహుకరించింది.
8. జాషువగారికి ______________ మరొక పేరు ఉంది.

**IX కింది ప్రశ్నలకు రెండు, మూడు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. రఘునాథనాయకుడు, పరిపాలించిన ఊరు ఏది? అది ఏ దిక్కులో ఉంది?
2. భారతదేశం ఎటువంటి సేవకు రుణపడింది?
3. గుర్రం జాషువ బిరుదు ఏమి?
4. జాషువ రాసిన రెండు కావ్యాలు తెలపండి?

©KTBS Not to be republished

5. జాషువాకి కేంద్ర ప్రభుత్వం వారు ఏ అవార్డు బహూకరించారు?

6. తంజావూరి మండల ప్రశస్తి తెలపండి?

7. హరిజనుల అమాయకత్వం ఎట్టిది?

**X కింది ప్రశ్నకు మూడు నాలుగు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. గుర్రం జాషువా గురించి వివరంగా రాయండి?

**XI కింది పద్యాలను పాదభంగం లేకుండా రాయండి.**

1. పూప వయస్సులో వలసపోయిన ......................................

.....................................................................

.....................................................................

...................................................... నీతి మంతుడై.

2. ప్రతిమల పెండ్లి సేయుటకు ........................................

.....................................................................

.....................................................................

........................................ భాగ్య విహీనుల క్షుత్తులారునే.

**XII కింది వాక్యాల సోపానాల్ని తయారు చేయండి.**

**మాదరి :** మందార పుష్పం

పుష్పం వాసన

వాసన తైలం

తైలపు పెట్టె

పెట్టెలో బంగారు నగలు

©KTBS Not to be republished

1. తోలుబొమ్మలాట ____________________

____________________

____________________

____________________

2. పూపవయస్సు ____________________

____________________

____________________

____________________

**XIII కింది ఆధారాలతో గళ్ళను పూరించండి.**

| | | | |
|---|---|---|---|
| | తె | | |
| | లు | | |
| | గు | | |
| | భా | | |
| | ర | | |
| | తి | | |

**అడ్డం :**

1. పాల రంగు
2. రుచిని తెలిపే అవయవం
3. నెహ్రూకు ఇష్టమైన పుష్పం
4. 'మిషను' తెలుగులో
5. కవి త్రయంలో ఒక్కరు.

**XIV ఉపాధ్యాయులకు సూచనలు.**

1. పై పద్యాలను విద్యార్థులకు లయబద్ధంగా చదివి వినిపించాలి. విద్యార్థులుతో కూడా చదివించాలి.
2. గుర్రం జాషువా రాసిన మరికొన్ని పద్యాలు విద్యార్థులకు తెలియ జేయాలి.

సూక్తి : అందం నడివడికలో ఉంటుంది, కాని ఆడంబరాలలో కాదు.

©KTBS
Not to be republished

# పాఠం - 8

## సాహస బాలలు

**- ఇడమకంటి లక్ష్మిరెడ్డి**

సాహస బాలలు అను పాఠ్యాంశం సాహస బాలలు అను గ్రంథంనుండి గ్రహింపబడినది దాని రచయిత శ్రీ ఇడమకంటి లక్ష్మిరెడ్డిగారు ప్రకాశం జిల్లా తాళ్లూరులో జన్మించారు. తల్లి ఆది లక్ష్మమ్మ తండ్రి పెద్దారెడ్డి. చిన్ననాటినుండి వీరికి పేదసాదలన్న, దేశమన్న ముఖ్యంగా మాతృభాష పై అభిమానం, గౌరవం ఎక్కువ. బెంగళూరులో బ్రౌన్ సేవా సమితి అను సంస్థను స్థాపించి. తెలుగు-కన్నడ భాషలకు అపారమైన సేవలు చేస్తూ, తెలుగు మాతృభాషను పోషిస్తున్నారు. వీరి తాతగారు కీర్తి శేషులు ఇడమకంటి బ్రహ్మారెడ్డి స్వాతంత్ర్య సమర యోధుడు. వీరు బళ్ళారి జైలులో మూడు నెలలు బ్రిటిషువారిచే బందింపబడి, కారాగార వాసం చేశాడు.

''పిల్లలూ! అందరూ సిద్ధంగా ఉన్నారా?


రమేష్ అందరూ గుర్తింపుకార్డులు తెచ్చుకున్నారా, ఏరా పిల్లలూ, తినుబండారాలు, మందులు అన్ని దగ్గర పెట్టుకున్నారా! లక్ష్మీ! పిల్లలందరూ బస్సు ఎక్కారా ఒక్కసారి లెక్కించమ్మా!'' అని మాష్టారు చెప్పారు. మాన్వి ఊరులో శ్రీ సత్యసాయి విద్యామందిర్‌లో చదువుతున్న పిల్లలు ఆ రోజు దసరా సెలవుల సందర్భంగా విజ్ఞాన విహారయాత్రకు బయలుదేరుతున్నారు. సత్యం మాష్టారు పిల్లలకు హెచ్చరికలు జారీ చేస్తున్నారు. చారిత్రాత్మక ప్రదేశాలు,విజయాపురం, శివమొగ్గ, మంగళూరు, హాసన్, బెంగళూరు వంటి ప్రదేశాలు చూడదలచారు. విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి విహారయాత్రకు బయలు దేరారు. బస్సు బయలు దేరింది. వారు రాత్రంతా ప్రయాణించి తెల్లవారు జామున 5 గంటల సమయంలో ముఖప్రక్షాళనకై ధర్మస్థళ ఘాట్



©KTBS Not to be republished

రోడ్డులో నేత్రావతి నది ప్రక్కన బస్సు నిలిపారు. పిల్లలందరూ దిగి, వారి వారి కార్యక్రమాలలో వున్నారు. వీరి వెనుకనే కలబురగి నుండి మరో విహారయాత్ర బస్సు వచ్చి నిలిచింది. ఆ పిల్లలూ కిందికి దిగారు. అంతలో పిల్లలందరూ పెద్దగా ''రక్షించండి రక్షించండి'' అంటూ కేకలు వేస్తున్నారు. ఆ నదిలో ముఖ ప్రక్షాళన కోసం దిగిన ముగ్గురు పిల్లలు నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్నారు. అంతలో సత్యసాయి విద్యామందిర్ విద్యార్థులైన రమేష్, అబ్రహాంలు ప్రవాహంలోనికి దూకి కొట్టుకుపోతున్న ఆ ముగ్గురు పిల్లలను ప్రాణాలకు తెగించి రక్షించి, ఒడ్డుకు తీసుకువచ్చారు. వీరి సాహసానికి ధర్మస్థల ధర్మకర్త రమేష్, అబ్రహాంలను అభినందించారు.

ఈ సంఘటన తరువాత అనేక ప్రదేశాలు సందర్శిస్తూ రాత్రికి మంగుళూరు చేరుకొని, అక్కడ ప్రభుత్వ విడిదిలో బస చేసారు.



అర్ధరాత్రి ఆడ పిల్లలు వున్న గదిలో పెద్దగా గొడవలు వినిపించాయి. నలుగురు దొంగలు వారి గదిలో చొరబడి చిన్నవయసున్న పిల్లలను అపహరించటానికి ప్రయత్నిస్తున్నారు. ముంతాజ్ 10వ తరగతి చదువుతూ ఉంది. ఆమె ఎంతో ధైర్యంతో దొంగలమీద తిరగబడి దుడ్డు కర్రతో వాళ్ళను చితకబాదింది. పిల్లలు మాష్టారు కలసి దొంగలను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ముంతాజ్‌ను జిల్లా కలెక్టరు తన కార్యాలయానికి పిలిపించుకొని అభినందించారు.

ఆ తరువాత ఒక రోజు విద్యార్థినీ విద్యార్థులందరూ ఉపాధ్యాయులతో కలసి షాపింగ్‌కు నగరంలోనికి వెళ్ళారు. ఆ ప్రాంతం బాగా రద్దీగా ఉంది. ఇంతలో ఓ ముసలావిడ పెద్దగా అరుస్తూ చప్పట్లు కొడుతూ ఉంది.

©KTBS Not to be republished

విద్యార్థులందరూ ఆవైపు చూశారు. ఓ రెండంతస్థుల షాపింగ్‌మాల్ పిట్టగోడ మీద ఓ ఐదేళ్ళ అబ్బాయి ఉన్నాడు. అందరూ పడిపోతావు అంటూ బిగ్గరగా అరుస్తున్నారు. ఏవిధంగా రక్షించాలన్నది ఎవ్వరికి అర్థంకాలేదు. ఏ క్షణంలోనైనా పడిపోవచ్చు. సత్యం మాష్టారుతో వస్తున్న మల్లన్న బిల్డింగ్ పక్కనే ఎత్తుగావున్న కొబ్బరి చెట్టుపైకి గబ, గబా



ఎగబ్రాకాడు. చిటారుకు వెళ్ళిన మల్లన్న ఒక్క దూకులో పిట్టగోడను పట్టుకొని బిల్డింగ్ మీదకు వెళ్లి ఇంకో అడుగు ముందుకు వేసి కిందకు పడిపోబోయే ఆ చిన్నారిని రక్షిస్తాడు. అందరూ తేరుకొని గుండెలనిండా ఊపిరి పీల్చుకుంటారు. ఆ షాపింగ్ మాల్‌లో ఓ సినిమా షూటింగ్ జరుగుతూ వున్నది. ఆ సందడిలో తమ పిల్లవాడిని తల్లిదండ్రులు పోగొట్టుకున్నారు. ఆ చిన్నారిని రక్షించిన మల్లన్నను ఆ సినిమా హీరో అభినందించి నీవే నిజమైన హీరో అని ఆశీర్వదిస్తాడు. తిరుగు ప్రయాణంలో పిల్లలంతా బెంగళూరు చేరుకున్నారు. తిరిగి-తిరిగి ముత్తా అనే విద్యార్థికి చలి, జ్వరం వచ్చింది. ముత్తాను శాంతా మేడం ఆసుపత్రికి తీసుకు వెళ్తుంది. ముత్తాను టేబుల్‌మీద పడుకోబెట్టి ఆరోగ్యం పరీక్షిస్తున్న సమయంలో ముత్తా రిసెప్షన్‌లో కూర్చుని వున్నపుడు ఇద్దరు వ్యక్తులు నల్లటి బట్టలు ధరించి ఓ రెండు నల్లటి బ్యాగులు ఆసుపత్రి ప్రక్కనే వున్న చెత్తకుండీలో పడవేసిన దృశ్యం కళ్ళముందు మెదలుతుంది. అంటే ఒక్క సారిగా ముత్తా టేబుల్ మీదనుండి ఎగిరిదూకి బయటకు పరుగెడతాడు. డాక్టరు శాంతా మేడం ఇద్దరూ ఆశ్చర్యానికి లోనవుతారు. వెంటనే ముత్తా వెనుకనే వెళతారు. అక్కడ వున్న వారందరికీ ఇవి బాంబులు కావచ్చు అని తెలుపుతారు. వెంటనే పోలీసులకు కబురు అందించమని ముత్తా చెబుతాడు. పోలీసువారు, బాంబుస్క్వాడు వచ్చి అవి బాంబులే అని నిర్ధారించారు. ఆ వీధిలోవున్న వారి ప్రాణాలు కాపాడినందుకు ముత్తాను అభినందనలతో

© KTBS
Not to be republished

ముంచెత్తుతారు. విహారయాత్ర నుండి తమ ఊరు మాన్వికి తిరిగి వస్తారు. విషయం తెలుసుకొని ఊరి ప్రజలు పూలమాలలతో వీరందరిని ఊరంతా ఊరేగిస్తారు. వీరి సాహసాలను "ఇండియన్ కౌన్సిల్ ఫర్ చైల్డ్ వెల్ఫేర్‌కు" ప్రధానోపాధ్యాయులు సిఫార్సు చేశారు. వెల్ఫేర్ నుండి ఈ బాలలు "సాహస బాలలు" అవార్డుకు ఎంపికైనట్లు ఉత్తరం వస్తుంది. ఈ కబురు పిల్లలకు అంతులేని ఆనందాన్ని ఇస్తుంది.

1957 నుండి ఈ సాహస బాలల అవార్డును కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నది. ఇప్పటి వరకు దాదాపు 800 మంది విద్యార్థినీ విద్యార్థులు ఈ అవార్డులు అందుకున్నారు. వీరిలో దాదాపు 560 మంది బాలురైతే సుమారు 232 మంది బాలికలు వున్నారు. దేశం నలుమూలల నుండి సాహస బాలలందరూ ప్రధానమంత్రి, ఇతర ప్రముఖులతో కలసి ఢిల్లీలో జరిగే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన రిపబ్లిక్ డే పేరేడ్‌లో ప్రత్యేకంగా పాల్గొంటారు.

శ్రీ సత్యసాయి విద్యామందిర్ స్కూలు నుండి రమేష్, అబ్రహాం, ముంతాజ్, మల్లన్న, ముత్తాలు అవార్డులు తీసుకొని గ్రామానికి వస్తారు. రాష్ట్రముఖ్యమంత్రి, శిశుసంక్షేమ శాఖామంత్రి ఈ ఐదుగురు బాల బాలికలను ప్రత్యేకంగా సన్మానించి, నవంబర్ 14న బాలల దినోత్సవం నాడు హోయశల, చెన్నమ్మ అవార్డులను అందచేస్తామని ప్రకటించారు. "చూశారా! బాలలు, ఇతరులు ఆ పదలో ఉన్నప్పుడు సమయస్ఫూర్తితో ధైర్యంతో ఎందరో జీవితాలను కాపాడిన చిరంజీవులకు మనం మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతున్నాం. నేటి బాలలే రేపటి పౌరులని ప్రతీ బాలుడు, బాలిక వారిని చూసి స్ఫూర్తిని పొందాలని మీరంతా భావితరానికి నిర్దేశకులై, దేశ సేవకులై, ప్రగతి పథంలో పయనిస్తారని ఆశిస్తున్నాను.సాహస బాలలు మీకు జిందాబాద్."

©KTBS Not to be republished

## అభ్యాసాలు

**I కొత్త పదాలు**

ముఖప్రక్షాళన, కార్యక్రమము, షాపింగ్‌మాల్, ఆశీర్వదించుట, సమయస్ఫూర్తి

**II అర్థాలు**

సాహసం=చొరవ, తెగువ, ప్రశంస=పొగడడం, మెచ్చుకోవడం రక్షించుట=కాపాడుట, ఎగబ్రాకుట=పైకి ఎక్కుట, ఆశీర్వదించుట = దీవించుట, స్ఫూర్తి=ప్రేరణ, ఆనందం=సంతోషం.

**III కింది ప్రశ్నలకు ఒకటి/రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. విజ్ఞాన యాత్రకు ఎవరు బయలు దేరారు?
2. బస్సు ఏ నది ప్రక్కన నిలిపారు?
3. పిల్లలందరూ ఏమని కేకలు వేసినారు?
4. ముంతాజ్‌ను ఎవరు అభినందించారు?
5. కొబ్బరి చెట్టుపైకి ఎవరు ఎక్కారు?
6. ముత్తాకు ఏమి వచ్చింది?

**IV కింది ప్రశ్నలకు మూడు లేక నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. చారిత్రాత్మక ప్రదేశాలు ఏవి?
2. ముంతాజ్ దొంగలమీద ఎలా తిరగబడింది?
3. మల్లన్న చిన్నారిని ఎలా రక్షించాడు?
4. వీధివారు ముత్తాను ఎందుకు ముంచెత్తినారు?

©KTBS Not to be republished

5. సత్యసాయి విద్యామందిర్ స్కూలులో ఎవరెవరు అవార్డులు పొందినారు?

**V కింది ఖాళీలను పూరించండి.**

1. సత్యం మాష్టారు ________________హెచ్చరికలు చేస్తున్నారు.
2. నీటి ప్రవాహానికి ________________ .
3. కార్యాలయానికి ________________ అభినందించారు.
4. ఉపాధ్యాయులతో కలసి ________________వెళ్ళారు.
5. ఈ బాలలు ________________ అవార్డుకు ఎంపికైనారు.

**VI కింది వాటిని జతపరచండి.**

| అ | ఆ |
|---|---|
| 1. నేత్రావతి | అ) నవంబరు 14 |
| 2. ముత్తాను | ఆ) రేపటి పౌరులు |
| 3. బాలల దినోత్సవం | ఇ) పయనించాలి |
| 4. నేటి బాలలే | ఈ) ముంచెత్తారు |
| 5. ప్రగతి పథంలో | ఉ) నది |

**VII గుంపుకు చెందని పదాలు గుర్తించండి.**

1. ఉపాధ్యాయుడు, ఒజ్జ, గురువు, దేవుడు
2. పిల్లలు, విద్యార్థులు, బాలలు, బందీలు
3. విహారయాత్ర, జాతర, విజ్ఞానయాత్ర, యాత్ర
4. తల్లిదండ్రులు, అమ్మానాన్నలు, మాతాపితలు, బాల బాలికలు

©KTBS Not to be republished

**VIII కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

1. పిల్లలు ×
2. పెద్ద ×
3. సంతోషం ×
4. రాత్రి ×

**IX కింది ప్రకృతి - వికృతులు తెలుసుకోండి.**

1. ఆశ్చర్యం - అచ్చెరువు
2. విద్య - విద్దె

**X పాఠంలో ఉన్న స్త్రీలను, పురుషులను సూచించే పదాలను గుర్తించి రాయండి.**

| స్త్రీలు | పురుషులు |
|---|---|
| ________ | ________ |
| ________ | ________ |
| ________ | ________ |
| ________ | ________ |

**XI విరామ చిహ్నాలు, (కామా)**

**కింది వాక్యాలను గమనించండి.**

1. రమేష్, అబ్రహాం ఇద్దరూ మంచి స్నేహితులు.
2. విద్యార్థులు, ఉపాధ్యాయులు కలసి దొంగలను పట్టుకొన్నారు.
3. ముత్తాకు చలి, జ్వరం వచ్చింది.

పై వాక్యాల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు అనే రెండు పదాల

©KTBS Not to be republished

మధ్య కొంత సేపు ఆగి పలుకుతున్నాం. ఇలా ఆగి పలుకడాన్ని తెలియ జేయడానికి ",” అనే గుర్తును పెట్టాం. దీనిని 'కామా' అంటారు.

**XII పాఠంలో "కామా" ఉన్న వాక్యాలను గుర్తించి రాయండి.**

1. ______________________
2. ______________________
3. ______________________
4. ______________________

**XIII ఉపాధ్యాయులకు సూచనలు**

1. ఇతర సాహస బాలలకు సంబంధించిన సంఘటనలు తెల్పండి.
2. బహుమానం, ప్రశంసాపత్రం అనే మాటల్ని వివరించండి.
3. గతంలో జాతీయ అవార్డు పొందిన కొంతమంది బాలల పేర్లు చెప్పండి.

❃ ❃ ❃

©KTBS Not to be republished

# పాఠం - 9

## ధృవుడు

(ఉత్తానపాద మహారాజు అంతఃపురంలోని ఒక గదిలో ధృవుని తల్లి సునీత మరియు ధృవుడు ఉంటారు. సునీత తన భర్తకోసం ఎదురు చూస్తూ వుండగా)

ధృవుడు : అమ్మా! ఈ రోజు నాన్న ఇంకా ఇంటికి రాలేదు కదా! ఎప్పుడు వస్తారమ్మా?

సునీత : ఏమో నాయనా! ఏదైనా పని వుండి రాలేక పోయారేమో నువ్వు ఆడుకో బాబూ!

ధృవుడు : నాకు ఇక్కడ ఎవరు లేరు. తమ్ముడి (ఉత్తముడు) దగ్గరకెళ్ళి ఆడుకుంటాను.

సునీత : ఎక్కువగా తమ్ముని దగ్గరకు వెళ్ళి ఆడుకోవద్దు. మీ పిన్నమ్మ సురుచీ దేవికి ఇష్టముండదు.

ధృవుడు : ఎందుకు?

సునీత : మీ పిన్నమ్మకు నేనంటే ఇష్టంలేదు. నీమీద కూడా ఇష్టం ఉండదు.

ధృవుడు : పిన్నమ్మతో ఆడుకోను కదా! తమ్ముని దగ్గరకెళ్ళి ఆడుకుంటానమ్మా.

సునీత : సరే వెంటనే ఆడుకొని రా నాయనా!

ధృవుడు : అలాగే

(అంత : పురంలో మరొక గదిలో సురుచీ దేవి, ఉత్తముడు)

©KTBS Not to be republished

ఉత్తముడు: అమ్మా నాకు కొయ్యబొమ్మను చేయిస్తానన్నావు చేయించవా!

సురుచి : మీ నాన్నతో చెప్పి చేయిస్తాను బాబు.

ఉత్తముడు: అమ్మా! నాన్న ఇంకా రాలేదేమి?

సురుచి : అదుగో మాటల్లోనే వచ్చారు. ఏమండీ ఎందుకు ఇంత ఆలస్యంగా వచ్చారూ?

ఉత్తాన : మన మంత్రిగారితో రాజకీయ విషయాలు మాట్లాడుతూ ఆలస్యం అయింది.

ఉత్తముడు: నాన్నా! నాన్నా! నాకు మంచి కొయ్య గుర్రపు బండి చేయించరూ?

ఉత్తాన : అలాగే నాయనా! రా..... ఇలా రా! నా తొడమీద కూర్చో బంగారు తండ్రీ.

ఉత్తముడు: గుర్రపు బండికి రెండు తెల్లగుర్రాలను కొనండి.

ఉత్తాన : సరే గుర్రపు బండితో ఏం చేస్తావ్?

ఉత్తముడు: ఆ బండి ఎక్కి షికారు కెళ్తాను. అన్నయ్యని కూడా ఎక్కిస్తాను.


సురుచి : ధృవుడ్ని ఎక్కిస్తావా? వాడి మొహానికి గుర్రపు బండి ఒకటి!

ఉత్తముడు: ఎందుకమ్మా అలా అంటావు? అన్నయ్య చాలా మంచోడు. అదుగో అన్నయ్య కూడా వస్తున్నాడు. అన్నయ్యా! అన్నయ్యా!

ధృవుడు : నాన్నా ఇక్కడున్నావా?

ఉత్తముడు: అన్నయ్యా! ఇలారా! నాన్న ఒళ్ళో కుర్చో. నేను ఈ తొడమీద కూర్చుంటాను. నువ్వు ఆ తొడమీద కూర్చో అన్నయ్యా.

©KTBS Not to be republished



సురుచి : ఏయ్ ధృవా ఎక్కడికి?

ధృవుడు : నాన్న దగ్గరకు

సురుచి : వీల్లేదు. నువ్వు దూరంగా నిలబడు.

ధృవుడు : ఎందుకు?

సురుచి : మీ నాన్నగారి ఒళ్ళో ఎవరు కూర్చున్నారో తెలుసా?

ధృవుడు : తమ్ముడు కూర్చున్నాడు. నేను కూర్చోకూడదా?

సురుచి : ఛీ! నక్కెక్కడా, నాగలోకం ఎక్కడా?

ధృవుడు : ఏమిటమ్మా అలా అంటున్నావు. నీ మాటలు నాకు అర్థం కాలేదు.

సురుచి : మీ నాన్న గారి తొడమీద నీకు కూర్చొనే అర్హత లేదు. తెలుసా?

ధృవుడు : తమ్ముడు కూర్చున్నాడే! నేనెందుకు కూర్చోకూడదు?

©KTBS Not to be republished

సురుచి : ఓహో! అధిక ప్రసంగం చేస్తున్నావే?

ధృవుడు : నేనేమి తప్పుచేశానమ్మా?

సురుచి : నా కడుపున పుట్టక పోవడమే తప్పు. నువ్వు వేరు! తమ్ముడు వేరు!

ధృవుడు : కాని ఇద్దరికీ తండ్రి ఒకరే కదా. అమ్మా!

సురుచి : పిట్ట కొంచమైనా కూత ఘనంగా వుందే వ్యవహారం. ఎన్ని చెప్పినా నీకు అర్హత లేదు వెళ్ళిపో.

ధృవుడు : అయితే నాకు అర్హత ఎలా కలుగుతుంది. చెప్పవా ?

సురుచి : నీ అదృష్టం పండి నా కడుపున పుడితే అప్పుడు, నీ తండ్రి ఒళ్లో కూర్చుందువు గానీ పోయి దేవుడ్ని ప్రార్థించుకో.

(ధృవుడు అవమానాన్ని భరించలేక తండ్రి వైపు చూస్తూ వెళ్ళిపోతాడు)

సునీత : ఎందుకు ధృవా ఏడుస్తున్నావ్?

ధృవుడు : నేను నాన్న తొడమీద కూర్చోకూడదట అమ్మా.

సునీత : ఎవరన్నారు? ఏమి జరిగింది?

ధృవుడు : పిన్నమ్మ అన్నది. నేను తన కడుపున పుట్ట లేదట. అందుకని నాకు అర్హత లేదట!

సునీత : ఊరుకో నాయనా ఏడవకు.

ధృవుడు : లేదమ్మా నేనింట్లో వుండను. అడవుల్లోకి వెళ్ళిపోతాను.

సునీత : అయ్యో! అడవికా! ఎందుకు?

ధృవుడు : దేవుడ్ని ప్రార్థించి, నాన్న ఒళ్లో కూర్చునే అర్హత పొందుతాను.

సునీత : అడవుల్లోకి వెళతావా. వద్దు నాయనా!

©KTBS Not to be republished

ధృవుడు : నువ్వెన్ని చెప్పినా నేను వినను. నాకు జరిగిన అవమానాన్ని భరించలేను. నాకు జరిగినా నీకు జరిగినా ఒకటే కదమ్మా! అందుకే ఈ కోటను విడచి అడవుల్లోకి పోయి, దేవుడ్ని ప్రార్థించి నా పౌరుషం నిలబెట్టుకుంటాను.

సునీత : సరే నీకు విజయం కలగాలని దేవుడ్ని ప్రార్థిస్తాను.

(ధృవుడు తల్లికి నమస్కరించి అడవికి వెళ్ళిపోతాడు)

నారదుడు : ఎవ్వరబ్బాయి నువ్వు ఇలా ఒంటరిగా ఎక్కడికి పోతున్నావు.

ధృవుడు : నా పేరు ధృవుడు. నేను ఉత్తానపాద మహారాజు కొడుకుని మీరెవరు?

నారదుడు : నా పేరు నారదుడు. మహారాజు కుమారుడైవుండి కాలినడకన ఒంటరిగా ఎక్కడికి వెళ్తున్నావు?

ధృవుడు : నా తండ్రిగారు, నా సవతి తల్లి నాకు చేసిన అవమానం భరించలేక తపస్సు చేయడానికి వెళ్తున్నాను.

నారదుడు : తపస్సా! ఇంత చిన్న వయస్సులో ఎందుకు చేస్తావు ధృవా! పెద్ద పెద్ద మునీశ్వరులే సరిగా చేయలేకపోతున్నారు. నువ్వెంత? నువ్వు తపస్సు చేయలేవు.

ధృవుడు : నారద మునీంద్ర, నేను క్షత్రియకులంలో పుట్టినప్పటీ నాకు నా ఇంట్లో గౌరవం లేదు. నాకు పౌరుషం, కార్యదీక్ష వున్నాయి. దేవుడు ప్రత్యక్షమయి నాకు గౌరవ స్థానం ఇచ్చేవరకు ప్రార్థిస్తాను.

నారదుడు : భేష్ ధృవా! నీ పట్టుదలకు మెచ్చాను. ఇలా రా నీకు మంత్రోపదేశం చేస్తాను.

(చెవిలో మంత్రోపదేశం చేస్తాడు)

©KTBS Not to be republished

ధృవుడు : ఓం నమో నారాయణాయ నమః అని అంటూ తపస్సు చేస్తుండగా (పెద్ద శబ్దం వినిపిస్తుంది)

విష్ణువు : దేవతలారా! మీరెందుకు వచ్చారు?

దేవతలు : భూ లోకంలో ధృవుడనే అయిదేళ్ళ పిల్లవాడు ఘోరమైన తపస్సు చేస్తున్నాడు. ఎన్ని ఆపదలు, కష్టాలు వచ్చినా దేన్నీ లెక్కచేయకుండా తపస్సు చేస్తున్నాడు. ఆ తపస్సుకు భూమి గజగజలాడిపోతోంది. గొప్ప ప్రళయం రాబోతోంది ప్రభూ.

విష్ణువు : భయపడకండి. అది ప్రళయం కాదు. తపో మహిమ నేను ప్రత్యక్షమై ఆ తపస్సును మాన్పిస్తాను.

విష్ణువు : ధృవా! ధృవా ఇక కళ్లు తెరువ బాబూ!

ధృవుడు : ఎవరు? ఎవరు?

విష్ణువు : నేను విష్ణుమూర్తిని. నీ తపస్సుకు మెచ్చాను. నీ కోరిక నెరవేరుతుంది. నువ్వు చక్రవర్తి అవుతావు. చాలాకాలం రాజ్యాన్ని పాలించి, గొప్పకీర్తిని పొందుతావు. నీ కీర్తి ఎల్లప్పుడూ స్థిరంగా వుండేవిధంగా ఆకాశం మీద ఉత్తర దిక్కున నక్షత్రమై ఎక్కువ కాంతితో ధగధగ మెరుస్తుంటావు. ఇక నీ తపస్సును చాలించి నీ దేశానికి తిరిగి వెళ్ళు.

ధృవుడు : నమస్కారం! సెలవు దేవా!

ఉత్తాన : రా నాయనా! నేను చేసిన అన్యాయానికి సిగ్గుపడుతున్నాను. ఇక ముందు ఈ రాజ్యానికి నీవే చక్రవర్తి. ఇది దైవాజ్ఞ అని పట్టాభషేకం చేశాడు.

©KTBS Not to be republished

## అభ్యాసాలు

### I కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| అంతఃపురం | ప్రార్థన | పౌరుషం | అదృష్టం |
| కొయ్యబొమ్మ | అర్హత | తపస్సు | క్షత్రియకులం |
| రాజకీయం | అవమానం | మునీశ్వరుడు | ప్రళయం |

### II అర్థాలు

అంతఃపురం=రాజమందిరం, పౌరుషం=శౌర్యం, పురుష లక్షణం, ప్రసంగం=మాట్లాడటం, ప్రళయం=యుగాంతం, అపాయం, ప్రత్యక్షం=కనిపించుట, దైవాజ్ఞ=దేవుడి మాట.

### III కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి.

1. ధృవుని తండ్రి పేరు?

______________________________

2. ఉత్తానపాద రాజు భార్యలు ఎవరు?

______________________________

3. సురుచీ దేవికి ఎవరంటే ఇష్టం లేదు?

______________________________

### IV కింది ప్రశ్నలకు జవాబులు రాయండి.

1. ఉత్తానపాద రాజు ఇంటికి ఆలస్యంగా రావడానికి కారణం ఏమిటి?
2. ధృవుడిని ఉత్తానపాద రాజు తొడమీద సురుచీదేవి ఎందుకు కూర్చోకూడదని చెప్పింది?

©KTBS Not to be republished

3. ఉత్తముడు నాన్నగారిని ఏం కావాలని కోరాడు?

4. ధృవుడు అడవికి ఎందుకు వెళ్ళాడు?

5. నారదుడు ధృవుడిని ఏమని అడిగాడు?

6. ధృవుడు తపస్సు చేసిన విధానాన్ని రాయండి?

7. విష్ణువు ధృవుడికి ఇచ్చిన వరం ఏమిటి?

**V కింది ఖాళీలను పూరించండి.**

1. ధృవుడు ______________ దగ్గరికి వెళ్ళి ఆడుకుంటానని తల్లితో చెప్పాడు.
2. ఉత్తానపాద మహారాజు ______________ గారితో రాజకీయ విషయాలు మాట్లాడుతూ ఆలస్యం అయ్యింది.
3. ఉత్తానపాద తొడమీద ______________ కూర్చున్నాడు.
4. పెద్దపెద్ద ______________ లే తపస్సు సరిగ్గా చేయలేకపోతున్నారు.
5. నారదుడు ధృవుడికి ______________ చేశాడు.

**VI కింది వాటికి వ్యతిరేక పదాలను రాయండి.**

1. దగ్గర ×
2. పౌరుషం ×
3. కుమారుడు ×
4. అవమానం ×
5. అర్హత ×
6. ప్రత్యక్షం ×
7. కష్టం ×

©KTBS Not to be republished

8. కీర్తి ×

9. అన్యాయం ×

10. ఆకాశం ×

11. అదృష్టం ×

12. విజయం ×

**VII కింది పదాలను మీ సొంత వాక్యాలలో రాయండి.**

1. అంతఃపురం :
2. ప్రార్థించు :
3. పౌరుషం :
4. విజయం :
5. ప్రత్యక్షం :
6. ప్రళయం

**VIII కింది పదాలకు బహువచన రూపాలను రాయండి.**

1. కొయ్యబొమ్మ :
2. గుర్రం :
3. అడవి :
4. అవమానం :
5. మహిమ :
6. దేవత :

©KTBS Not to be republished

**IX పదకేళి ఇందులోని నామవాచకాలు రాయండి.**

| | | | | | |
|---|---|---|---|---|---|
| ష్ణ | వు | వి | రు | ధృ | నీ |
| డు | ము | త్తా | న | చి | రా |
| సు | ఉ | డు | త్తా | త | జు |

1. ________________ 2. ________________

3. ________________ 4. ________________

5. ________________

**X కిందివాటిని విడదీసి రాయండి.**

**మాదిరి:** నేనింట్లో → నేను + ఇంట్లో

1. మునీశ్వరులు →
2. మునీంద్ర →
3. అయిదేళ్ళు →

**XI కింది ప్రకృతి, వికృతి పదాలను తెలుసుకోండి.**

1. కుమారుడు → కొమరుడు
2. ఆజ్ఞ → అన
3. దైవం → దయ్యము

✾ ✾ ✾

©KTBS Not to be republished

## పాఠం - 10

# తెలుగుదనం మన వెలుగుదనం

డా|| బీరం సుందరరావు

తెలుగు మన భాషః దెలుగు మనశ్వాస
తెలుగు మన అమ్మ ఒడి తెలుగు మన తొలిబడి
అమరావతి పట్టణంలో పుట్టిన ప్రథమ పథం తెలుగు.
చాళుక్య రాజ్యాన అద్దంకి సీమలో తరువోజ మన తెలుగు

నెల్లూరు పురమందు పెన్నమ్మ తీరాన తిక్కన మన తెలుగు
గుండ్లకమ్మ గలగలలు గుండెస్పందనల ఎర్రన్న మన తెలుగు
ఏకశిలా నగరంలో పోతన్న మన తెలుగు
శ్రీనాథ కవిరాజు శ్రీకారమే తెలుగు.

అమ్మపాల వంటి అలనాటి పద్యం ఏది?
అపాత మధురమైన ఆకావ్యాలు ఏవీ?
అందమైన మనభాష అడ్రసును వెదకండి
అపురూపమైన భాష ఆఖరి శ్వాసను వినండి

అమ్మ తెలుగును మరచిన ఆంగ్ల వ్యామోహాన్ని చూడండి
అమ్మ నాన్నలను మరచిన మమ్మీడాడీలను అడగండి
రాని భాషలో చేస్తున్న రాగాలాపన చూడండి
అమ్మ తెలుగుకు పట్టిన అధోగతిని అవలోకించండి.

తల్లి భాషను వదలి తెలియని భాషలో దేహీ ఎందుకు?
అమ్మ భాషను వదలి అర్థంలేని మనుగడ ఎందుకు?
రండి సోదరులారా! రండీ!
తెలుగులంతా ఒకటేనని ప్రపంచమంతా చాటుదాం!
తెలుగుతల్లి బిడ్డలమై గుండె వీణను మీటుదాం!!

©KTBS Not to be republished

సూక్తి : * నీవు జీవితంలో అభివృద్ధి చెందాలంటే నిత్యం నూతన మార్గాలు అన్వేషించాలి.

* పొదుపు చేయవలసినచోట ఖర్చు చేయకూడదు.

## అభ్యాసాలు

### I కొత్తపదాలు

ప్రథమపథం, తరువోజ, శ్రీకారం, మధురమైన, వ్యామోహం, అధోగతి.

### II అర్థాలు

శ్వాస =గాలి, ప్రథమం =మొట్టమొదలు, తీరాన =సమీపం, ఏకశిల=ఒకేరాయి, మధురమైన=తియ్యనైన, అడ్రస్సు=చిరునామా, పాలు=క్షీరం.

### III కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.

1. తొలి తెలుగు బడి ఏది?
2. ఏది మనభాష? ఏది మనశ్వాస?
3. అందమైన భాషకు దేనిని వెతకాలి?
4. రాని భాషలో చేస్తున్నది ఏమిటి?
5. దేనికి అధోగతి పట్టింది?

©KTBS Not to be republished

**IV కింది ఖాళీలను పూరించండి.**

1. అద్దంకి సీమలో ______________ మన తెలుగు.
2. గుండ్లకమ్మ ______________ గుండెస్పందనలు.
3. అమ్మ పాలవంటి ______________ పద్యం.
4. అపురూపమైన ______________ ఆఖరిశ్వాస.
5. అమ్మ నాన్నలను మరచిన ______________ అడగండి.
6. తెలుగుకు పట్టిన ______________ అవలోకించండి.

**V కింది వాటిని జతపరచి రాయండి.**

| 'అ' | 'ఆ' |
|---|---|
| 1. తెలుగు | అ) వ్యామోహం |
| 2. అద్దంకి | ఆ) సీమ |
| 3. ఏకశిలా | ఇ) పోతన్న |
| 4. శ్రీనాథ | ఈ) శ్రీకారం |
| 5. ఆంగ్లభాష | ఉ) భాష |

**VI కింది ప్రకృతి వికృతులు తెలుసుకోండి.**

1. భాష - బాస
2. శ్వాస - శాస

©KTBS Not to be republished

**VII గుంపుకు చెందని పదాలు గుర్తించి రాయండి.**

1. శ్వాస, తెలుగు, కన్నడ, తమిళు
2. పట్టణం, పురం, పంక్తి, గ్రామం
3. నన్నయ, అన్నమయ్య, తిక్కన, ఎఱ్ఱన
4. పాలు, క్షీరం, పాయసం, పసుపు
5. అడ్రస్సు, చిరునామా, తపతి, తపాల

**VIII కింది పదాలు విడదీసి రాయండి.**

1. పురమందు =
2. అందమైన =
3. రాగాలాపన =
4. ప్రపంచమంతా =

**IX కింది పదాలను మీ సొంత వాక్యాలలో రాయండి.**

1. శ్రీకారం :
2. వ్యామోహం :
3. అధోగతి :
4. ప్రథమం :
5. చిరునామా :

©KTBS Not to be republished

**X కింది బహువచనాలకు ఏకవచనాలు రాయండి.**

1. భాషలు -
2. నగరాలు -
3. పద్యాలు -
4. రాజులు -
5. పురములు -

**XI విరామ చిహ్నాలు (?) ప్రశ్నార్థకం.**

కింది వాక్యాలను గమనించండి.

1. మీ ఊరు పేరేమి?
2. మీ భాష పేరేమి?
3. గాంధీజీ ఎక్కడ జన్మించారు?

పై వాక్యాలను ప్రశ్నలు అంటారు. వీటిలో చివరిలో ఉన్న "?" గుర్తును ప్రశ్నార్థక చిహ్నం అంటారు.

పాఠంలోని కొన్ని ప్రశ్నార్థక వాక్యాలను గుర్తించి రాయండి.

1.
2.
3.
4.
5.

©KTBS
Not to be republished

# పాఠం - 11

## ఉన్నవ లక్ష్మీబాయమ్మ

(స్వాతంత్ర్యం కోసం పోరాటం అంటే కేవలం బ్రిటీషువారితో యుద్ధం చేయడంకాదు. ప్రజలలో విద్య, ధర్మం, నీతి సంఘం పట్ల చైతన్యం కలిగించటం. ఇదే ఆలోచనలతో ఆంధ్రరాష్ట్రంలో స్వాతంత్ర్యోద్యమం, సంఘసంస్కరణ, స్త్రీ విద్యావ్యాప్తి అనేవి కూడా సమాంతరంగా సాగాయి. దీనివల్ల మన రాష్ట్రంలో ఎందరో స్త్రీలు విద్యా, రాజకీయ, సామాజిక రంగాల్లో తమ ప్రతిభను చాటారు. స్త్రీలలో స్వేచ్ఛాకాంక్ష, తమస్థితిని బాగుచేసుకోవాలనే తపనలు పెరిగాయి. ఈ భావాల వైపుగా స్త్రీలను చైతన్య పరచిన మహిళారత్నం శ్రీమతి ఉన్నవ లక్ష్మీబాయమ్మ),

ఉన్నవ లక్ష్మీబాయమ్మ గుంటూరు జిల్లా కొండవీటి కొండల దగ్గర అమీనాబాద్ అనే చిన్న గ్రామంలో 1882వ సంవత్సరంలో జన్మించింది. గుంటూరులోని పల్నాటిసీమ కొండవీటి రాజులేలిన భూమి. ఆమె తల్లిదండ్రులు రామలక్ష్మమ్మ, నడింపల్లి సీతారామయ్యలు, ఆమె విద్యాభ్యాసం గుంటూరు జిల్లాలోనే సాగింది. ఉన్నత భావాలు విశిష్ట వ్యక్తిత్వం కలిగిన శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణ గారితో చిన్నతనంలోనే ఈమెకు వివాహం జరిగింది. వీరిరువురు ఉన్నత దంపతులుగా ప్రసిద్ధి చెందారు. క్రమంగా వీరు జాతీయోద్యమం వైపు ఆకర్షితులయ్యారు.

"గుంటూరులో ఉన్నవ సతీమణి ఆధ్వర్యంలో వందలకొలది స్త్రీలు స్పందించిన తీరు చూస్తే వారి కోమల హస్తాలతో స్వరాజ్య రథం నడిపించగలరని, ప్రజాశక్తి అనర్గళంగా ప్రవహించగలదను భావం కల్గింది. ఈ సంఘటనతో లక్ష్మీబాయమ్మలోని నాయకత్వ లక్షణాలు మరింతగా స్పష్టమయ్యాయి. విదేశీ వస్త్ర బహిష్కరణ, ఖాదీ ఉద్యమం మొదలైన సహాయనిరాకరణ ఉద్యమాలు అన్నింటిలోను లక్ష్మీబాయమ్మ

©KTBS Not to be republished

ముందుండేది. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా హరిజనులను ఆదరించి వారికి ఎంతోసేవ చేసింది. మద్యపాన నిషేధానికి ఆమె ఆనాడే నడుం కట్టింది. అంటరాని తనాన్ని తొలగించడానికి కృషి చేసింది. మానవులంతా ఒక్కటే! అందరిదీ ఒకే మతం, అదే మానవతా మతం అంటూ ఎంతో ఉద్వేగంగా ప్రభోధించింది. ఇలా ఆమె సంస్కరణల కోసం శ్రమిస్తూ, స్వాతంత్ర్యోద్యమం కోసం కృషి చేసింది.

1923లో కాకినాడలో కాంగ్రెస్ మహాసభలు జరిగాయి. ఆ సభకు విశేషంగా స్త్రీలు వచ్చారు. ఆ అశేష ప్రజానీకాన్ని ఆకర్షించేలా లక్ష్మీబాయమ్మ ఉపన్యసించింది. ఆమె స్ఫూర్తితో ఎందరో జాతీయోద్యమం వైపు వచ్చారు. గుంటూరు కోనేటి గట్టువద్ద వందలమంది సత్యాగ్రహులకు ఉన్నవ లక్ష్మీబాయమ్మ కొండావెంకటప్పయ్యలు కంకణాలు కట్టారు. ఈ ఉప్పు సత్యాగ్రహంలో లక్ష్మీబాయమ్మ స్త్రీలకు నాయకురాలిగా ఉండి, దేవరంపాడు శిబిరానికి ప్రాతినిధ్యం వహించింది. వందలమంది సత్యాగ్రహులు ఈ శిబిరానికి వచ్చేవారు. వారిని పోలీసులు అరెస్టు చేసేవారు. అయినా స్త్రీలు భయపడకుండా ధైర్యంగా వారినెదుర్కొన్నారు. లక్ష్మీబాయమ్మ నాయకత్వంలోని స్త్రీలు జంకలేదు. సత్యాగ్రహం మానలేదు. లక్ష్మీబాయమ్మ సహాయనిరాకరణోద్యమ బాధ్యతను తనభుజాలపై తీసుకొని ఇల్లు వాకిలి వదలి పల్లెపల్లెకు తిరిగింది. మహిళా వాలంటీర్లను తయారు చేసింది.

ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు జైలునుండి విడుదలయ్యాక స్త్రీ విద్యావ్యాప్తికి, వితంతు సంరక్షణకు ఒక పాఠశాల స్థాపించాలని ఆలోచించారు. వీరి ఆలోచనల నుండి రూపుదిద్దుకొన్నదే గుంటూరులోని బ్రాడీపేటలో 1922 సం॥ లో స్థాపించబడ్డ "శారదానికేతన్" గురుకుల పాఠశాల. ఈ శారదానికేతన్ ఎందరో బాలవితంతువులకు ఆశ్రయం ఇచ్చింది. వారందరికీ తెలుగు, హిందీ, ఇంగ్లీషు, సంస్కృతం నేర్పేవారు. వీటితోపాటు సంగీతం, చిత్రలేఖనం, కుట్టు, అల్లికలు, జరీనగిష పనులు,

©KTBS Not to be republished

నూలువడకడం, నేతపని, నవారువేయడం, బుట్టలు అల్లిక మొదలైన పనులు నేటికి నేర్పుతున్నారు. ప్రభుత్వసహాయం లేకున్నా ప్రజల ఆదరణ వల్ల శారదానికేతన్ వేగంగా అభివృద్ధి చెందింది. ఇక్కడ స్త్రీల ప్రవర్తన, పనితనం అన్నింటినీ లక్ష్మీబాయమ్మ స్వయంగా చూసుకొనేది.

బాలికలకు శిక్షణ పూర్తికాగానే ప్రభుత్వ పరీక్షలకు పంపేవారు. స్త్రీలు ఎవరిమీద ఆధారపడకుండా స్వతంత్రంగా బ్రతికేలా చేయాలనేది లక్ష్మీబాయమ్మ ఆశయం. లక్ష్మీబాయమ్మ గొప్ప ఉపన్యాసకురాలు. ఏ విషయాన్నైనా ఆకట్టుకొనేలా చెప్పడం ఆమెకు వెన్నతో పెట్టిన విద్య. ఆమె నైపుణ్యానికి విశాఖపట్నం మెడికల్ కాలేజీలో చేసిన ఉపన్యాసమొక ఉదాహరణ. అక్కడ ఆమె మాటలు ఏమంత్రం వేశాయోగాని, మర్నాడు ఆ మెడికల్ కాలేజి విద్యార్థులందరూ గాంధీటోపీలు ధరించి కాలేజీకి వచ్చారట.

సమాజంలోని దురాచారాల నిర్మూలనకు ఉన్నవ లక్ష్మీబాయమ్మ ఎంతో కృషి చేశారు. బాల్యవివాహాలు, వరకట్నం, మద్యపానం, జంతుబలి మొదలైన వాటిని తొలగించడానికి ప్రయత్నించారు. మూగజీవులంటే ఆమెకెంతో ప్రేమ, జాలి. జంతుబలులు వద్దని ఆమె ఉద్యమించింది. గాంధీగారి స్ఫూర్తితో ఖద్దరు వస్త్రాలే ధరించేవారు. విదేశీవస్తువులను బహిష్కరించారు. జాతీయోద్యమంలో పాల్గొనే సమయంలో బంగారు నగలు ధరించనని ప్రమాణం చేశారు.

విజయవాడలో సభ జరుగుతున్న సందర్భంలో ఒక ప్రసిద్ధ కవి మాట్లాడుతూ కవులను, గాయకులను, పండితులను, శిల్పులను కొనియాడారు. దాన్ని విన్న లక్ష్మీబాయమ్మ ఆసభలో కోపంతో ఊగిపోయింది. ‘‘ఏమి అన్యాయమయ్యా ఇది! ఒక్క స్త్రీ పేరైనా చెప్పలేదేం? తెలుగులో స్త్రీలలో పండితులు, కవులు, చిత్రకారిణులులేరా? ఆంధ్రనారీలోకం అంత గొడ్డుపోలేదు! స్త్రీలలో ఒక్కరి పేరైనా చెప్పేవు కాదేం! ఆంధ్రజనాభాలో చెరిసగంగా ఉన్న



©KTBS Not to be republished

స్త్రీలను గురించి ఒక్క ముక్కైనా చెప్పని ఈ సభ సమగ్రం కాదు''. అని అధ్యక్షుణ్ణి మందలించింది. స్త్రీలను చిన్న చూపు చూసిన ఈ సభలో ఉండడం మర్యాద కాదని ఆమె సభ నుండి బయటకు వచ్చేసింది. ఇదీ లక్ష్మీబాయమ్మ ధైర్యం, ఆత్మాభిమానం, వ్యక్తిత్వం. ''గుంటూరు ఝాన్సీగా'' కీర్తిపొందిన లక్ష్మీబాయమ్మ జీవితంలో ఇలాంటి ఎన్నో స్ఫూర్తిదాయక సంఘటనలున్నాయి. కొన్ని రోజులు అనారోగ్యంతో బాధపడుతూ లక్ష్మీబాయమ్మ 1952 ఫిబ్రవరి 28న మరణించారు. ఆదర్శ మహిళయైన ఆమె మార్గంలో ఉన్నతులైన మహిళలెందరో ఉన్నారు. అందుకే ఆమె మహిళల్లో మణిపూస వంటిది.

**సూక్తి:-** ''సహనమే విద్యపరమార్థం.

## అభ్యాసాలు

### I కొత్తపదాలు

| | | | |
|---|---|---|---|
| పల్నాటిసీమ | సత్యాగ్రహం | బహిష్కరణ | దేవరంపాడు |
| నూలువడకడం | జరీసగీష | జంతుబలి | నేతపని |
| స్ఫూర్తి | వ్యక్తిత్వం | సంస్కరణం | మణిపూస |

### II అర్థాలు

గ్రామం = పల్లె, జన్మించు = పుట్టుట, వివాహం = పెండ్లి, సతీమణి = భార్య, స్ఫూర్తి = చైతన్యం, బహిష్కరణ = తిరస్కరణ, నిషేధం = ఎత్తివేయడం, ఉద్వేగం = ఆవేశం, వితంతువు = విధవరాలు, బలి = చంపడం, నైపుణ్యం = పనితనం, నేతపని = చేతితో అల్లుట, దురాచారం = చెడు ఆచారం, మందలించు = దండించు, మూగజీవులు= మాటలు రాని ప్రాణులు, విదేశీవస్త్రం =వేరేదేశం బట్టలు .

©KTBS Not to be republished

**III కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

**మాదిరి:** దగ్గర × దూరం

1. జన్మించు ×
2. ముందు ×
3. ధైర్యం ×
4. నీతి ×
5. ప్రేమ ×
6. విదేశం ×
7. న్యాయం ×
8. కీర్తి ×
9. ఆరోగ్యం ×

**IV కింది ఏకవచన పదాలకు బహువచనాలు రాయండి.**

**మాదిరి:** గ్రామం - గ్రామాలు

1. ఉద్యమం -
2. సభ -
3. పాఠశాల -
4. గాయకుడు -
5. ఆశ్రమం -
6. బాలిక -
7. టోపి -
8. శిల్పి -
9. మతం -
10. స్త్రీ -
11. జంతువు -
12. కవి -
13. పని -
14. కాలేజి -
15. నగ -
16. రాజు -

**V కింది ప్రకృతి పదాలకు వికృతి పదాలు రాయండి.**

**మాదిరి :** విద్య - విద్దె

1. లక్ష్మి -
2. అహారము -
3. .. -

©KTBS
Not to be republished

**VI కింది పదాలు విడదీసి రాయండి.**

**మాదిరి :** విద్య + అభ్యాసం = విద్యాభ్యాసం

1. జాతీయోద్యమం =
2. స్వాతంత్ర్యోద్యమం =
3. సత్యాగ్రహం =
4. నిరాకరణోద్యమం =

**VII గుంపుకు చెందని పదం గుర్తించి రాయండి.**

**మాదిరి:** తల్లి, మాత, మాతృ, పిత.

1. భూమి, అవని, జనని, సూర్యుడు.
2. వివాహం, పెండ్లి, వరుడు, కళ్యాణం.
3. స్త్రీ, పురుషుడు, మహిళ, బాలిక.
4. తోట, కుట్టు, బుట్టలు అల్లిక, నూలువడుకుట.
5. ఉపాధ్యాయుడు, పుస్తకం, మాస్టారు, ఉపన్యాసకుడు.
6. పాఠశాల, తరగతి, ఇల్లు, పాఠం.

**VIII కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. స్ఫూర్తి :
2. నూలువడుకుట :
3. మణిపూస :
4. గ్రామం :

©KTBS Not to be republished

5. వివాహం :

6. నేతపని :

7. బలి :

8. మందలించు :

**IX కింది ఖాళీలను పూరించండి.**

1. ఉన్నవ లక్ష్మీబాయమ్మ ______________ జిల్లాలో జన్మించింది.

2. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా ______________ ను ఆదరించి సేవ చేసింది.

3. లక్ష్మీబాయమ్మ ______________ నిషేదానికి నడుం కట్టింది.

4. కాకినాడలో ______________ మహాసభలు జరిగాయి.

5. ఆమె స్త్రీలకు నాయకురాలిగా ఉండి ______________ శిబిరానికి ప్రాతినిధ్యం వహించింది.

6. గుంటూరులో శారదానికేతన్ పాఠశాల ______________ సం॥ లో స్థాపించింది.

7. మెడికల్ కాలేజి విద్యార్థులు ______________ ధరించి కాలేజికి వచ్చారు.

8. మూగజీవులంటే ఆమెకెంతో ______________, ______________ జంతుబలులు వద్దని ఉద్యమించింది.

9. గాంధీగారి స్ఫూర్తితో ______________ వస్త్రాలు ధరించేవారు.

©KTBS Not to be republished

10. జాతీయోధ్యమంలో పాల్గొనే సమయంలో ________________ నగలు ధరించనని ప్రమాణం చేశారు.

**X కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. లక్ష్మీబాయమ్మ తల్లిదండ్రులెవరు?
2. లక్ష్మీబాయమ్మ ఎవరిని వివాహమాడింది?
3. లక్ష్మీబాయమ్మ దేనిలో ముందుడేది?
4. కాంగ్రెస్ మహాసభలు ఏ సంవత్సరంలో జరిగాయి? ఆమె ఏ విధంగా ఉపన్యాసమిచ్చింది?
5. ఆమె జైలు నుండి విడుదలయ్యాక ఏమి ఆలోచించింది?
6. శారదానికేతన్ గురుకుల పాఠశాలలో ఏ ఏ భాషలు ఉండేవి?
7. గురుకుల పాఠశాలలో చదువుతోపాటు ఏ ఏ నేతపనులు నేర్పేవారు?
8. లక్ష్మీబాయమ్మ ఆశయం ఏమిటి?
9. సమాజంలోని దురాచారాలు ఏవి?
10. లక్ష్మీబాయమ్మ కోపంతో ఎలా ఊగిపోయింది?
11. ఆమె అధ్యక్షుణ్ణి ఏ విధంగా మందలించింది?
12. ఆమె ఎప్పుడు మరణించింది?

**XI కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలో సమాధానాలు రాయండి.**

1. లక్ష్మీబాయమ్మ నడిపిన ఉద్యమాలు ఏవి?

©KTBS Not to be republished


2. శారదానికేతన్ స్థాపన - దాని లక్ష్యాలు ఏవి?

3. లక్ష్మీబాయమ్మ విశిష్ట వ్యక్తిత్వం ఏమిటి?

**XII కింది పదాలను అకారాది క్రమంలో రాయండి.**

వ్యక్తిత్వం, సంస్కర్త, ప్రతిభ, పౌరుషం, ప్రసిద్ధి, స్ఫూర్తి, ఉద్వేగం, నాయకత్వం, ఆదరణ, వితంతువు, ఆకర్షణ, బహిష్కరణ, అంటరానితనం, ప్రమాణం.

**XIII పదా(ల) గోపురం**




1. నీకుతెలసినఏకాక్షరపదం.
2. శబ్దం అనే అర్థం ఇచ్చేపదం.
3. గోడకు తెల్లగా పూసేది.
4. తరగతి గోడలపై వ్రేలాడదీయబడేది.
5. వారాల్లో మొదటది.
6. మూడునదుల కలయిక.
7. నీవు చదువుతున్న తరగతి.

(దేశపటం, సున్నం, స్త్రీ, ధ్వని,ఆదివారం, ఆరవ తరగతి, త్రివేణి సంగమం).

©KTBS Not to be republished

## XIV కింది పదాలను కనుక్కోండి.

ఇవ్వబడిన పదంలో గల అక్షరాలను ఉపయోగించి కొత్తపదాలు రాయండి.

**ఉదా:** మహానగరం పాపం పనివాడు

నగ

నరం

మన

హారం

నగరం

రమ

## XV ఉపాధ్యాయులకు సూచనలు

1. దుర్గాబాయ్ దేశ్ ముఖ్, సరోజినీనాయుడు, ఝాన్సీలక్ష్మీబాయి, ఓబవ్వ, రాణి చెన్నమ్మ, మొదలగు మహిళల జీవిత విశేషాలను తెలియజేయండి.
2. ఉన్నవ లక్ష్మీబాయమ్మ జీవితంలోని మరికొన్ని సంఘటనల్ని పరిచయం చేయండి.

✻ ✻ ✻

©KTBS Not to be republished

## పాఠం - 12

# ఉత్తరం

ఈ పాఠంలోని అభ్యసనా సూత్రాలు

- లేఖల రచన గురించి తెలుసుకొంటారు.
- లేఖల రకాల గురించి తెలుసుకొంటారు.

వ్యక్తిగత లేఖారూపంలో విద్యార్థులకు ప్రత్యేకంగా విహారయాత్ర సందర్శించిన తరువాత దాని గురించి మిత్రునికి ఉత్తరం రాయడం ఈ పాఠం యొక్క ఉద్దేశ్యం.

స్థలం : ________

తేది : ________

ప్రియమైన ధనుష్‌కి,


నేను క్షేమంగా ఉన్నాను. నువ్వు కూడా క్షేమంగా ఉన్నావని అనుకొంటాను. ఇక్కడ నేను రోజు బడికి వెళ్తూ చక్కగా చదువుకొంటున్నాను. పరీక్షలో మార్కులు కూడా బాగా వచ్చాయి. అక్కడ నువ్వు ఎలావున్నావు? ఎలా చదువుకొంటున్నావు?

వేసవి సెలవుల్లో మా పాఠశాల విద్యార్థులందరం కలసి విహారయాత్రకు వెళ్ళాం. అందులో భాగంగా కొల్లూరు చూశాం. ఆ పుణ్యక్షేత్రం చూస్తుంటే ఎంతో ఆనందం కలిగింది. ఆ క్షేత్ర వివరాలను నీకు తెలపాలనిపించింది. అందుకే ఈ ఉత్తరం రాస్తున్నాను.

ఉడుపి జిల్లాలో కొల్లూరు ఒక చిన్నగ్రామం. సుమారు రెండు, మూడు వేలకు మించి జనాభా వుండదు. ఊరికి మధ్యలో ఈ దేవస్థానం ఉంది.

©KTBS Not to be republished

కొల్లూరు క్షేత్రానికి ఆ పేరు 'కోలమహర్షి' అనే ఆయన వల్ల వచ్చింది. రామరావణయుద్ధ సమయంలో లక్ష్మణుడు మూర్ఛపోయినప్పుడు ఆంజనేయుడు సంజీవిని పర్వతం తెచ్చి అతనిని బ్రదికించాడు అలా ఆకాశ మార్గాన ఆంజనేయుడు సంజీవిని పర్వతాన్ని తెస్తూ ఉన్నప్పుడు ఆ పర్వతం మీద ఔషధాలు, వనమూలికలు ఈ కొల్లూరు కొండ ప్రాంతంలో పడ్డాయట. ఈ కొల్లూరు చుట్టుప్రక్కల ప్రాంతంలోవున్న పర్వతభాగాన్ని 'కుటాన' పర్వతాలని అంటారు. కొల్లూరు ఆలయం ముందువైపు నిలబడి చూస్తే చుట్టు అర్థచంద్రాకారం ఆకారంలోవున్న పర్వతాల వరుసలు, దిగువగా దట్టమైన అరణ్యం మధ్యంలో వున్న ఈ కొల్లూరు గ్రామం కనిపిస్తుంది.




ఒకానొకప్పుడు కోలుడు అనే ముని వన మూలికలతో నిండివున్న ఈ ప్రాంతంలో ఒక ఆశ్రయం నిర్మించుకొని తపస్సు చేసుకొంటూ ఉండేవాడు.

©KTBS Not to be republished

అప్పటినుండి ఈ ప్రాంతాన్ని మహారణ్యపురం అని పిలిచేవారు. కొంత కాలానికి అతని తపస్సుకు మెచ్చి పరమేశ్వరుడు ప్రత్యక్షమై, తను స్వయంగా రూపుదిద్దిన ఒక పార్థివలింగాన్ని ప్రసాదించాడు. ఇకనుంచి ఈ ప్రదేశం 'కోలపురం' అనే పేరుతో ప్రసిద్ధమవుతుందని తరువాత త్రిమూర్తి స్వరూపిణి అయిన ఆదిశక్తి తనంతట తానుగా వచ్చి ఇక్కడే నివసిస్తుందని కూడా చెప్పాడు. ఇది ఇలా ఉండగా ఈ ప్రాంతంలో కంహాసురుడనే రాక్షసుడు వుండేవాడు. ఇతడు వస్తుతః మంచివాడు. అయితే అతని గురువైన శుక్రాచార్యుడు విష్ణుమూర్తి నిన్ను సంహరిస్తాడని చెబుతాడు. అప్పుడు కంహాసురుడు మహాభైరవిని గూర్చి ఘోరమైన తపస్సు చేస్తాడు. ఆ దేవత ప్రత్యక్షమయ్యాక కంహాసురుడు మహావిష్ణువు ఒక్కడే తన ప్రబల శత్రువు గనుక తనకు ఏ పురుషుని వల్లా మరణం కలగకూడదని వరం పొందుతాడు. అప్పటినుంచి దేవతలను, సన్యాసులను బాధిస్తూ వారి నగరాలను, కోలమహర్షి ఆశ్రమాన్ని కూడా ఆక్రమించుకొన్నాడు.

అప్పుడు దేవతలందరూ త్రిమూర్తులను శరణువేడుతారు. వారు ముగ్గురు పురుషులు కనుక వారు తమ తల్లి అయిన ఆదిశక్తిని ప్రార్థిస్తారు. ఆమె వారికి ప్రత్యక్షమైంది. వారు తమ శక్తులను ఆమెకు ధారపోసి కంహాసురుని సంహరించమని వేడుకొంటారు. శుక్రాచార్యుడు కంహాసురుడి వద్దకు వెళ్ళి నీవు కేవలం పురుషునివల్ల మాత్రమే మరణంలేకుండా వరం పొందావు కనుక, ఈ ఆదిశక్తివల్ల నీకు మరణం తప్పదని హెచ్చరించాడు. కంహాసురుడు తనకు ఎవరివల్లా మరణం వుండకూడదని వరం కోసం తపస్సు చేస్తాడు.

దెవతలు పరమశివుని ద్వారా వరం పొందకుండా చూడమని ప్రార్థిస్తారు. ఆమె సరేనని, సూక్ష్మరూపం ధరించి, కంహాసురుని నోటిలో దూరి అతని నాలుక కదలకుండా గట్టిగా పట్టుకొని ఉంటుంది. శివుడు

©KTBS Not to be republished

కంహాసురునికి ప్రత్యక్షమవుతాడు. అయితే నాలికపెగలక, కంహాసురుడు మూగవాడిలాగ అయిపోయి మాట్లాడ లేకపోతాడు. కాసేపు చూసి శివుడు అంతర్ధానమైపోతాడు. అప్పుడు ఆదిశక్తి అతని నోటిలోనుంచి బయటకు వచ్చి, అతని ముందు నిల్చుంటుంది. నిరాశతో దుఃఖిస్తూ ఉన్న కంహాసురుడిని చూసి ''నువ్వు చెప్పుడు మాటలు విని చెడుగా ప్రవర్తించినా వస్తుతః మంచివాడివే మొదట నా భక్తుడివే గదా! కనుక నిన్ను చంపను నీకేదైనా వరం ఇస్తాను. కోరుకో అని అంటుంది''. అప్పుడు అతను నన్ను మూగవానిగా చేసి, కంహాసురుని కాస్తా మూకాసురునిగా చేశావు గదా! కనుక నా పేరు చిరస్థాయిగా వుండి పోయేటట్లు అనుగ్రహించు అని ప్రార్థిస్తాడు. ఆమె అలాగేనంటూ ఆశీర్వదించి, మూగవాని తల్లిగా 'మూకాంబికా' అనేపేరు ధరించి, తిరిగి వచ్చి కోలమహర్షి ఆశ్రమంలో ఉన్న శ్రీచక్రంలో ఆవహించుకొని ఉండిపోయింది. శ్రీచక్రానికి అధిదేవత, మహాలక్ష్మీగాను. మనిషికి మాటరావడానికి అధిదేవత సరస్వతిగాను, సింహవాహనియై మహిషాసురుని సంహరించిన చాముండి పార్వతీదేవి త్రిమూర్తి స్వరూపిణి అయిన జగన్మాత, ఆదిశక్తిగా, ఈ మూకాంబికాదేవి ఇక్కడ అధిష్టించి ఉంది.

ఈ మూకాంబిక ఆలయంలో రోజుకు మూడుసార్లు, ఉదయం ఏడు గంటలకు, మధ్యాహ్నం పన్నెండుగంటలకు తిరిగి సాయంత్రం ఏడుగంటలకు నివేదన అర్చనలు జరుగుతాయి. పూజకాగానే హారతి ఇస్తారు. ఆ హారతిని దర్శించటం ప్రధాన విషయంగా భావించబడుతోంది. అమ్మవారి ఆలయం ఉన్న ప్రాకారం లోపలనే ఆదిశంకచార్యులవారు శ్రీ చక్రం ధ్యానిస్తూ అమ్మవారిని ప్రత్యక్షం చేసుకున్న స్థలంగా చెప్పబడే ఒక స్థలం ఉంది. ఆ స్థలంలో భక్తులు అందరు వచ్చి కూర్చొని ధ్యానం చేసుకొని వెళతారు.

©KTBS Not to be republished

చూశావా ధనుష్ ఇన్ని విషయాలు తెలిశాక, నీకు కూడా ఈ క్షేత్రాన్ని చూడాలనిపించటం లేదూ! తప్పకుండా ఈ పాటికి నీ మనస్సులో ఆ క్షేత్ర దృశ్యాలు రూపుదిద్దుకొంటున్నాయని అనుకొంటాను. ఈ సారి సెలవుల్లో తప్పక వెళ్ళి ఆ క్షేత్రాన్ని చూసిరాగలవని ఆశిస్తాను. అక్కడ అమ్మ, నాన్న, చెల్లెలు అందరిని అడిగినట్లు చెప్పు.

ఇట్లు,
నీ ప్రియ మిత్రుడు
ధర్మతేజ

చిరునామా
**ధర్మ తేజ**
6వ. తరగతి, ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల
కంబళి బజార్, బళ్ళారి-583101

**సూక్తి :** ''సహనమే విద్య పరమార్థం

**అభ్యాసాలు**

**I కొత్తపదాలు**

| | | |
|---|---|---|
| పుణ్యక్షేత్రం | మహాభైరవి | రామరావణ యుద్ధం |
| కోలమహర్షి | సంజీవిని పర్వతం | అంతర్ధానమై |
| వనమూలికలు | వస్తుతః | మహారణ్యపురం |
| మూకాంబికా | పార్థివలింగం | త్రిమూర్తి స్వరూపిణి |
| శ్రీ చక్రం | జగన్మాత | |

©KTBS Not to be republished

## II అర్థాలు

సందర్శించి = చూచి, వేసవి = ఎండాకాలం, గ్రామం=పల్లె, మూర్ఛపోవుట=స్మృహతప్పి పడిపోవడం, అరణ్యం=అడవి, దట్టము=ఎక్కువగా, త్రి =ముగ్గురు, వస్తుతః=సహజం, ప్రబల శత్రువు=బలమైన శత్రువు, ఆశ్రయం=నివాస స్థలం, పెగలక=మాటరాక, అంతర్థానం=మాయమగుట, చిరస్థాయి=ఎల్లప్పుడు.

## III కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.

**మాదిరి:** జన్మించు × మరణించు

1. సంతోషం ×
2. ఆశ ×
3. ముందు ×
4. కూర్చొను ×
5. దూరం ×
6. శత్రువు ×
7. నవ్వు ×
8. రాత్రి ×
9. సమానం ×

## IV కింది ప్రకృతి పదాలకు వికృతులు రాయండి.

**మాదిరి:** అటవి - అడవి

1. అరుంధతి -
2. క్షేమం -
3. దుఃఖం -
4. నిత్యము -
5. స్థలం -
6. ఆకాశం -
7. దర్శనం -
8. ఆశ -
9. శక్తి -
10. స్వామి -

©KTBS Not to be republished

**V కింది పర్యాయ పదాలు తెలుసుకోండి.**

1. అడవి - వనం, విపినం, అరణ్యం, అటవి.
2. ఆంజనేయుడు - హనుమంతుడు, మారుతి.
3. ఆకాశం - గగనం, మిన్ను, దివి, నింగి, అంబరం.
4. ఇష్టం - ప్రియం, మక్కువ.
5. ఉత్తరం - లేఖ, జాబు.
6. ఉదయం - ప్రభాతం, ప్రాతఃకాలం.
7. జన్మం - ఉద్భవం, పుట్టుక.
8. పరమేశ్వరుడు - శంభుడు, శివుడు.
9. వస్తుతః - ఉన్నదున్నట్లే, సహజం.
10. ఆలయం - నిలయం, గుడి, ఇల్లు.
11. ఆశ్రమం - పర్ణశాల, మఠం.
12. క్షేత్రం - భార్య, వరిమడి.
13. క్షేమం - కుశలం, శుభం.
14. పర్వతం - శ్రీశైలం, కొండ.
15. ప్రజలు - జనులు, సంతానం, లోకులు.

©KTBS Not to be republished

## VI కింది పదాలను కలిపి రాయండి.

**మాదిరి:** విహార + యాత్ర = విహారయాత్ర

| | | | | |
|---|---|---|---|---|
| పుణ్య | + | క్షేత్రం | = | |
| మూర్ఛ | + | పోవు | = | |
| వన | + | మూలికలు | = | |
| అర్ధ | + | చంద్రకారం | = | |
| పరమ | + | ఈశ్వరుడు | = | |
| మహా | + | అరణ్యం | = | |
| శుక్ర | + | ఆచార్యుడు | = | |

## VII కింది ఖాళీలను పూరించండి.

1. కొల్లూరు అనే గ్రామం _______________ జిల్లాలో వుంది.
2. కొల్లూరు చుట్టుప్రక్కల ప్రాంతంలో ఉన్న పర్వతభాగాన్ని _______________ అందురు.
3. పరమేశ్వరుడు ప్రత్యక్షమై తను స్వయంగా రూపుదిద్దిన ఒక _______________ ప్రసాదించాడు.
4. కోలమహర్షి ఆశ్రమంలో ఉన్న _______________ లో ఆవహించుకొని ఉండిపోయింది.
5. మూకాంబికా ఆలయంలో రోజుకు _______________ సార్లు అర్చనలు జరుగుతాయి.

©KTBS Not to be republished

**VIII గుంపుకు చెందని పదం గుర్తించి, రాయండి.**

1. జాబు, పోస్టుమ్యాన్, ఉత్తరం, లేఖ.
2. క్షేమం, శుభం, కుశలం, ఏడ్పు.
3. మిత్రుడు, శత్రువు, స్నేహితుడు, సూర్యుడు.
4. బడి, పాఠశాల, తరగతి, భరణి.
5. వేసవి, ఎండాకాలం, ఉష్ణోగ్రత, వేమన.
6. గ్రామం, గోపురం, పల్లె, కుగ్రామం.
7. పర్వతం, చెట్టు, గిరి, అచలం.
8. ఆలస్యం, అరణ్యం, ఆడవి; నగం
9. పూజారి, ఆలయం, గుడి, ఇల్లు.

**IX కింది ఏకవచన పదాలకు బహువచనాలు రాయండి.**

**మాదిరి:** ఉత్తరం - ఉత్తరాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1. | మిత్రుడు | - | 7. | పాఠం | - |
| 2. | బడి | - | 8. | గుడి | - |
| 3. | గ్రామం | - | 9. | పర్వతం | - |
| 4. | అరణ్యం | - | 10. | ఆశ్రమం | - |
| 5. | ముని | - | 11. | నాలుక | - |
| 6. | దేవత | - | 12. | స్థలం | - |

©KTBS Not to be republished

**X కింది ప్రశ్నలకు ఒకటి లేదా రెండు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. ఉత్తరాలు ఎన్ని రకాలు? అవి ఏవి?
2. పాఠశాల విద్యార్థులు వేసవి సెలవుల్లో ఎక్కడికి వెళ్ళారు?
3. కొల్లూరులో ఎంత జనాభా ఉంది?
4. కొల్లూరు ఎక్కడ ఉంది?
5. కొల్లూరికి ఆ పేరు ఎలా వచ్చింది?
6. లక్ష్మణుడు ఎప్పుడు మూర్ఛపోయాడు?
7. 'కుటాన' పర్వతం అనగా నేమి?
8. కొల్లూరు గ్రామం ఏవిధంగా కనిపిస్తుంది?
9. మహారణ్యపురం అని ఎందుకు పిలిచేవారు?
10. కోలమహర్షి ఆశ్రమాన్ని ఎవరు ఆక్రమించారు?
11. మూకాంబికా అనే పేరు ఎందుకు వచ్చింది?
12. శ్రీచక్రానికి అధిదేవత ఎవరు?
13. మూకాంబికా ఆలయంలో రోజుకు ఎన్నిసార్లు పూజ చేస్తారు? ఎప్పుడు?

**XI కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. కొల్లూరు గ్రామం గూర్చి నాలుగు వాక్యాల్లో వివరించండి.
2. కంహాసురుడు ఎందుకు తపస్సు చేశాడు?
3. శివుడు కంహాసురుడికి ఎందుకు ప్రత్యక్షమౌతాడు?
4. మూకాంబికా దేవాలయంలో నిత్య పూజలు ఏ విధంగా జరుగుతుండేవి?

©KTBS Not to be republished

**XII కింది ఉత్తరంలో లోపించిన భాగాలను సరియైన పదాలతో పూరించండి.**

ప్రియమైన _______ నేను______గా ఉన్నాను. ______ ఎలా ఉన్నావు? మేము వేసవి సెలవుల్లో విద్యార్థులు అందరూ కలసి _______ కు వెళ్ళాము. అక్కడ _________ గ్రామం చూచాము. అది _______ జిల్లాలో ఉంది. అక్కడ _________ వేలకు మించిన జనాభా ఉన్నారు. ఈ క్షేత్రానికి ఆ పేరు ______ అనే ఆయన వల్ల వచ్చింది.

**XIII వెతికి పదాలు కనుగొని రాయండి. (వృత్తంలోని అక్షరాలను ఉపయోగించండి)**

**ఉదా :** శివ

____________ ____________

____________ ____________

____________ ____________

____________ ____________

____________ ____________

వ త్త శి
దే ల వా
యం ఉ డి ఆ
డు శ్ర గు మ
స రం

**XIV కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

1. ఉత్తరం :
2. తపస్సు :
3. ప్రత్యక్షం :
4. పర్వతం :
5. అరణ్యం :
6. ఆక్రమించు :

©KTBS Not to be republished

7. మరణం :

8. యుద్ధం :

**XV పోస్టు ఆఫీసులో ఏమేమి దొరుకుతాయి? కింద రాయండి.**

| | | |
|---|---|---|
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |
| ________ | ________ | ________ |

**XVI విద్యార్థులకు సూచనలు :**

1. ఉత్తరాలు క్షేమ సమాచారాలకే కాదు, ఇంకా చాలా విషయాలు చేస్తాయి. అందుకే మీకు పెద్దలు, మిత్రులు రాసిన ఉత్తరాలు జాగ్రత్తగా దాచుకోండి.
2. మీకు నచ్చిన అంశాలు మీ మిత్రులకు లేఖ ద్వారా తెలియజేయండి.
3. ఈ మధ్య మీరు దర్శించిన స్థలము / ఊరు గూర్చి మిత్రునికి / మిత్రురాలికి లేఖ రాయండి.

**XVII ఉపాధ్యాయులకు సూచనలు.**

1. అన్ని రకాల లేఖల గూర్చి విద్యార్థులకు తెలియజేయండి.
2. గాంధీ, నెహ్రూ వంటి ప్రముఖ నాయకులు రాసిన లేఖల గూర్చి విద్యార్థులకు పరిచయం చేయండి. పాఠశాల, గ్రంథాలయాల్లో అటువంటి లేఖ గ్రంథాలను అందుబాటులో ఉంచండి.

**సూక్తి :** "మంచి పని చేయడానికి ఏ సమయమైనా మంచి సమయమే.

©KTBS Not to be republished


# పాఠం - 13

## తెలుగు పూలు

నార్ల చిరంజీవి

1. మధుర మధురమైన మనభాష కంటెను
చక్కనైన భాష జగతిన లేదు
తల్లి పాలకంటె తనయులకే పాలు
బలము నీయగలవు? తెలుగు బిడ్డా!

2. శ్రద్ధ లేనియెడల చదువు సాములు రావు
శ్రద్ధయున్న రాని చదువు లేదు
శ్రద్ధ కలిగెనేని చంద్రమండల యాత్ర
సులభ సాధ్యమే యగు తెలుగు బిడ్డా!



©KTBS Not to be republished

3. ఉన్నవాని చదువు ఊరేగబోవదు
లేనివాని చదువు హీనపడదు
చెఱకువంటి చదువు చేరి తినిన నోట
తీపి రసమే చిందు తెలుగు బిడ్డా!

4. కోట్లు ఖర్చు చేసి గుళ్ళు కట్టింతురు
కూడు లేనివారి గోడు వినరు
పాపమెల్ల జేసి వట్టి పూజలు చేయ
ఫలిత మేమి కలదు తెలుగు బిడ్డా!



5. జన్మ భూమి కంటే స్వర్గంబు వేరేది
మాతృభాష కంటే మధుర మేది
కన్నతల్లి కంటే ఘనదైవమింకేది
తెలియుమయ్య నీవు తెలుగు బిడ్డా!

**సూక్తి :** మనిషికి వచ్చిన పోనివి మూడు 1) కీర్తి 2) జ్ఞానం 3) విద్య

## అభ్యాసాలు

**I సారాంశాలు :**

1. ఓ తెలుగు బిడ్డా! బిడ్డలకు తల్లి పాల కంటె శ్రేష్ఠమైన పాలు మరొకటి లేవు. అలాగే మన తెలుగు భాషకంటే తీయనైన భాషగాని, చక్కనైన భాషగాని ఈ జగత్తులో మరొకటి లేదు.

2. ఓ తెలుగు బిడ్డా! ఏ కార్యాన్ని సాధించాలన్నా శ్రద్ధ అవసరం. చదువు సాములు రావాలంటే శ్రద్ధ కావాలి. శ్రద్ధ ఉంటే ఎలాంటి పనినైనా సాధించవచ్చు. అలాగే చంద్రమండలంపై కూడా కాలుమోపవచ్చు.

©KTBS Not to be republished

**3.** చెరుకును ధనవంతుడు తిన్నా, పేదవాడు తిన్నా తియ్యగానే ఉంటుంది. అలాగే ఉన్నవాని చదువు, లేనివాని చదువు సమానమే.

**4.** ఓ తెలుగు బిడ్డా! పాపులు కోట్లు ఖర్చుచేసి గుళ్ళను, గోపురాలను కట్టిస్తారు. కాని పేదసాదలను గూర్చి ఆలోచించరు. పాపిష్టి సొమ్ములతో పూజలు చేసినంత మాత్రాన ఫలితముండదు కదా!

**5.** ఓ తెలుగు బిడ్డా! జన్మభూమిని మించిన స్వర్గం, తల్లి భాష కంటే తీయనైనది, తల్లిని మించిన మరో దైవం ఈ లోకంలో లేదనే విషయాన్ని తెలుసుకో!

## II కొత్త పదాలు.

మధురం, జగతి, తనయులు, గోడు, హీనపరచు, దైవం

## III అర్థాలు.

మధురం=తియ్యదనం, జగతి=లోకం, తనయులు=కుమారులు, కొడుకులు, చంద్రమండలం=అంతరిక్షంలోని భూమికి ఉపగ్రహం, హీనపరుచు=కించపరుచు, చిందుట=వెలువడుట, కట్టించు= నిర్మించడం, గోడు=బాధ, మాతృభాష=అమ్మ ఒడి నుండి నేర్చుకొను భాష, ఘనమైన= గొప్పదైన.

## IV కింది ఖాళీలను పూరించండి.

1. మాతృభాష కంటే చక్కనైన భాష ____________________ లేదు.
2. శ్రద్ధ లేనియెడల ____________ మరియు ____________ రావు.
3. శ్రద్ధ కలిగెనేని ____________________ యాత్ర సులభ సాధ్యమె.
4. కూడు లేనివారి ____________________ వినరు.
5. పాపములెల్ల జేసి ________________ లు చేయ ఫలిత మేమి?

©KTBS Not to be republished

**V కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. మన భాష ఎలాంటిది?
2. శ్రద్ధ వల్ల కలిగే లాభమేమి?
3. జన్మభూమి దేని కంటే గొప్పది?
4. తల్లి పాలు ఎవరికి బలాన్ని ఇస్తాయి?

**VI కింది ప్రశ్నలకు రెండు లేదా మూడు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. శ్రద్ధ వల్ల కలిగే సాధ్యాసాధ్యాలను వివరించండి?
2. జన్మభూమి, మాతృ భాషల విశిష్టతలను తెల్పండి?
3. ఉన్నవాని చదువు, లేనివాని చదువులు ఎలా ఉంటాయి?
4. దానధర్మాలు చేయక, గుళ్ళు గోపురాలు కట్టించిన వాని ఫలితాలెలా ఉంటాయి?

**VII కింది పద్య పాదాలను పాదభంగం లేకుండా పూరించండి.**

1. శ్రద్ధ లేనియెడల ______________________

______________________

______________________

______________________ యగు తెలుగు బిడ్డా!

2. ఉన్నవాని చదువు ______________________

______________________

______________________

______________________ చిందు తెలుగు బిడ్డా!

© KTBS Not to be republished

3. జన్మభూమి కంటే ______________________________

______________________________

______________________________

______________________________నీవు తెలుగు బిడ్డా!

**VIII కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

1. శ్రద్ధ ×
2. సులభం ×
3. ఉన్నవాడు ×
4. తీపి ×
5. పాపం ×
6. బలం ×

**IX కింది పదాలను విడదీసి రాయండి.**

**ఉదా:**-మధురమైన = మధురము + ఐన

1. చక్కనైన =
2. పాపమెల్ల =
3. శ్రద్ధయున్న =
4. కలిగెనేని =
5. ఊరేగబోవదు =

©KTBS Not to be republished

**X కింది వాటికి సమానార్థక పదాలు రాయండి.**

1. మధురం =
2. శ్రద్ధ =
3. ఉన్నవాడు =
4. లేనివాడు =
5. గోడు =

**XI కింది పదాలకు జంట పదాలను రాయండి.**

**ఉదా:-** చదువుసాములు

1. గుళ్ళు ________
2. అన్న ________
3. పాప ________
4. వెలుగు ________
5. తల్లి ________
6. భార్యా ________
7. రేయి ________
8. కాల ________

**XII కింది ప్రకృతి-వికృతులను తెలుసుకోండి.**

1. భాష - బాస
2. విద్య - విద్దె
3. శ్రీ - సిరి
4. ఆకాశము - ఆకసము
5. సందేహము - సందియం
6. చదువు - సదువు

©KTBS Not to be republished

**XIII కింది నుడికారాలు తెలుసుకోండి.**

1. మొక్కై వంగనిది ______ ______ వంగునా!

2. అడుసు తొక్కనేల ______ ______ కడగనేల.

3. మారని కాగితానికి ______ ______ ______ ఎక్కువ.

4. ఇంట గెలిచి ______ ______ గెలవాలంట.

5. దూరపు ______ ______ ______ నునుపు

✽ ✽ ✽

©KTBS Not to be republished

# పాఠం - 14

## జానపద కళలు-సాహిత్య వర్ణన

జనపదము అనగా పల్లెఅని అర్థం. ఈ పల్లె ప్రజలే జానపదులు. వారు పాడుకునే పాటలను జానపద గీతాలనీ, వారు ప్రదర్శించే కళారూపాలను జానపద కళారూపాలనీ, వారు చెప్పే కథలను జానపద కథలనీ అంటారు. తెలుగు దేశంలోని జానపద కళారూపాలు భారత దేశంలో మరెక్కడా లేవు. ఇవి ప్రజల మధ్యనే పుట్టి, దినదిన ప్రవర్థమానం అవటం మూలంగా బహుళ ప్రచారం పొంది, జనాదరణ పొందాయి. ఇవి సామాజిక పరంగా, రాజకీయ పరంగా పెనవేసుకుపోయి, చెక్కు చెదరకుండా ఇప్పటికీ అలా నిలిచి ఉన్నాయి. కొన్ని మాత్రం కాలగర్భంలో కనుమరుగయిపోయాయి. జనపదాల్లో నివసించే వారిమధ్య ఉద్భవించి, వారి మానసిక భావనా స్వరూపాన్ని సుఖదుఃఖాలను యధాతథంగా, జానపదులు, కథల రూపంలో ప్రదర్శించేవారు. తెలుగు సీమ ప్రాచీన కళలకు పునాది. ఆంధ్రుల సంస్కృతి, ఆచార వ్యవహారాలు వీటి వల్ల తెలుస్తాయి. నాగరికత పేరున మనం అంతగా ఆదరణ చూపక పోయినప్పటికీ పల్లెవాసులు మాత్రం ఈ నాటికీ జానపద కళల పట్ల మొగ్గు చూపుతున్నారు. ఈ జానపద కథలు కేవలం వినోదానికి మాత్రమే కాకుండా విజ్ఞాన సముపార్జనకు, ఆహార సముపార్జనకు కూడా ఎంతగానో ఉపయోగ పడుతున్నాయి. మానవుడు తన మనుగడ కోసం గుంపుగా పని చేసే సమయాలలో ఈ కళలు ఉద్భవించాయని క్రమంగా గీతానికి నృత్యం, వాయిద్యంతోడుగా జానపద నాటకం, కథలు ప్రారంభమయినాయి, జానపదులు పనులు చేస్నేటప్పుడు కష్టం తెలియకుండా వారికి పాటలు పుట్టాయి. అలా పుట్టిన ఈ కళలు మానవుల అనుభవాలకు మానసిక చైతన్యానికి ప్రతీకలైనవి.

©KTBS Not to be republished

జానపద కళలను మూడు విభాగాలుగా విభజించారు. అవి 1. జానపద సంగీతం, 2. జానపద నృత్యం, 3. జానపద రూపకం. పూర్వకాలంలో రాజులు,సంపన్నులు, జమీందారులు వీటిని పోషించేవారు. ఇప్పుడు గ్రామీణ ప్రజలు కొంత వరకు వీటిని ప్రదర్శిస్తూ ఉదరపోషణ చేసుకొంటున్నారు. ఈ నాటి నగర నాగరిక ప్రజలు విద్య, వైజ్ఞానిక రంగాలలో ఎంతో ప్రగతిని సాధించిన కారణంగా పట్టణాలలో చాలావరకు ఆచరణ తగ్గి పోయింది. ఈ కళారూపాలు అనేక రకాలుగా వున్నప్పటికీ, కొన్ని మాత్రమే పొందుపరచబడ్డాయి. హరికథలు, జముకుల కథలు, పిచ్చుక కుంటలవారు, వీధినాటకాలు, కురవంజి యక్షగానం, పగటి వేషాలు, జంగం కథలు, కోలాటం, గంగిరెద్దులు, పులివేషాలు, తోలు బొమ్మలు, చెక్కభజనలు మొదలగు ఇంకా అనేక జానపద కథలు కోకొల్లలుగా ఉండేవి. నేడు కొన్నింటిని మాత్రం పల్లెల్లో ఆచరణలో ఉన్నాయి.

**హరికథలు:-** ఒకే వ్యక్తి కథను నడుపుతూ మూడు గంటలసేపు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేస్తుంటాడు. అత్యుత్తమ కళారూపంలో మధుర గానంతో లయ, తాళం, వచనం తప్పకుండా అభినయంతో నృత్యం చేస్తూ, ఒకదాని కొకటి పోటీనా అన్నట్లు కథను నడిపిస్తాడు. శ్రీ ఆదిభట్ల నారాయణ దాసుగారు ఈ జానపదకళ అయిన హరికథను చెబుతూనే హరికథా పితామహుడుగా పేరు పొందడమే కాక తన తదనంతరం మరో ఏబది మంది శిష్యులను తయారు చేశారు.

**జముకుల కథలు:-** కాకతీయ కాలంలో బతుకమ్మ, కాకతమ్మ మొదలైన కథలు భక్తి పారవశ్యంగా చెప్పేవారు. ఈనాటికీ తూర్పు-పశ్చిమ గోదావరి జిల్లాలలోనూ, విశాఖ జిల్లాలోనూ, శృంగార రసం ఒలికించే సన్నివేశాలను కల్పించి హృదయాలు స్పందించేలా చెబుతారు. సంగీత, సాహిత్య, వాయిద్య, నృత్య సమ్మేళనాలతో జముకుల కథలు కలసి వుంటాయి. ఈ జముకుల కథలలో కథకుడు తాళం వేస్తూ కథను నడిపిస్తాడు.

©KTBS Not to be republished



**తోలు బొమ్మలాట:-** తోలు బొమ్మలాటలు మహారాష్ట్ర ప్రాంతంలో ఎక్కువగా ప్రదర్శించేవారు. కాలక్రమేణ నిదానంగా మిగిలిన అన్ని ప్రాంతాలకు వ్యాపించాయి. ఈ ఆటలు పిల్లలు ఎక్కువగా ఇష్టపడతారు. తోలు బొమ్మలు వేషాలు వేసుకొని, పండుగ సందర్భాలలో వీధి వీధులు తిరుగుతారు. పండుగల సమయంలోనూ జాతరల సమయంలోనూ తోలు బొమ్మలాటలు ఎక్కువగా కనిపిస్తాయి.

**పిచ్చుక కుంటలవారు:-** ఆయా వంశాల గోత్ర నామాలను వర్ణిస్తూ పల్నాటి వీరచరిత్ర, కాటమరాజు కథ మొదలగు వీరకథలను చెబుతుంటారు. వీరరసం ఎక్కువగానూ నవరసాలను కలుపు కొంటూ వెళుతుంటారు. వారు తమ వృత్తి ధర్మాలను పాటిస్తూ, జనుల వంశాల గోత్ర నామాలను వర్ణిస్తూ సుఖంగా తమ జీవనం గడిపేవారు.

**పగటి వేషాలు:-** పగటి పూట వేషాలు వేసుకొని వీధులలో ప్రదర్శనలిస్తుంటారు. కాకతీయ యుగంలో యుగంధరుడు పిచ్చివాడుగా నటించి (పగటి వేషంతో) "ఢిల్లీ సుల్తాన్‌ను పట్టుకు పోతాను అంటూ ఢిల్లీ సుల్తానులను జయించాడు. ఇదే విధంగా పాములవారు, కుమ్మరివారు, కొమ్ముదాసు, ఎరుకుల వేషం, దొమ్మరి వేషం, కోయవేషం, ఫకీరు

వేషం, అత్తాకోడళ్ల సంవాదం, గొల్లభామ, భట్రాజుల వేషం, బుడ బుక్కల వేషం, లంబాడీలు, పిల్లల దొరలు, ఇలా ఎన్నెన్నో జానపద కళారూపాలు ఉన్నాయి. తెలుగువారి జానపద కళారూపాల్లో తేడాలున్నా భాషల్లో వైవిధ్యమున్నా ప్రాంత-ప్రాంతానికి కళలతో తేడాలున్నప్పటికీ సంస్కృతి సంప్రదాయాలకు అద్దం పడుతున్నాయి.

## అభ్యాసాలు

### I కొత్త పదాలు.

జానపదం, కళారూపాలు, కాలగర్భం, పూర్వరూపం, వీధినాటకం, పగటి వేషం, తోలు బొమ్మలు, పట్టుగొమ్మ.

### II అర్థాలు.

సంస్కృతి = నాగరికత, పల్లెవాసులు = పల్లెలలో నివసించే ప్రజలు, జీవించడం = బ్రతకడం, ధ్వని = శబ్దము, కాలగర్భం = భూమిలో కలిసిపోవుట, ఉదరపోషణ = పొట్టపోషణ, కో కొల్లలు = అనేకములు, ప్రేక్షకులు = ప్రజలు, జాతరలు = సంబరాలు.

### III కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.

1. జనపదమంటే ఏమిటి?
2. జానపద కళలను ఎన్ని విభాగాలుగా విభజించారు. అవి ఏవి?
3. హరికథా పితామహుడు ఎవరు?
4. కాకతీయుల కాలంలో ప్రచారంలో నున్న కథలు ఏవి?
5. గోత్ర నామాలను ఎవరు వర్ణించేవారు?

©KTBS Not to be republished

**IV కింది ఖాళీలను పూరించండి.**

1. కాలగర్భంలో ____________________ పోయాయి.
2. తెలుగు సీమ ప్రాచీన ____________________ పునాది .
3. ప్రేక్షకులను ____________________ చేస్తుంటాయి.
4. తోలు బొమ్మలాటలు ____________________ ప్రాంతంలో ఎక్కువ.
5. ఢిల్లీ సుల్తానులను ____________________.

**V కింది ప్రశ్నలకు ఐదు లేక ఆరు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. ఆంధ్రుల సంస్కృతి ఎలా అభివృద్ధి చెందినది?
2. హరికథ అంటే ఏమిటి? హరికథను ఎలా చెబుతారో రాయండి.
3. తోలు బొమ్మలాట గురించి రాయండి.
4. పగటి వేషాల గురించి రాయండి.

**VI కింది వాటిని జతపరచి రాయండి.**

| 'అ' | 'ఆ' |
|---|---|
| 1. కళలకు | అ) ఆదిభట్ల నారాయణదాసు |
| 2. తోలుబొమ్మ | ఆ) సంప్రదాయాలు |
| 3. జానపద కళలు | ఇ) ధర్మం |
| 4. సంస్కృతి | ఈ) ఆటలు |
| 5. వృత్తి | ఉ) పునాది |

©KTBS Not to be republished

**VII కింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

1. సుఖం ×
2. పగలు ×
3. కథ ×
4. ప్రాచీనం ×
5. నవ్వుట ×

**VIII కింది పదాలు కలిపి రాయండి.**

1. జన + ఆదరణ =
2. కళ + రూపాలు =
3. పగటి + వేషాలు =
4. అతి + ఉత్తమ =
5. ఏమి + అంటిని =

**IX కింది పదాలను సొంత వాక్యాలలో రాయండి.**

1. దేశ దిమ్మరులు :
2. మంత్రముగ్ధులు :
3. శృంగార రసం :
4. వేషాలు :
5. జాతరలు :
6. గోత్రనామాలు :

©KTBS Not to be republished

## X విద్యార్థులకు సూచనలు

1. మీ ఊరిలో ప్రదర్శించిన ఏదేని జానపద కళ గురించి రాయండి.
2. మంచి ప్రదర్శనను చూచినప్పుడు, కళాకారులను అభినందించండి.

## XI ఉపాధ్యాయులకు సూచనలు.

1. తోలుబొమ్మలను అట్టపై గీసి, కత్తరించి చూపించండి.
2. విద్యార్థులలో జానపద కళల పట్ల ఆసక్తి కలిగించే బొమ్మలను తయారు చేయించండి.
3. విద్యార్థులతో కొన్ని తోలుబొమ్మలను తయారు చేయించండి.

✻✻✻

©KTBS Not to be republished

# పాఠం - 15

## వరకట్నం

''పెండ్లి కుమారునికి అత్తమామలు ఇచ్చే కానుకల్ని ''వరకట్నం అంటారు.

పూర్వ కాలంలో ''కన్యాశుల్కం ఉండేది. ఇప్పుడు కూడా కొన్ని తెగలలో ధనమిచ్చి కన్యలను వివాహం చేసుకొనే ఆచారముంది. దీనినే ''కన్యాశుల్కం అంటారు. క్రమంగా కన్యాశుల్కం అంతరించి, నేడు ''వరకట్నం అనే దురాచారం సమాజంలో విశ్వరూపం దాల్చి, దేశాన్ని పట్టి పీడిస్తోంది. ఈ దురాచారం వల్ల ఎందరో ఆడపిల్లల బ్రతుకులు బుగ్గిపాలవుతున్నాయి. సంఘంలో స్త్రీ-పురుషులు సమానం, కానీ సృష్టి ధర్మాన్ని అనుసరించి కొన్ని ప్రత్యేక పరిస్థితులలో స్త్రీ పురుషునిపైన ఆధార పడటం తప్పడం లేదు. పురుషుల సంఖ్య సంఘంలో తక్కువగా ఉండటం కూడా వరకట్న దురాచారానికి కారణమైంది.

ఈ సృష్టిలో వేదకాలం నుండి స్త్రీకి గురుతరమైన భాధ్యత ఇవ్వబడింది. స్త్రీ తన ఇల్లు దిద్దుకోవడం, సంతానాన్ని అభివృద్ధి చేయడం, కష్ట సుఖాలలో, ధర్మార్థ కామమోక్షాలలో భర్తకు తోడూనీడగా వుండటమనేది జరుగుతోంది. బాల్యంలో తల్లితండ్రులు, యౌవనంలో భర్త, ముసలితనంలో కొడుకుల సంరక్షణలో తన జీవితాన్ని గడుపుతోంది. స్త్రీకి పురుషుని అండ ఎంత అవసరమో, తోడు కూడా అంతే అవసరం. పరస్పర సహాయ సహకారాలు తప్పని సరి. అందువల్ల వివాహ సమయంలో కట్నం తీసుకొని స్త్రీని భార్యగా స్వీకరించడం సిగ్గుచేటు. తనను తాను ఆ విధంగా కట్నానికి అమ్ముడు పోవడం మగవానికి అవమానకరం. స్త్రీ సృష్టికి మూలం. అలాంటి స్త్రీని అవమానించడం తగదు.

©KTBS Not to be republished

వరకట్నం అనే రక్కసి కోరల్లో బలవుతున్నది ముఖ్యంగా మధ్య తరగతి కుటుంబాలవారే. ఆడపిల్ల యుక్త వయస్సుకు రాగానే పెళ్ళి ప్రయత్నాలు ప్రారంభించి, తగిన వరుని కోసం అన్వేషణ ప్రారంభిస్తారు. కుటుంబ పరిస్థితి, చదువు, హోదా, ఉద్యోగం, సంపాదన, అంద-చందాలు మొదలైన వాటిని పరిగణించి వరకట్నం కూడా పెరుగుతోంది.

మన దేశంలో కుల, మత తారతమ్యాలు లేకుండా అందరూ వరకట్న కబంధ హస్తాలలో చిక్కి నలిగిపోతున్నారు. తమ కుమార్తెల భవిష్యత్తు కోసం యుక్త వయస్సు దాటి పోక ముందే వివాహం చేయాలనే సంకల్పంతో ఉన్న ఇంటిని, ఆస్తిపాస్తులను తెగనమ్మి ఆడపిల్లల పెళ్ళిళ్ళు చేస్తున్నారు. వివాహానంతరం కన్యాదాతలు అప్పుల పాలై కష్టాల ఊబిలో కూరుకుపోతున్నారు.

©KTBS Not to be republished



ఒక్కొక్క సారి వధువు తండ్రి ఇస్తామని వాగ్దానం చేసిన కట్నాన్ని పూర్తిగా వివాహ సమయంలోనే ఇవ్వలేకపోతే పీటల మీదపెళ్ళి

ఆగిపోవడమేగాక, ఆడపిల్ల భవిష్యత్తు నాశనమైపోతుంది. ఒక వేళ పెండ్లి జరిగినా! ఆడపిల్లకు అత్తవారింట్లో సుఖముండదు. కట్నం కోసం అత్తలు పెడుతున్న పోరు దుర్భరం. భర్త పెట్టే కష్టాలు అమానుషం. ఈ బాధలు పడలేక ఎంతో మంది స్త్రీలు నరకయాతలను అనుభవిస్తున్నారు. ఆత్మ హత్యలు చేసుకోవడమో, హత్య చేయబడటమో జరుగుతోంది. వేద భూమియైన భారత భూమికిది అవమానకరం.

వరకట్న దురాచారాన్ని సమూలంగా నిర్మూలించాలి. కన్యాశుల్క దురాచారాన్ని రూపుమాపడానికి ''గురుజాడ అప్పారావు ''కన్యాశుల్కమనే నాటకాన్ని రచించినట్లు, వరకట్న దురాచారాన్ని రూపుమాపడానికి ''కాళ్ళకూరి నారాయణరావుగారు ''వరవిక్రయమనే నాటకాన్ని రచించారు. ''చిలకమర్తి లక్ష్మీనరసింహంగారు తమ ప్రహసనాలలో ''దశమగ్రహమనే కథానికలో ఈ దురాచారాన్ని సున్నితంగా విమర్శించారు. అయినా ఈ దురాచారం సంఘంలో రూపుమాసిపోకపోగా ఎవరు ఎంత ఎక్కువ కట్నం తీసుకొంటే వాడికి సంఘంలో అంత గౌరవ, మర్యాదలు అనే అభిప్రాయం కలగటం దురదృష్టకరం, జుగుప్సాకరం.

నేడు ఆడపిల్ల పుట్టిందనగానే తల్లిదండ్రులు గుండెలు అవిసిపోతున్నాయి. దానికి కారణం సమాజంలో స్త్రీకి తగిన రక్షణ. గౌరవం లేకపోవడమే. ఉపన్యాసాల్లో తప్ప వాస్తవంగా స్త్రీలపట్ల గౌరవం అంతగా లేదనేది నగ్న సత్యం.

ఈ దురాచారాన్ని సమూలంగా నిర్మూలించడానికి అటు ప్రభుత్వం, ఇటు యువతరం కంకణం కట్టుకోవాలి. కట్నాన్ని నిషేధిస్తూ ప్రభుత్వం శాసనాలు చేసి, చేతులు దులిపేసుకొంది. కానీ దానివల్ల ప్రయోజనం శూన్యం. సామాజిక పరివర్తన రావాలి, యువకులు మానసిక పరి వర్తన కలిగి, ఈ దురాచారాన్ని తిరస్కరించేటంతవరకు కొనసాగుతూనే ఉంటుంది.

©KTBS Not to be republished

ఆడపిల్లలు కూడా చదివి, ఉద్యోగాలు చేసి, ఆర్థికంగా తమ కాళ్ళపై తాము నిలబడాలి. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలకు ఆస్తిలో సమాన వాటాను ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇక్కడ ఆదేశాలు కాదు, ఆచరించటం కావాలి. ఆడపిల్లలు తమకు నచ్చిన వ్యక్తిని జీవిత భాగస్వామిగా ఎన్నుకొనే హక్కును, స్వేచ్ఛను ఇవ్వాలి. వర్ణాంతర, మతాంతర వివాహాలను ప్రోత్సహించాలి. ఈ ప్రయత్నాలను చేసిన నాడు అనాగరికమైన ఈ వరకట్న దురాచారాన్ని నిర్మూలించడానికి అవకాశం ఉంటుంది.

| |
|---|
| **సూక్తి :** మనిషికి వచ్చేవి, పోయేవి మూడు 1. పేదరికం 2. వ్యాధి 3.డబ్బు |

## అభ్యాసాలు

### I కొత్త పదాలు

వరుడు, దురాచారం, పరిగణించుట, బహుమతి, సంకల్పం, అమానుషం, వరకట్నం, అన్వేషణ

### II అర్థాలు

వరుడు = పెండ్లి కొడుకు, వధువు =పెండ్లికుమార్తె, బహుమతి = కానుక, వరకట్నం = వరునికి ఇచ్చేధనం, కన్యాశుల్కం = కన్యకు ఇచ్చే డబ్బు, దురాచారం = చెడ్డ ఆచారం, తారతమ్యాలు = భేదాలు, వ్యత్యాసాలు, సంకల్పం = ఆలోచన (ప్రయత్నం), తారతమ్యాలు = భేదాలు (వ్యత్యాసాలు), జుగుప్సాకరం = అవమానకరం, అమానుషం= ఘోరం, పరివర్తన = మార్పు.

©KTBS Not to be republished

**III కింది ఖాళీలను పూరించండి.**

1. సృష్టిలో ________ కాలం నుండి స్త్రీకి గురుతరమైన బాధ్యతుంది.
2. ''గురజాడ అప్పారావు రచించిన నాటకం ________________.
3. ''వరవిక్రయం నాటకాన్ని రచించిన వారు ________________.
4. ఆడపిల్లకు ____________________ సుఖముండదు.
5. కన్యకు ఇచ్చే ధనాన్ని __________________ అంటారు.

**IV కింది వాటిని జతపరచి రాయండి.**

| అ | ఆ |
|---|---|
| 1. కన్యాశుల్కం | (a) చిలకమర్తి లక్ష్మీనరసింహం |
| 2. వరవిక్రయం | (b) గురజాడ అప్పారావు |
| 3. దశమ గ్రహం | (c) కాళ్ళకూరి నారాయణరావు |
| 4. బాల్యంలో | (d) కుమారులు |
| 5. ముసలితనంలో | (e) తల్లితండ్రులు |

**V కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. వరకట్నం అంటే ఏమిటి?
2. వరకట్నం రక్కసి కోరల్లో బలవుతున్నది ఎవరు?
3. చిలకమర్తి ''లక్ష్మీనరసింహంగారు'' రచించిన కథానిక ఏది?
4. యౌవనంలో స్త్రీ ఎవరి మీద ఆధారపడుతుంది?
5. ''దశమగ్రహం'' అనగా ఎవరు?

©KTBS Not to be republished

**VI కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాలలో సమాధానాలు రాయండి.**

1. సృష్టిలో స్త్రీకి ఉన్న గురుతర బాధ్యత వివరించండి?
2. వరకట్న రక్కసి కోరల్లో మధ్య తరగతి ఆడపిల్లల తల్లితండ్రులు ఎలా బలవుతున్నారు? వివరించండి.
3. వరకట్న దురాచారానికి కారణాలు తెల్పండి?
4. వరకట్నాన్ని నిర్మూలించుటకు ఆడపిల్లకు ఎలాంటి స్వేచ్ఛను ఇవ్వాలి?
5. కట్నకానుకల దురాచారాన్ని నిర్మూలించుటకు ప్రభుత్వ పాత్ర తెల్పండి?

**VII కింది పదాలకు వ్యతిరేక పదాలు రాయండి.**

1. ఆచారం ×
2. స్వీకరించడం ×
3. సహాయం ×
4. అదృష్టం ×
5. ప్రయోజనం ×
6. అభిప్రాయం ×
7. నాగరికత ×
8. ప్రయత్నం ×
9. వాస్తవం ×
10 నరకం ×

©KTBS Not to be republished

**VIII కింది పదాలను విడదీసి రాయండి.**

**ఉదా:-** దురాచారం = దుర + ఆచారం

1. వివాహానంతరం =
2. ధర్మార్థములు =
3. తెగనమ్మి =
4. అత్తవారింట్లో =
5. సుఖముండదు =

**IX కింది పదాలతో సొంత వాక్యాలు రాయండి.**

పెండ్లి :

గౌరవం :

కులాంతరం :

తోడూనీడ :

స్వేచ్ఛ :

దురాచారం :

**X కింది పదాలకు జంట పదాలు రాయండి.**

1. స్త్రీ __________ 2. కష్ట __________

3. అండ __________ 4. కుల __________

5. అంద __________ 6. అన్న __________

©KTBS Not to be republished

**XI కింది ప్రకృతి-వికృతులను తెలుసుకోండి.**

1. కుమారుడు - కొమరుడు
2. ప్రాణము - పానము
3. కన్య - కన్నె
4. వృద్ధి - వడ్డీ
5. కులము - కొలము
6. ప్రభుత్వం - పబుత

**XII కింది నుడికారాలు తెలుసుకోండి.**

1. నిజం దేవుడు □□□ నీరు □□□□□
2. పిట్ట కొంచెం □□ ఘనం
3. ఉట్టికి ఎగురలేనమ్మ □□□□ ఎగురునా!
4. తన కోపమే తన □□□
5. పంచే కొద్దీ పెరిగేది □□

✽ ✽ ✽

©KTBS
Not to be republished

## పాఠం - 16

# కలసిపాడుదాం-తెలుగుపాట

శ్రీశ్రీ పూర్తిపేరు శ్రీరంగం శ్రీనివాసరావు. శ్రీశ్రీ క్రీ.శ.1910లో విశాఖపట్టణంలో జన్మించాడు. ఎనిమిదవ ఏట నుంచే శ్రీశ్రీ రచన ప్రారంభించాడు. పద్దెనిమిదవ ఏట 'ప్రభవ' కావ్యం వెలువడించాడు. 'మహాప్రస్థానం' అనే కావ్య సంపుటితో శ్రీశ్రీ మహాకవిగా గుర్తింపు పొందాడు. పేదలు, పతితులు, పీడితులు శ్రీశ్రీ రచనలలో ప్రధాన వస్తువు. ప్రభవ, మహాప్రస్థానం ఖడ్గసృష్టి, మరోప్రస్థానం, మొదలైనవి శ్రీశ్రీ గారి ముఖ్యమైన రచనలు. శ్రీశ్రీ 1983లో మరణించాడు,


కలసి పాడుదాం తెలుగుపాట
కదలి సాగుదాం వెలుగుబాట
తెలుగువారు నవజీవన నిర్మాతలనీ
తెలుగు జాతి సకలావనికే జ్యోతియనీ.....॥కలసి॥

కార్యశూరుడు వీరేశలింగం
కలం పట్టి పోరాడిన సింగం
దురాచారాల దురాగతాలను
తుదముట్టించిన అగ్నితరంగం
అదుగో అతడే వీరేశలింగం.....
॥కలసి॥



©KTBS Not to be republished

మగవాడెంతటి ముసలాడైనా
మళ్ళీ పెళ్ళికి అర్హత వుంటే
బ్రతుకే తెలియని బాలవితంతువు
కెందుకు లేదా హక్కంటాను....||కలసి||



చేతికి గాజులు తొడిగాడు
చెదిరిన తిలకం దిద్దాడు
మోడువారిన ఆడబ్రతుకుల
పసుపుకుంకుమ నిలిపాడు.....||కలసి||

అదుగో అతడే గురజాడ
మంచి చెడ్డలు లోకమందున
ఎంచి చూడగ రెండె కులములు
మంచి యన్నది మాలయైతే
మాలనేనౌతాను అన్నాడు....||కలసి||

**అభ్యాసాలు**

## I సారాంశాలు

1. తెలుగు వారు నవజీవన నిర్మాతలనీ, తెలుగు జాతి ప్రపంచానికంత జ్యోతి లాంటిదనీ, మనమందరం కలసి తెలుగు పాటను గళమెత్తి పాడుతూ, వెలుగు బాటలో ముందుకు సాగిపోదాం అని పద్య రచయిత శ్రీశ్రీ గారు మనల్ని ప్రోత్సహించారు.

©KTBS Not to be republished

2. కార్యశూరుడైన వీరేశలింగం కత్తులు కటారులే కాక కలం పట్టి కవితలతో పోరాడిన సింహమని, దురాచారాలను, దురాగతాలను రూపుమాపిన అగ్నిజ్వాల అని వీరేశలింగం గారిని శ్రీశ్రీ కొనియాడారు.

3. భార్య చనిపోయిన మగవాడెంత ముసలి వాడైనా మళ్ళీ పెళ్ళి చేసుకునేందుకు అర్హత వుంటే, సంసారం అంటేనే తెలియని బాల వితంతువుకు ఆ హక్కు ఎందుకు ఉండకూడదు.

4. బాల వితంతువుల చేతికి గాజులు తొడగించి, వారి నుదుట తిలకం దిద్ది వారికి మళ్లీ వివాహాలు జరిపించి, మోడు బారిన వారి బతుకుల్లో పసుపు కుంకుమ నిలిపిన మహనీయులు వీరేశలింగంగారు.

5. ఈ లోకంలో మంచి చెడు అని రెండే రెండు కులాలున్నాయి. మంచి అనేది 'మాల' అయితే నేను మాల నౌతాను అన్నది గురజాడ అని శ్రీశ్రీ పేర్కొన్నాడు.

**II కొత్తపదాలు.**

నవజీవనం, దురాచారం, పసుపు, కుంకుమ, నిర్మాత, దురాగతం, జ్యోతి, అగ్నితరంగం, కార్యశూరుడు, అర్హత, సింగం, మోడువారిన.

**III అర్థాలు.**

నవజీవనం = కొత్త జీవనం, నిర్మాత = నిర్మించువాడు, జ్యోతి = ప్రకాశం, వెలుగు, సింగం = సింహం, బాల వితంతువు = భర్త చని పోయిన బాలిక, మోడు = వాడి పోయిన

**IV కింది ప్రశ్నలకు ఒక్క వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. తెలుగు జాతికి నవజీవన నిర్మాత అని ఎవరిని పిలుస్తారు?

2. కలంతో పోరాడిన వీరుడెవరు?

3. బాల వితంతువుకు ఏ హక్కు లేదు?

©KTBS Not to be republished

**V  కింది ప్రశ్నలకు మూడు లేదా నాలుగు వాక్యాల్లో సమాధానాలు రాయండి.**

1. వీరేశలింగం గారిని కవి ఏవిధంగా వర్ణించాడు?
2. దురాచారాలను ఎలా రూపు దిద్దాడు?
3. బాల వితంతువులకు మళ్ళీ పెళ్ళి చేసుకునే హక్కు ఎందుకు వుండేది కాదు?
4. వితంతువుల జీవితాలను వీరేశలింగంగారు ఎలా రూపుదిద్దాడు?
5. మంచిని గురించి కవి ఏవిధంగా తెలియ చేశాడు?

**VI కింది ఖాళీలను పూరించండి.**

1. కార్యశూరుడు ______________ కలం పట్టి పోరాడిన సింగం.
2. దురాచారాల ______________ను తుదముట్టించిన అగ్నితరంగం.
3. మోడు వారిన ______________ పసువు కుంకుమ నిలిపాడు.
4. చేతికి గాజులు తొడిగి చెదిరిన ______________ దిద్దాడు.

**VII కింది పదాలకు వ్యతిరేఖ పదాలను రాయండి.**

1. వెలుగు ×
2. దురాచారం ×
3. అర్హత ×
4. మోడు ×
5. మంచి ×

©KTBS Not to be republished

**VIII కింది పదాలను సొంత వాక్యాలలో రాయండి.**

1. నవజీవనం : ____________________
2. కార్యశూరుడు : ____________________
3. అర్హత : ____________________
4. హక్కు : ____________________

**IX కింది ప్రకృతి - వికృతులను తెలుసుకోండి.**

1. జ్యోతి - జోతి
2. సింహం - సింగం
3. అగ్ని - అగ్గి
4. బ్రతుకు - బతుకు

**X కలసి వున్న మాటల అర్థాలను తెలుసుకోండి.**

1. నవజీవనం
2. సకలావని
3. అగ్ని తరంగం
4. పసుపు కుంకుమ

©KTBS Not to be republished

**XI కింది గేయ పాదాలను పాదభంగం లేకుండా పూరించండి.**

1. కార్యశూరుడు ______________________________

______________________________

______________________________

______________________________అతడే వీరేశలింగం

2. చేతికి గాజులు ______________________________

______________________________

______________________________

______________________________ పసుపు కుంకుమ నిలిపాడు

**XII కింది పదాలను విడదీసి రాయండి.**

1. సకలావని :
2. దురాచారం :
3. మగవాడెంత :

**XIII కింది ఏకవచన పదాలకు బహువచన పదాలను రాయండి.**

1. నవజీవితం :
2. కార్యశూరుడు :
3. దురాచారం :
4. బాలివితంతువు :

✽ ✽ ✽

©KTBS Not to be republished

# పాఠం - 17

## వ్యాకరణం

వ్యాకరణం అనగానేమి? దీనికి భాషకుగల సంబంధమేమి? ఏ భాషనైనా విశ్లేషించి, వివరించడానికి వ్యాకరణం ఎంతైనా అవసరం. భాషించుకొనేది భాష. అంటే మనం ఒకరితో ఒకరం మాట్లాడుకునేదే భాష. మన హృదయంలో ఉండే భావాలను, ఎదుటి వారికి మాటలద్వారా చెబుతాము. ఈ మాటలకూటమినే భాష అంటారు. మనం మాట్లాడాలనుకున్నా మాట్లాడినది అర్థంకావడానికి కొన్ని కట్టుబాట్లు ఉండాలి. అట్టి కట్టుబాట్లతో వ్యవహరించే దానినే వ్యాకరణం అంటారు. ఈ వ్యాకరణానికి భాషకు చాలాదగ్గర సంబంధం ఉంది. భాష లేనిచో వ్యాకరణం, వ్యాకరణం లేనిచో భాషలేదు. ఈ రెండింటికి అవినాభావ సంబంధం ఉంది. వ్యాకరణం అనేది ఏ లిఖిత భాషకైనా అవసరం. కాబట్టి అన్ని భాషలకు వ్యాకరణముంది. అలాగే మనము మాట్లాడే భాష తెలుగు. దీన్నే తెలుగు, తెనుగు, ఆంధ్రభాషయని అంటారు.

మాటలు అక్షరాల వలన ఏర్పడుతాయి. ప్రతి భాషకు కొన్ని అక్షరాలు ఉంటాయి. ఈ అక్షరాలను ఉపయోగించే పద్ధతిని ‘‘లిపి’’ అంటారు. భాషను రాయడానికి, చదవడానికి, మాట్లాడటానికి ఉపయోగిస్తారు. అందుకని దీనికి కొన్ని కట్టుబాట్లు అవసరం. అంటే భాషను విచ్చలవిడిగా మారకుండా చేయడం. భాషను క్రమబద్ధీకరించటమన్నమాట, ఆ క్రమబద్ధీకరణాన్నే వ్యాకరణమంటారు.

మొట్టమొదటి తెలుగు భాషకు వ్యాకరణం రాసినవారు ‘‘పరవస్తు చిన్నయ సూరి’’ గారు. వీరు బాలవ్యాకరణం అనేపేరుతో వ్యాకరణ గ్రంథం రాశారు. భాషలు రెండు విధాలుగా ఉన్నాయి. 1. భాషిత భాష 2. లిఖిత భాష, ప్రపంచంలో అనేక భాషలు ఉన్నాయి. అందులో చాలా భాషలు లిఖిత రూపంలో కాక కేవలం, భాషిత భాషలుగానే ఉన్నాయి. లిఖిత రూపం కలిగి, అందులో సాహిత్యము కలిగి ఉంటే, ఆ భాషను నాగరిక భాష అంటారు. కేవలం భాషిత

©KTBS Not to be republished

రూపాన్నే కలిగిన భాషలను అనాగరిక భాషలంటారు. ప్రతి భాషకు కొన్ని అక్షరాలు ఉండాలి. అక్షరాలే లేకపోతే భాషోత్పత్తి జరగదు. కావున ఏ భాషకైనా అక్షరాలు ముఖ్యం. కొన్ని అక్షరాలు కలిస్తేనే మాట అవుతుంది. మనంమాట్లాడినప్పుడు ఒక్కొక్క అక్షరం పలుకుతాం. అప్పుడు మనంమాట్లాడిన అక్షరం ధ్వని రూపంలో బయటికి వచ్చి, ఎదుటి వారికి వినబడుతుంది. అలా వినబడినప్పుడే అర్థమౌతుంది. ఎందుకంటే ప్రతి అక్షరానికి ఒక ప్రత్యేకమైన ఉచ్చారణ ఉంటుంది. కాబట్టి ఎవరు మాట్లాడినా అదే ధ్వనితో అక్షరాలను పలుకుతారు. ఆ ధ్వని, ఎవరు ఉచ్చరించినా ఒకటే కాబట్టి, అందరికి సులభంగా అర్థమౌతుంది. భాషలోని అక్షరాలకు మరొక పేరుఉంది. అవే ''వర్ణములు. కాబట్టి ఈ అక్షరాలన్నింటిని కలిపి ''వర్ణసమామ్నాయము'' అని అంటారు. ఈ వర్ణ సమామ్నాయములో అన్ని భాషలకు సమంగా, అన్ని అక్షరాలు ఉండవు. వేరు వేరు భాషలకు వేరు వేరు సంఖ్యలు ఉంటాయి. కనుక మనము వ్యాకరణం నేర్చుకొన్న యెడల స్పష్టంగా మాట్లాడకల్గుతాం. సమాజంలో గౌరవం పొందకల్గుతాం.

**సూక్తి :** ప్రశ్నించలేనివాడు ఎప్పుడూ తెలివిలేనివాడు.

సత్యం అన్నింటికన్నా ఉన్నతమైనది. అంతకన్నా ఉన్నతమైనది సత్యజీవనం. క్రమమైన ఆలోచనలు ఒక పుష్పంవలె వికసించాలి.

## అభ్యాసాలు

**I కొత్తపదాలు.**

విశ్లేషించు, కట్టుబాట్లు, వ్యాకరణం, వర్ణములు, ప్రత్యేకత

**II అర్థాలు.**

కట్టుబాట్లు = నిబంధనలు, వ్యవహారికం = వాడుక భాష, లిపి = రాత, రూపం = ఆకారం, క్రమబద్ధీకరణం = వరుసక్రమము, అనాగరికులు = ఏమీ తెలియనివారు, దగ్గర = సమీపం, ధ్వని = పలుకు, సులభంగా = తేలికగా, వర్ణములు = అక్షరములు, గౌరవం = మర్యాద.

©KTBS Not to be republished

**III కింది ప్రశ్నలకు ఒక వాక్యంలో సమాధానాలు రాయండి.**

1. భాష అని దేనిని అంటారు?
2. దేనిని లిపి అంటారు?
3. క్రమబద్ధీకరణ అనగా నేమి?
4. బాలవ్యాకరణం రచించినది ఎవరు?
5. వేటికి అవినాభావ సంబంధం ఉంది?

**IV కింది ఖాళీలను పూరించండి.**

1. భాషించు కొనేది ______________
2. భాషలు ______________ విధాలుగా ఉన్నాయి
3. సాహిత్యము కలిగి ఉంటే ______________ భాష అంటారు.
4. సమాజంలో ______________ పొందకల్గుతాం
5. స్పష్టంగా ______________ కల్గుతాం.
6. వ్యాకరణం అనేది ఏ ______________ అవసరం.

**V కింది వాటిని జతపరచి రాయండి.**

| 'అ' | 'ఆ' |
|---|---|
| 1. అక్షరాలు కలిస్తే | అ) స్పష్టంగా |
| 2. భాష రాయడానికి | ఆ) లిఖిత భాష |
| 3. బాలవ్యాకరణ రచయిత | ఇ) మాట అవుతుంది |
| 4. భాషిత భాష | ఈ) లిపి అవసరం |
| 5. వ్యాకరణం | ఉ) పరవస్తు చిన్నయ సూరి |

©KTBS Not to be republished

**VI కింది పదాలను సొంత వాక్యాలలో రాయండి.**

1. కట్టు బాట్లు :
2. అక్షరాలు :
3. లిపి :
4. నాగరిక భాష :
5. భాషలేదు :
6. సంబంధం :
7. అనాగరిక భాష :
8. భాషోత్పత్తి :

**VII కింది ఏకవచన పదాలకు బహువచన పదాలు, బహువచన పదాలకు ఏక వచన పదాలు రాయండి.**

| **ఏక వచనం** | **బహువచనం** |
|---|---|
| 1. భాష | -------- |
| 2. -------- | మాటలు |
| 3. అక్షరం | -------- |
| 4. -------- | గ్రంథాలు |
| 5. ధ్వని | -------- |
| 6. -------- | వర్ణములు |

**VIII విరామ చిహ్నాలు. [•] వాక్యాంత బిందువు.**

**ఉదా:-** కింది వాక్యాలను గమనించండి

1. మాటల కూటమినే భాష అంటారు.

©KTBS Not to be republished

2. అక్షరాలు లేక పోతే భాషోత్పత్తి జరగదు.

3. అక్షరాలను వర్ణ సమామ్నాయము అంటారు.

పై వాక్యాల చివర "." గుర్తు ఉంది.

ఈ గుర్తును వాక్యాంత బిందువు అంటారు.

**1. కింది నాలుగు వాక్యాలు వరుసగా ఉన్నాయి. వాక్యాంత బిందువు ఎక్కడ ఉండాలో గుర్తించి, ఆ వాక్యాలను మళ్లీ రాయండి.**

భాషలేనిచో వ్యాకరణం, వ్యాకరణం లేనిచో భాషలేదు. రెండింటికి అవినాభావ సంబంధం ఉంది వ్యాకరణం అనేది ఏ లిఖిత భాషకైనా అవసరం కాబట్టి, అన్ని భాషలకు వ్యాకరణముంది

1. ______________________________

2. ______________________________

3. ______________________________

4. ______________________________

**2. పాఠం చదివి, వాక్యాంత బిందువులు ఉన్న నాలుగు వాక్యాలు రాయండి.**

1. ______________________________

2. ______________________________

3. ______________________________

4. ______________________________

❋ ❋ ❋

©KTBS Not to be republished